www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHI

బుధవారం | 31-12-2025 | పేజీలు: 12 | వెల (Price) : Rs. 6.50 | సంపుటి (Volume) : 23 సంచిక (Issue) : 295 | శ్రీ విశ్వావసునామసంవత్సరం, దక్షిణాయనం, హేమంతఋతువు, పుష్యమాసం, శుక్లపక్షం, తిథి: ద్వాదశి రా.1:48 తదుపరి త్రయోదశి, నక్షత్రం: కృత్తిక రా.1:30 తదుపరి రోహిణి, వర్జ్యం: మ.2:44-4:10, దుర్ముహూర్తం: ఉ.11:56-12:40, అమృతఘడియలు: రా.11:20-12:46, రాహుకాలం: మ.12:00-1:30, సూర్యోదయం: 6:48, సూర్యాస్తమయం: 5:47 | గుంటూరు సిటీ

Guntur | Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru

ఇల వైకుంఠమే..

తిరుమలలో వైభవంగా ముక్కోటి

నేత్రపర్వంగా శ్రీవారి స్వర్ణ రథోత్సవం

దేవేరులతో కలిసి మాడవీధుల్లో విహరించిన మలయప్ప

వైకుంఠ ద్వార దర్శనం చేసుకున్న పలువురు ప్రముఖులు

నేడు పుష్కరిణిలో చక్రస్నానం



తిరుమల ఆలయం ముందు భక్తుల రద్దీ

3

కొత్త కొత్తగా

నేటి నుంచే 28 జిల్లాల ఆంధ్రప్రదేశ్

పునర్వ్యవస్థీకరణ ఖరారు-తుది నోటిఫికేషన్ల జారీ

కొత్త జిల్లాలుగా మార్కాపురం, పోలవరం

మదనపల్లె కేంద్రంగా అన్నమయ్య జిల్లా

నూతనంగా ఐదు రెవెన్యూ డివిజన్లు

కొత్త జిల్లాలకు కలెక్టర్లు, జేసీలు వచ్చేదాకా 'ఉమ్మడి' అధికారులే ఇన్‌చార్జులు

రంప, చింతూరు డివిజన్లు పోలవరంలోకి

అల్లూరిలో 11 మండలాలు, ఒక డివిజన్

కడప జిల్లాలోకి రాజంపేట డివిజన్

తిరుపతి జిల్లాలోకి రైల్వేకోడూరు

రాయచోటి డివిజన్‌లో 6 మండలాలే

మండపేట, రాయవరం, కపిలేశ్వరపురం మండలాలు తూర్పుగోదావరిలోకి

సామర్లకోట.. పెద్దాపురం డివిజన్‌లోకి

28 జిల్లాలు | **81** రెవెన్యూ డివిజన్లు | **680** మండలాలు

అమరావతి, డిసెంబరు 30(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో జిల్లాల పునర్వ్యవస్థీకరణ ఖరారైంది. కొత్తగా ఏర్పాటైన రెండు జిల్లాలు, ఐదు రెవెన్యూ డివిజన్లు, ఆదోని-2 మండలంలో బుధవారం నుంచే పరిపాలన ప్రారంభమవుతోంది. ఈ మేరకు మంగళవారం తుది గెజిట్ నోటిఫికేషన్లు జారీ చేస్తూ రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ వేర్వేరుగా ఉత్తర్వులిచ్చారు. ఆంధ్రప్రదేశ్ కొత్త జిల్లాలు (ఏర్పాటు) చట్టం-1974 ప్రకారం కొత్తగా

మిగతా 11వ పేజీలో...

● మార్కాపురం జిల్లా..

ఇందులో రెండు రెవెన్యూ డివిజన్లు, 21 మండలాలు ఉన్నాయి. మార్కాపురం రెవెన్యూ డివిజన్‌లో 15 మండలాలు న్నాయి. కనిగిరి డివిజన్‌లో ఆరు మండలాలున్నాయి. ఇంతకు ముందు కనిగిరి డివిజన్‌లో ఉన్న పొదిలి, కొనకనమిట్ల మండలాలను మార్కాపురం డివిజన్‌లో చేర్చారు. కొత్త జిల్లా హెడ్‌క్వార్టర్ మార్కాపురమే.

● పోలవరం జిల్లా..

ఇందులో రెండు రెవెన్యూ డివిజన్లు (చింతూరు, రంపచోడవరం), 12 మండలాలను చేర్చారు. ఇంతవరకు ఈ డివిజన్లు అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఉండేవి. కొత్తజిల్లాకు రంపచోడవరం కేంద్రంగా ఉంటుంది. రంప డివిజన్‌లో 8 మండలాలు, చింతూరు డివిజన్‌లో నాలుగు మండలాలున్నాయి. కొత్త జిల్లాలో రంపచోడవరంఅసెంబ్లీ స్థానం ఒక్కటే ఉండడం గమనార్హం. అలాగే ఇప్పుడు అల్లూరి సీతారామరాజు జిల్లాలో పాడేరు రెవెన్యూ డివిజన్, 11 మండలాలు మిగిలాయి.

● అన్నమయ్య జిల్లాలో సంపూర్ణ మార్పులు

జిల్లాకు మదనపల్లె ప్రధాన కేంద్రం. రాయచోటి రెవెన్యూ డివిజన్‌గా కొనసాగనుంది. జిల్లాలో 25 మండలాలున్నాయి. మదనపల్లె, రాయచోటి డివిజన్లు ఉండగా.. కొత్తగా పీలేరు రెవెన్యూ డివిజన్‌ను ఏర్పాటు చేశారు. ఇంతకు ముందు చిత్తూరు జిల్లాలో ఉన్న పుంగనూరు, చౌడేపల్లి మండలాలను మదనపల్లె డివిజన్లో, సదుం, సోమల మండలాలను పీలేరు డివిజన్‌లోకి తీసుకొచ్చారు.

'బాదుడే బాదుడు' అంటే ఏంటి? 'చెత్త పన్ను' వేసి కోట్లు వసూలు చేసినా... ఎక్కడి చెత్త అక్కడ పడేయడం! పెట్రోలు, డీజిల్‌పై లీటరుకు రూపాయి చొప్పున 'సెస్సు' వసూలు చేస్తూ... గుంతలు పడ్డ రోడ్డుపై కనీసం తట్ట మట్టి కూడా వేయకపోవడం! భారీగా ధరలు పెంచేసి నాసిరకం మద్యం సరఫరా చేయడం! ఇదీ గత జగన్ ప్రభుత్వంలో జరిగిన 'బాదుడే బాదుడు'!

ఇప్పుడు కూటమి ప్రభుత్వం రోడ్డు ప్రమాదాలను తగ్గించే లక్ష్యంతో రవాణేతర వాహనాల లైఫ్ ట్యాక్స్‌పై 10 శాతం 'సెస్' విధించాలని నిర్ణయించింది. జీఎస్టీ సంస్కరణల కారణంగా లక్ష రూపాయల బైకు ధర దాదాపు రూ.10వేలు తగ్గింది. ఇప్పుడు... తాజాగా వేస్తున్న సెస్ వల్ల పడే భారం రూ.1200. జగన్ రోత పత్రిక దీనిని పెద్ద బాదుడుగా అభివర్ణించింది. ప్రభుత్వం లైఫ్‌ట్యాక్స్‌పై మాత్రమే 10 శాతం సెస్సు విధించగా... మొత్తం వాహన ధరపైనే 10 శాతం అదనపు భారం మోపినట్లుగా... 'వాహన కొనుగోళ్లపై 10 శాతం భారీ సెస్' అంటూ తప్పుదోవ పట్టించింది.

బాదుడు కాదు.. బాగుకే!

'రోడ్డు భద్రత సెస్'పై జగన్ పత్రిక గగ్గోలు

లైఫ్‌ట్యాక్స్‌పై ఒక్కసారి మాత్రమే 10 శాతం సెస్

కొనుగోలు ధరపైనే విధించినట్లుగా వక్రీకరణ

జీఎస్టీ సంస్కరణలతో భారీగా తగ్గిన భారం

ఆదా పదివేలు అయితే.. సెస్సు రూ.1200

సెస్సు ద్వారా వచ్చే నిధులు ప్రత్యేక ఖాతాలో

బ్లాక్ స్పాట్స్ బాగు, స్పీడ్ గన్స్,

బ్రీత్ అనలైజర్ల కొనుగోలుకు వినియోగం

రవాణా శాఖ ప్రతిపాదనలకు క్యాబినెట్ ఆమోదం

11

వైసీపీ గద్దె దిగి ఏడాదిన్నర..

అయిననూ వారికే చెల్లింపులు!

వైసీపీ కాంట్రాక్టర్లకు ఆగమేఘాలపై బిల్లుల చెల్లింపు

పులివెందుల కాంట్రాక్టర్‌కు రూ.3.5 కోట్ల చెల్లింపు

గతంలోనూ ఈయనవే 30 కోట్ల బిల్లులు క్లియర్

మరో వైసీపీ కాంట్రాక్టర్‌కు రూ.686 కోట్ల పనులు

2014-19 పనుల బిల్లులకు నేటికీ మోక్షం లేదు

ఇంకా చెల్లింపులకు నోచుకోని 500 కోట్ల బకాయిలు

వైసీపీ కాంట్రాక్టర్ల బిల్లుల పట్ల మాత్రం ఉదారత!



కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర దాటిపోతున్నా ఇంకా వైసీపీ నాయకులు, వారికి మద్దతు ఇచ్చే కాంట్రాక్టర్ల హవానే నడుస్తోంది. బిల్లుల చెల్లింపుల్లో, కొత్తగా కాంట్రాక్టులు తెచ్చుకోవడంలో వారిదే పైచేయిగా ఉంటోంది. జగన్ సొంత నియోజకవర్గం పులివెందులకు చెందిన కాంట్రాక్టర్లకు అయితే మరింత పెద్ద పీట వేసి మరీ బిల్లుల చెల్లింపులు.. కాంట్రాక్టుల కేటాయింపులు చేస్తున్నారు. మరోవైపు కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత పనులు చేసిన టీడీపీ మద్దతుదారులు మాత్రం బిల్లుల కోసం మూడు, నాలుగు నెలలుగా అధికారుల చుట్టూ తిరుగుతున్నారు.

(అమరావతి, ఆంధ్రజ్యోతి)

కడప జిల్లా పులివెందుల నియోజకవర్గం వేముల మండలం నారేపల్లి గ్రామానికి చెందిన కాంట్రాక్టరు రాజారెడ్డి సంస్థ విఘ్నేశ్వర కన్‌స్ట్రక్షన్స్ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో కాంట్రాక్టు పనులు చేసింది. వైసీపీ అధినేత జగన్‌కు రాజారెడ్డి సన్నిహితుడు. ఎన్నికల సమయంలో కడప జిల్లాలోని అన్ని నియోజకవర్గాల ఆర్థిక వ్యవహారాలను ఈయన పర్యవేక్షిస్తుంటారు. అలాంటి వ్యక్తికి కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత

మిగతా 11వ పేజీలో...

ఒకరోజు ముందుగానే పెన్షన్లు

నేడు ఇంటింటా పంపిణీ 11

సీమ ఉద్యాన పంటలకూ నీరు!

రూ.3,144 కోట్లతో అనుసంధాన పనులు

వీటితో 8.87 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టు

5న జలవనరుల శాఖపై సీఎం సమీక్ష 2

నవ్యాంధ్రలో నవోదయం

2025లో అన్నీ మంచి శకునములే.. జోడెద్దుల్లా అభివృద్ధి, సంక్షేమం

ఊపందుకున్న అమరావతి పనులు

వేగంగా పోలవరం ప్రాజెక్టు నిర్మాణం

పోటెత్తిన పెట్టుబడులు, భారీ ప్రాజెక్టులు

విశాఖ సదస్సులో 13 లక్షల కోట్ల ఎంవోయూలు

1.35 లక్షల కోట్లతో విశాఖలో గూగుల్ డేటా సెంటర్

అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ దిశగా అడుగులు

గ్రీన్ ఎనర్జీ హబ్, డ్రోన్ క్యాపిటల్‌గా రాయలసీమ

పంచాయతీరాజ్‌లో సంస్కరణలు.. రోడ్లకు మహర్దశ

విద్యావ్యవస్థలో పెనుమార్పులు, మెగా డీఎస్సీ



(అమరావతి-ఆంధ్రజ్యోతి)

గత వైసీపీ ప్రభుత్వంనాటి విధ్వంసం నుంచి వికాసం దిశగా.. నాటి చీకటి పాలన నుంచి పారదర్శక పాలన దిశగా.. నాడు అన్ని రంగాల్లోనూ వెనుకబడిన రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెడుతూ.. ఒకవైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమం అమలు చేస్తూ కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ఆంధ్రప్రదేశ్‌కు మళ్లీ పూర్వవైభవం, బ్రాండ్ ఇమేజ్ తీసుకొచ్చే దిశగా 2025 ఏడాదిలో అనేక విజయాలు

మిగతా 12వ పేజీలో...



4న భోగాపురంలో తొలి విమానం!

టెస్ట్ ఫ్లైట్‌కు ముహూర్తం

మే నుంచి ప్రయాణికులకు అందుబాటులోకి 11

గ్రూప్-2 నోటిఫికేషన్‌పై పిటిషన్ల కొట్టివేత

పిటిషనర్లకు పరీక్ష నిర్వహణపై అభ్యంతరం లేదు

రోస్టర్ స్లాట్లనే ప్రశ్నించారు

ఇది వారికి వర్తించదు

న్యాయవాదుల వాదనలతో ఏకీభవించిన హైకోర్టు 11

గడప దాటని భారతీయులు

అమెరికాలో బెంబేలెత్తిస్తున్న 'వీసా' తనిఖీలు

ఇళ్లకే పరిమితమైన వలసదారులు

ట్రంప్ కఠిన ఆంక్షలతో ఉక్కిరిబిక్కిరి

విదేశాలే కాదు.. అమెరికా లోపలి ప్రయాణాలూ రద్దు చేసుకున్న వైనం

అగ్రరాజ్యంలో సందడి లేని 'న్యూ ఇయర్'

కేఎఫ్ఎఫ్, ఎన్‌వైటీ సర్వేల్లో వెల్లడి

న్యూఢిల్లీ, డిసెంబరు 30: వీసాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన కఠిన ఆంక్షలు.. భారతీయ వలసదారులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. దీంతో భారతీయ వలసదారులు సహా ఇతర దేశాల నుంచి వచ్చిన వారూ గడపదాటి బయటకురాలేని పరిస్థితి ఏర్పడింది. ఒక్కసారి అమెరికా నుంచి బయటకు వస్తే.. తిరిగి అనుమతిస్తారో లేదోనన్న భయం వారిని తీవ్రంగా వెంటాడుతోంది. దీంతో వలస వీసాలపై వచ్చిన వారు ఇళ్లనే అంటిపెట్టుకుని ఉంటున్నారని కైసెర్ ఫ్యామిలీ

మిగతా 2వ పేజీలో...

బంగ్లాదేశ్ మాజీ ప్రధాని ఖలీదా జియా కన్నుమూత

క్యాన్సర్‌తో పోరాడుతూ మృత్యువాత

రెండు దఫాలుగా పదేళ్ల పాటు పదవిలో

40 ఏళ్లుగా హసీనాకు ప్రధాన ప్రత్యర్థి



2

బంగ్లాలో మరో హిందువు హత్య

గత రెండు వారాల్లో ఇది మూడో ఘటన

సూటిగా.. సుత్తి లేకుండా!

కోర్టు వాదనల్లో సంస్కరణలకు సుప్రీం శ్రీకారం

ఎంత సమయం వాదిస్తారో ముందే చెప్పాలి

ఇచ్చిన గడువులోగా వాదనలను ముగించాలి

మూడ్రోజుల ముందే లిఖితపూర్వక వాదనలు సమర్పించాలి.. ఒక కాపీ ప్రత్యర్థి పక్షానికీ ఇవ్వాలి

న్యాయవాదులకు సుప్రీంకోర్టు మార్గదర్శకాలు

న్యూఢిల్లీ, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): గంటల కొద్దీ వాదనలు, బండిళ్ల కొద్దీ పత్రాలతో నత్తనడకన సాగుతున్న కోర్టు విచారణ ప్రక్రియను పరిగెత్తించేందుకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నడుం కట్టారు. న్యాయవ్యవస్థలో కీలక సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. సుప్రీంకోర్టు సమయాన్ని ఆదా చేసేందుకు, కేసుల విచారణను మరింత వేగవంతం చేసేందుకు కొత్త విధివిధానాలను(ఎస్‌వోపీ) రూపొందించారు. సుదీర్ఘ వాదనలకు స్వస్తి చెప్పే దిశగా

మిగతా 2వ పేజీలో...

సంబరాల జీవితం సౌభాగ్యాల సౌరభం

KAPIL GROUP

45 years

Visit Us: www.kapilchits.com

కపిల్ చిట్స్

కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

శుభాకాంక్షలు

ADITYA UNIVERSITY

" Education Change Maker Award Winner "



విద్యను ఒక వృత్తిగా కాక, సమాజ నిర్మాణానికి ఒక సాధనంగా చూసిన మీ దృష్టి ప్రశంసనీయం.
మీ ఆలోచనలు, మీ అంకితభావం, మీ నిరంతర కృషి ఎన్నో జీవితాల్లో ఆశ వెలిగించింది.
విద్యార్థుల్లో ఆలోచనా శక్తిని పెంపొందించడం, ఉపాధ్యాయుల్లో బాధ్యతాభావాన్ని నాటడం, సంస్థల ద్వారా సమాజానికి విలువలు అందించడం, ఇవి అన్నీ మీకు నిజమైన విద్యామార్పుదూతగా నిలిపాయి.
మీ ప్రయాణం అనేకమందికి మార్గదర్శకం కావాలని, ఎన్నో తరాలకు ప్రేరణగా నిలవాలని కోరుకుంటూ...
మీకు హృదయపూర్వక అభినందనలు

భారత మరియు రాష్ట్ర ప్రభుత్వ అనుబంధ సంస్థ అయిన 'ICT ACADEMY' నుంచి ప్రతిష్టాత్మకమైన

"EDUCATION CHANGE MAKER" Award

అందుకున్న మా...

డా॥ నల్లమిల్లి సతీష్ రెడ్డి గారికి

Pro–Chancellor of Aditya University

హృదయపూర్వక శుభాకాంక్షలు

KALYANI ADS

ADITYA EDUCATIONAL INSTITUTIONS
ANDHRA PRADESH - TELANGANA STATES
42

- ఆదిత్య స్కూల్స్
- ఆదిత్య ఐఐటి స్కూల్స్
- ఆదిత్య ఇంటర్నేషనల్ స్కూల్స్
- ఆదిత్య జూనియర్ కాలేజెస్
- ఆదిత్య డిగ్రీ & పి.జి కాలేజెస్
- ఆదిత్య బిజినెస్ స్కూల్స్
- ఆదిత్య ఇంజనీరింగ్ కాలేజెస్
- ఆదిత్య ఫార్మసీ కాలేజెస్
- ఆదిత్య పాలిటెక్నిక్ కాలేజెస్
- ఆదిత్య నర్సింగ్ కాలేజెస్
- CRIATIVO SOFTWARE SOLUTIONS PVT. LTD. KAKINADA (INDIA)
- CRIATIVO GLOBAL - DUBAI
- KIMO - AMSTERDAM
- CHAITANYA MODERN RICE MILL
- SUHAN ENTERPRISES (P) LTD.



అభినందనలతో...
దేశ-విదేశాలలో అత్యుత్తమ ప్యాకేజితో, అత్యధిక ఉద్యోగాలు సాధించేలా చేసి, వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసి, మా కలలను నిజం చేసిన
ఆదిత్య విద్యార్థుల తల్లిదండ్రులు
మరియు
ఆదిత్య విద్యాసంస్థల బోధన & బోధనేతర సిబ్బంది

యాడ్స్‌లో ఏది చూపిస్తే.. అదే తింటున్నారు!

- వాణిజ్య ప్రకటనలు చూసి ఆహార అలవాట్లను పాటించేవారు, మార్చుకునేవారు 67.6% మంది
- 10-19ఏళ్ల వయసున్న 1.44లక్షల మందిపై నిర్వహించిన దేశవ్యాప్త సర్వేలో వెల్లడి



హైదరాబాద్, డిసెంబరు 30: పిల్లలు, యువత ఆహారపు అలవాట్లపై వాణిజ్య ప్రకటనలు(యాడ్స్) గణనీయంగా ప్రభావం చూపెడుతున్నాయని దేశవ్యాప్త సర్వేలో వెల్లడైంది. యాడ్స్ చూసి తమ ఆహారపు అలవాట్లను పాటిస్తున్నట్లు, మార్చుకుంటున్నట్లు సర్వేలో పాల్గొన్న 67.6%మంది చెప్పారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో 10-19ఏళ్ల మధ్య వయసున్న 1.44లక్షల మందిపై పబ్లిక్ హెల్త్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా, ఐసీఎంఆర్-ఎన్ఐఎన్, ఆస్ట్రేలియాలోని డీకిన్ యూనివర్సిటీ, యునిసెఫ్ ఇండియా సంయుక్తంగా ఈ సర్వేను నిర్వహించాయి. యునిసెఫ్‌కు చెందిన యూ-రిపోర్ట్ అనే డిజిటల్ ప్లాట్‌ఫామ్ ద్వారా, స్కూళ్లలో పిల్లలను కలుసుకొని ప్రశ్నించడం ద్వారా ఈ సర్వే నిర్వహించారు. ఈ సర్వే నివేదిక ప్రకారం.. తమకు పోషకాహారంపై అవగాహన ఉన్నా వాటి రేట్లు ఎక్కువగా ఉన్నందున తినలేకపోతున్నామని 30.7% మంది చెప్పారు. ఆరోగ్యకరమైన ఆహారం రుచిగా ఉండదని, అందుకే తినడానికి ఇష్టపడట్లేదని 15.3శాతం మంది తెలిపారు. ఇక, ప్యాకేజ్డ్ ఫుడ్‌కు సంబంధించి అందులో ఉండే పోషకాల సమాచారం లేబుళ్లపై ముద్రించాలని 72.6% మంది అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం ప్యాకెట్లపై ముద్రిస్తున్న సమాచారాన్ని అర్థం చేసుకోలేకపోతున్నామని 62.8శాతం మంది అన్నారు. ఇదిలా ఉండగా, పోషకాహారానికి సంబంధించిన సమాచారాన్ని స్కూల్‌లో తెలుసుకుంటామని 49.5శాతం మంది చెప్పారు. కాగా, ఎన్నో నిబంధనలు అమల్లో ఉన్నా అనారోగ్యకరమైన ఆహార ప్రకటనలు వస్తున్నాయని, ఇవి ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపిస్తున్నాయని సర్వే నివేదిక పేర్కొంది.

ప్రేమ వివాహం స్టాక్ మార్కెట్‌లాంటిది: మద్రాస్ హైకోర్టు


చెన్నై, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): 'ప్రేమ వివాహం స్టాక్ మార్కెట్ లాంటిది, అందులో హెచ్చు తగ్గులుంటాయి' అని మద్రాస్ హైకోర్టు వ్యాఖ్యానించింది. తమ కుమార్తె కనిపించడం లేదంటూ తిరుచ్చికి చెందిన వ్యక్తి దాఖలు చేసిన హెబియస్ కార్పస్ పిటిషన్‌పై కోర్టు మంగళవారం విచారణ జరిపింది. ఆ యువతి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారణకు హాజరైంది. తాను పశ్చిమబెంగాల్ వ్యక్తిని వివాహం చేసుకుని సంతోషంగా ఉన్నానని, తనను ఎవరూ కిడ్నాప్ చేయలేదని తెలిపింది. ధర్మాసనం స్పందిస్తూ.. "తమ పిల్లల భవిష్యత్తు బాగుండాలని తల్లిదండ్రులు వారిని చదివిస్తారు. ప్రేమ వివాహం స్టాక్ మార్కెట్ లాంటిది. అందులో ఎత్తుపల్లాలుంటాయి. పిటిషనర్ కుమార్తె ఎవరితో వెళ్లాలనేది ఆమె వ్యక్తిగతం" అని పేర్కొంది.

సీబీఎస్ఈ 10, 12 తరగతుల పరీక్ష తేదీ మార్పు

- పదో తరగతి పరీక్ష మార్చి 11కు..12వ తరగతి పరీక్ష ఏప్రిల్ 10కి రీషెడ్యూల్

న్యూఢిల్లీ, డిసెంబరు 30: సీబీఎస్ఈ 10, 12వ తరగతుల పరీక్షల షెడ్యూల్‌లో స్వల్ప మార్పు చేసింది. పది, 12 తరగతుల విద్యార్థులకు మార్చి 3న జరగాల్సిన పరీక్షలను రీషెడ్యూల్ చేసింది. పాలనాపరమైన కారణాలతో ఈ పరీక్ష షెడ్యూల్‌లో మార్పు చేసినట్లు బోర్డు ప్రకటించింది. మార్చి 3న పదో తరగతి విద్యార్థులకు జరగాల్సిన పరీక్షను మార్చి 11కు; 12వ తరగతి విద్యార్థులకు జరగాల్సిన పరీక్షను ఏప్రిల్ 10కి మార్చినట్లు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపింది. మిగతా పరీక్షల తేదీల్లో ఎలాంటి మార్పూ లేదని స్పష్టం చేసింది.

లోకం తీరు



సూటిగా... సుత్తి లేకుండా!

(మొదటిపేజీ తరువాయి)

మంగళవారం సర్క్యులర్‌ను జారీ చేశారు. ఈ సర్క్యులర్ ప్రకారం.. న్యాయవాదులు తాము కోర్టులో ఎంత సేపు మౌఖికంగా(ఓరల్) వాదించాలనుకుంటున్నారో విచారణకు ముందు రోజే ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా కోర్టుకు తెలియజేయాల్సి ఉంటుంది. వారికి ఇచ్చిన సమయం లోపలే తమ వాదనలను ముగించాల్సి ఉంటుంది. ఆ మేరకు వాదనలకు సమయాన్ని ప్లాన్ చేసుకోవాల్సి ఉంటుంది. కోర్టుకు సమర్పించే బండిళ్ల కొద్దీ పేపర్లలో కీలక విషయాలు మరుగునపడుతున్న నేపథ్యంలో వాదనల సమయంలో వాటిని జడ్జిలు వెతుక్కొనే పరిస్థితి కాకుండా కేసుకు సంబంధించి తాము చెప్పబోయే కీలక వాదనలను న్యాయవాదులు ఐదు పేజీల్లో కోర్టుకు లిఖితపూర్వకంగా సమర్పించాలి. అదీ విచారణకు మూడు రోజుల ముందు అడ్వొకేట్ ఆన్ రికార్డ్స్ ద్వారా అందజేయాలి. అంతకుముందే ప్రత్యర్థి పక్షానికి ఒక కాపీని ఇవ్వాలి. తద్వారా వాదనలు కీలకమైన అంశాల చుట్టే తిరుగుతూ సమయం వృథా కాకుండా ఉంటుంది. న్యాయవాదులు ఎస్‌వోపీకి కచ్చితంగా కట్టుబడి ఉండాలని సుప్రీంకోర్టు కోరింది. సత్వర న్యాయం అందించాలన్న లక్ష్యంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు సుప్రీంకోర్టు వెల్లడించింది.

లోపాలుంటే సరిదిద్దండి..'ఉపాధి'ని రద్దు చేయొద్దు

- కేంద్ర ప్రభుత్వానికి 350 మంది ప్రముఖుల బహిరంగ లేఖ

న్యూఢిల్లీ, డిసెంబరు 30: మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో లోపాలు ఉంటే సరిదిద్దాలే తప్ప దాన్ని మొత్తంగా రద్దు చేయకూడదని పలువురు ప్రముఖులు కేంద్రాన్ని కోరారు. ఈ మేరకు సుమారు 350మంది విద్యావేత్తలు, పరిశోధకులు, ఇతర ప్రముఖులు మంగళవారం బహిరంగ లేఖ రాశారు. ఉపాధి హామీ పథకం గ్రామీణ పేదలకు హక్కుగా ఉందని, పని కావాలంటూ వారు డిమాండు చేసే అవకాశాన్ని కలిగించిందని తెలిపారు. స్థానిక ప్రజాస్వామ్యాన్ని ప్రోత్సహించిందని పేర్కొన్నారు. నూతనంగా తీసుకొచ్చిన వీబీ-జీరాంజీ పథకంలో అలాంటి అవకాశాలు లేవని తెలిపారు.

ఆ 10 రోజులు టోల్ వద్దు!

- కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి లేఖ

హైదరాబాద్, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): సంక్రాంతి పండుగ సందర్భంగా హైదరాబాద్-విజయవాడ హైవేపై ఉన్న టోల్‌ప్లాజాల వద్ద టోల్ చార్జీలను రద్దు చేయాలని తెలంగాణ రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. వచ్చే జనవరి 9 నుంచి 18 వరకు పది రోజులపాటు ఎన్‌హెచ్-65పై వెళ్లే వాహనాలకు పంతంగి, కొర్లపాడు, చిల్లకల్లు టోల్‌ప్లాజాల వద్ద టోల్ మినహాయింపు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తూ కేంద్ర మంత్రి గడ్కరీకి మంగళవారం లేఖ రాశారు.

సీమ ఉద్యాన పంటలకూ నీరు!

- 5న జలవనరుల శాఖపై సీఎం సమీక్ష

అమరావతి, డిసెంబరు 30(ఆంధ్రజ్యోతి): వ్యవసాయానికి, తాగునీటికి సాగునీటి ప్రాజెక్టుల ద్వారా నీరందిస్తున్న జల వనరుల శాఖ.. ఇకపై ఉద్యానవన పంటలకూ ప్రత్యేకంగా నీటి కేటాయింపులకు సిద్ధమైంది. ముఖ్యంగా రాయలసీమలో ఉద్యానవన పంటల ఉత్పత్తిని పెంచేందుకు చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించడంతో ఆ శాఖ ఇందుకు సిద్ధమైంది. సీమ ఉద్యాన పంటలకు కాలువలు, పైపులైన్ల ద్వారా నేరుగా నీరందించేందుకు కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేసింది. వీటిని కొత్త ఏడాది నుంచే అమలు చేసేందుకు సన్నద్ధమవుతోంది. వచ్చే నెల 5న జల వనరుల శాఖపై సీఎం నిర్వహించే సమీక్షలో 2026లో తమ కార్యాచరణను అధికారులు వెల్లడించనున్నారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న 23 భారీ, మధ్యతరహా ప్రాజెక్టులు, 2012 మైనర్ ఇరిగేషన్ పథకాల కింద చెరువుల పనులు పూర్తి చేసి ఉద్యాన పంటలకు సాగునీరందించాలని ఈ శాఖ భావిస్తోంది.

ప్రియాంక గాంధీ కుమారుడి నిశ్చితార్థం!



న్యూఢిల్లీ, డిసెంబరు 30: కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా కుమారుడి వివాహం నిశ్చయమైంది. ప్రియాంక గాంధీ- రాబర్ట్ వాద్రా దంపతుల కుమారుడు రేహాన్ వాద్రా(25)కు అతని గర్ల్‌ఫ్రెండ్ అవీవా బేగ్(23)తో నిశ్చితార్థం జరిగిందని గాంధీ కుటుంబ సన్నిహిత వర్గాలు తెలిపాయి. రాజస్థాన్‌లోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన రణథంబోర్‌లో నిర్వహించిన ప్రైవేటు కార్యక్రమంలో ఈ వేడుక జరిగినట్టు వెల్లడించాయి. జాతీయ మీడియా కథనాల ప్రకారం.. రేహాన్, అవీవా ఏడేళ్లుగా స్నేహితులు. ఇరుకుటుంబాల పెద్దల సమక్షంలో రేహాన్ ఇటీవల చేసిన పెళ్లి ప్రతిపాదనకు అవీవా అంగీకారం తెలిపారు. ఢిల్లీకి చెందిన అవీవా బేగ్ తండ్రి ఇమ్రాన్ బేగ్ వ్యాపారవేత్త, తల్లి నందిత బేగ్ ఇంటీరియర్ డిజైనర్. ఇమ్రాన్ ముస్లిం, నందిత హిందువు. నందిత, ప్రియాంక గాంధీ చాలా కాలంగా స్నేహితులు కావడంతో ఇరుకుటుంబాల మధ్య సన్నిహిత సంబంధాలు ఉన్నాయి.

అమెరికాలో గడప దాటని భారతీయులు!

(మొదటిపేజీ తరువాయి)

ఫౌండేషన్(కేఎఫ్ఎఫ్), న్యూయార్క్ టైమ్స్(ఎన్‌వైటీ) సంయుక్తంగా చేపట్టిన సర్వేలో వెల్లడైంది. అమెరికాలోకి వలసలను తగ్గించే లక్ష్యంతో ట్రంప్ ప్రభుత్వం వీసా నిబంధనలను అత్యంత కఠినంగా అమలు చేస్తోంది. ముఖ్యంగా హెచ్-1బీ వీసాల విషయంలో అధికారులు కఠిన నిబంధనలు అమలు చేస్తున్నారు. దీంతో వలసదారులు.. విదేశీ పర్యటనలతోపాటు అమెరికాలోని దూర ప్రాంతాల పర్యటనలకు కూడా దూరంగా ఉంటూ.. ఇమ్మిగ్రేషన్ అధికారుల దృష్టిలో పడకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారని సర్వే పేర్కొంది. కేవలం వలసదారులే కాకుండా.. అవసరమైన పత్రాలు ఉన్న పౌరులు కూడా అమెరికా వెలుపల ప్రయాణాలను నిలుపుదల చేసుకుంటున్నారు. ఈ సర్వే ప్రకారం.. వలసదారుల్లో 27 శాతం లేదా పది మందిలో ముగ్గురు చొప్పున అమెరికాలో లేదా ఇతర దేశాల్లో పర్యటనలను నిలిపివేసుకున్నారు. ముఖ్యంగా హెచ్-1బీ వీసా ఉన్నవారితోపాటు సరైన పత్రాలు ఉన్నవారు కూడా ఇళ్లకే పరిమితం అవుతున్నారు. ఇలా 32 శాతం మంది హెచ్-1బీ వీసాదారులు, 15 శాతం మంది పత్రాలు సరైనవి ఉన్నవారు ఉన్నారని సర్వే పేర్కొంది. ఇక సరైన పత్రాలు లేనివారి సంఖ్య భారీగానే ఉంటుందని తెలిపింది. మొత్తంగా 63 శాతం మంది వలసదారులు అమెరికా లోపల, వెలుపల ప్రయాణాలకు కూడా దూరంగా ఉన్నారని సర్వే అంచనా వేసింది. వాస్తవానికి అమెరికాలో ప్రస్తుతం వార్షిక సెలవుల సీజన్ నడుస్తోంది. ఈ సమయంలో కొత్త సంవత్సర వేడుకల కోసం అమెరికాలోని ఇతర రాష్ట్రాలకు ప్రజలు ప్రయాణాలు పెట్టుకుంటారు. లక్షలాది మంది రోడ్డు, విమాన మార్గాల్లో ప్రయాణిస్తారు. కానీ, ఈ ఏడాది ఆ సందడి కనిపించడం లేదని సర్వే పేర్కొంది. ఇది కొత్త సంవత్సర వేడుకలపై ప్రభావం చూపించనుందని తెలిపింది.



జర్మనీని వదిలి వెళ్లిపోవాలంటూ తనకు పంపించిన నోటీసును చదువుతున్న బెర్లిన్‌లోని ఐయూ విద్యార్థి దీప్ శంభార్కర్

అడుగడుగున నిఘా!

వలసదారులు సహా సరైన పత్రాలు లేకుండా అమెరికాలో ఉండే వారిపై ట్రంప్ ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోంది. ఈ నేపథ్యంలో ప్రజలు ప్రయాణించే అన్ని మార్గాల్లోనూ అధికారులు నిఘా పెట్టారు. దూర ప్రాంతాలకు వెళ్లే సమయంలో రవాణా భద్రతాధికారులు పత్రాలను తనిఖీ చేస్తున్నారు. ఈ సమయంలో సదరు పత్రాల్లో ఏమైనా లోపాలను గుర్తిస్తే.. ఆ వివరాలను తక్షణమే ఇమ్మిగ్రేషన్, కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులతో పంచుకుంటున్నారు. దీంతో వలసదారులు ఇబ్బందులు పడాల్సివస్తోంది. ఈ నేపథ్యంలో అమెరికా లోపల కూడా ప్రయాణాలను రద్దు చేసుకుంటున్నారు. అమెరికా లోపల ప్రయాణించే విమానాలు ఎక్కే వారి వివరాలను కూడా అధికారులు నిశితంగా గమనించడం ఇదే తొలిసారి అని న్యూయార్క్ టైమ్స్ వెల్లడించింది. ప్రయాణికుల వివరాల్లో ఏ చిన్న లోపాన్ని గుర్తించినా.. ఫెడరల్ ఏజెన్సీలు.. వారిని నిర్బంధించడం, అరెస్టు చేయడం, దేశం నుంచి పంపించేయడం వంటివి చేస్తున్నారని, దీంతో వలసదారులు మరింత అప్రమత్తంగా ఉంటున్నారని సర్వే వివరించింది. ఇక, అమెరికా నుంచి విదేశాలకు వచ్చిన వారు తిరిగి వెళ్లేలోగా ఎలాంటి నిబంధనలు మారతాయోనన్న బెంగతో ఉన్నారు. దీంతో మళ్లీ హెచ్-1బీ వీసా పొందాలంటే ఇంటర్వ్యూలు సహా అనేక సమస్యలు ఎదురవుతున్నాయి. ఫలితంగా స్వదేశాలకు రావాలన్న ఆకాంక్షను వారు నిలువరించుకుని అమెరికాకే పరిమితం అవుతున్నారు. మరోవైపు, ఈ సమస్యను గమనించిన మైక్రోసాఫ్ట్, గూగుల్ వంటి సంస్థలు.. తమ ఉద్యోగులు విదేశాలకు వెళ్లరాదని సూచించాయి.

జర్మనీ నుంచి వందల మంది భారతీయ విద్యార్థులు బహిష్కరణ!

జర్మనీలోని బెర్లిన్‌లో ఉన్న యూరప్‌లోని అతి పెద్ద ప్రైవేటు అంతర్జాతీయ విశ్వవిద్యాలయం(ఐయూ)లో చదువుతున్న భారతీయ విద్యార్థులు బహిష్కరణ వేటును ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం వారు చదువుతున్న కోర్సుకు, వారు పొందిన విద్యార్థి వీసాకు సంబంధం లేకపోవడంతో విద్యార్థులను దేశం నుంచి తిరిగి పంపించేయాలని అధికారులు నిర్ణయించినట్టు తెలిసిందే. దీంతో వందలాది మంది విద్యార్థులపై బహిష్కరణ వేటుపడే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. అయితే..ఈ పరిణామంతో విద్యార్థులు తల్లడిల్లుతున్నారు. ట్యూషన్ ఫీజు సహా జర్మనీలో నివసించేందుకు అవసరమైన ఖర్చుల కోసం వారు భారీగా అప్పులు చేశారు. ఈ సమయంలో వారిని దేశం నుంచి పంపేస్తే భవిష్యత్తు గందరగోళంలో పడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా, ఐయూలో ప్రస్తుతం 1.3 లక్షల మంది వివిధ దేశాలకు చెందిన విద్యార్థులు చదువుతున్నారు. వీరిలో 4,500 మంది భారతీయ విద్యార్థులు ఉన్నారు. మరో 190 దేశాలకు చెందిన విద్యార్థులు ఆన్‌లైన్ కోర్సులు చేస్తున్నారు.

బంగ్లాదేశ్‌లో మరో హిందువు హత్య

- రెండు వారాల్లో ఇది మూడో ఘటన



బజేంద్ర బిశ్వాస్

ఢాకా, డిసెంబరు 30: బంగ్లాదేశ్‌లో మరో హిందువు హత్యకు గురయ్యాడు. మైమెన్‌సింగ్ జిల్లాలోని సుల్తానా స్వెటర్స్ లిమిటెడ్ కంపెనీలో సోమవారం సాయంత్రం ఈ ఘటన జరిగింది. ఆ కంపెనీ ఆవరణలో సెక్యూరిటీ గార్డుగా పని చేస్తున్న బజేంద్ర బిశ్వాస్ అనే యువకుడిని.. నోమన్ మియా అనే పేరున్న మరో గార్డు తుపాకీతో కాల్చాడు. తీవ్రంగా గాయపడిన బజేంద్ర.. ఆస్పత్రికి చేరుకునేలోపే ప్రాణాలు విడిచాడు. బజేంద్ర, నోమన్‌లిద్దరూ బంగ్లాదేశ్ భద్రతాదళమైన అన్సార్ సభ్యులే. అన్సార్‌లో సభ్యులుగా ఉన్న వారికి ప్రభుత్వమే శిక్షణ అందించి, ఆయుధాలు ఇచ్చి, అవసరమైన చోట గార్డులుగా వారి సేవలు ఉపయోగించుకుంటుంది. కాగా, జరిగిన ఘటనపై పోలీసులు స్పందిస్తూ.. ప్రత్యక్షసాక్షుల ప్రకారం బజేంద్ర, నోమన్‌మియా మధ్య ఎటువంటి వాగ్వాదంగానీ, ఘర్షణగానీ చోటు చేసుకోలేదని తెలిపారు. నోమన్‌మియా బజేంద్రతో సరదాగా మాట్లాడుతూ, తన వద్ద ఉన్న రివాల్వర్ తీసి 'కాల్చనా?' అని అడిగాడని, తదుపరి క్షణంలో బుల్లెట్ దూసుకొచ్చి బజేంద్ర ఎడమ తొడకు గాయమైందని వెల్లడించారు. అక్కడ ఉన్న వాళ్లు బజేంద్రను వెంటనే ఆస్పత్రికి తరలించినప్పటికీ ఆయన ప్రాణాలు కోల్పోయాడని తెలిపారు. కాగా, ఈశాన్య రాష్ట్రాలను అస్థిరపరిచే దిశగా బంగ్లాదేశ్ మతఛాందసవాదులతో సంబంధాలు పెట్టుకున్న 11మందిని అస్సాం పోలీసులు అరెస్టు చేశారు

ధ్రువ్ ఎన్‌జీతో నవ చరిత్ర

- స్వదేశీ పౌర హెలికాప్టర్ సిద్ధం
- బెంగళూరులో ప్రారంభించిన కేంద్ర మంత్రి రామ్మోహన్



ధ్రువ్ ఎన్‌జీతో కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు

బెంగళూరు, డిసెంబరు 30(ఆంధ్రజ్యోతి): స్వదేశీ హెలికాప్టర్ల ఉత్పత్తిలో మన దేశం మరో మైలురాయి అధిగమించింది. ఆధునిక తరం పరిజ్ఞానంతో రూపొందించిన, పలు సేవలకు వినియోగించుకోగలిగే పౌర హెలికాప్టర్ ధ్రువ్ ఎన్‌జీ మంగళవారం తొలిసారి విజయవంతంగా పైకెగిరింది. కేంద్ర పౌర విమానయాన మంత్రి రామ్మోహన్‌నాయుడు బెంగళూరులో దీనిని ప్రారంభించారు. ఈ హెలికాప్టర్‌ను హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఏఎల్) రూపొందించి, ఉత్పత్తి చేస్తోంది. ధ్రువ్ ఎన్‌జీ గంటకు 285 కి.మీ. వేగంతో 630 కి.మీ. ప్రయాణించగలదు. ఒక్కసారి ఇంధనం నింపితే 3.40 గంటలు గాలిలో ఉండగలిగే సామర్థ్యంతో పాటు 6 వేల మీటర్ల ఎత్తులో కూడా ఎగరగలదు. 14 మంది దీనిలో ప్రయాణించడానికి అవకాశం ఉంది. భారత ఏవియేషన్ చరిత్రలో ఇది చాలా ముఖ్యమైన మైలురాయి అని రామ్మోహన్ నాయుడు అన్నారు. హెలికాప్టర్‌లో ఆయన పైలట్‌తో పాటు కొద్ది సేపు విహరించారు.

రాజధాని ఢిల్లీపై 'సుదర్శన చక్రం'

- రూ.5,181 కోట్ల విలువైన గగనతల రక్షణ వ్యవస్థ ఏర్పాటుకు కేంద్రం ఆమోదం

న్యూఢిల్లీ, డిసెంబరు 30: దేశ రాజధాని ఢిల్లీకి వైమానిక దాడుల నుంచి రక్షణ కల్పిస్తూ.. ఈ ప్రాంతాన్ని శత్రుదుర్భేద్యంగా మార్చేందుకు కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. వీఐపీ-89 జోన్‌లో గగనతల రక్షణ వ్యవస్థను బలోపేతం చేసేందుకు 'సుదర్శన్ చక్ర' పేరిట స్వదేశీ ఇంటిగ్రేటెడ్ ఎయిర్ డిఫెన్స్ వెపన్ సిస్టమ్(ఐఏడీడబ్ల్యూఎస్) ఏర్పాటుకు ఆమోదం తెలిపినట్టు సమాచారం. ప్రధాని ఇటీవల ప్రకటించిన 'సుదర్శన్ చక్ర' ఫ్రేమ్‌వర్క్‌లో భాగంగా పైలట్ ప్రాజెక్టు కింద ఢిల్లీలో దీన్ని ఏర్పాటు చేయనున్నట్టు జాతీయ మీడియాలో ఓ కథనం వెలువడింది. డీఆర్‌డీవో అభివృద్ధి చేస్తున్న ఈ వ్యవస్థ విలువ రూ.5,181 కోట్లు ఉంటుందని, ఢిల్లీ చుట్టూ 30 కిలోమీటర్ల పరిధిలో ఎటువంటి గగనతల ముప్పునైనా అడ్డుకునేలా బహుళ అంచెల భద్రతను ఇది అందిస్తుందని ఆ కథనం వెల్లడించింది. డ్రోన్లు, క్షిపణి దాడులను ఐఏడీడబ్ల్యూఎస్ సమర్థమంతంగా తిప్పికొట్టగలదని కథనం పేర్కొంది.

ఖలీదా జియా కన్నుమూత

క్యాన్సర్‌తో బంగ్లాదేశ్ మాజీ ప్రధాని మృత్యువాత.. ప్రధాని మోదీ, రాహుల్ సంతాపం



ఢాకా, డిసెంబరు 30: బంగ్లాదేశ్ మొదటి మహిళా ప్రధాని బేగం ఖలీదా జియా(80) మంగళవారం కన్నుమూశారు. చాలాకాలంగా ఆమె క్యాన్సర్‌తో బాధపడుతున్నారు. బంగ్లాదేశ్‌లో వరుస కుట్రలు, మిలిటరీ పాలనల తర్వాత 1991లో స్వేచ్ఛగా జరిగిన ఎన్నికల్లో ఆమె ఘన విజయం సాధించారు. రెండు పర్యాయాలు(1991-96, 2001-2006) ప్రధానమంత్రిగా పని చేశారు. ప్రవాసం నుంచి ఇటీవలే బంగ్లాదేశ్‌కు తిరిగివచ్చిన ఆమె తనయుడు, బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ(బీఎన్‌పీ) అధినేత తారిఖ్ రెహమాన్ తన తల్లి మరణాన్ని ధ్రువీకరించారు. ఢాకాలోని ఎవర్‌కేర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆమె మంగళవారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారని వ్యక్తిగత వైద్యుడు తెలిపారు. ఖలీదా జియా అంత్యక్రియలు బుధవారం నిర్వహిస్తారు. ఆమె భర్త, బీఎన్‌పీ వ్యవస్థాపకుడు జియావుర్ రెహమాన్ సమాధి పక్కనే ఆమె అంతిమ సంస్కారానికి ఏర్పాట్లు చేస్తున్నారు. మూడు రోజులపాటు జాతీయ సంతాప దినాలు పాటిస్తున్నట్లు బంగ్లాదేశ్ తాత్కాలిక పాలకుడు మహమ్మద్ యూనస్ ప్రకటించారు. ఎలాంటి ఉద్రిక్తతలకు తావు లేకుండా అంత్యక్రియల్లో పాల్గొనాలని దేశ ప్రజలకు పిలుపునిచ్చారు. గత ఏడాది కాలంగా బంగ్లాదేశ్‌లో రాజకీయ అస్థిరత నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఫిబ్రవరిలో జరగబోయే ఎన్నికల్లో బీఎన్‌పీ అధికారంలోకి వస్తుందని రాజకీయ పండితులు అంచనా వేస్తున్నారు. ఖలీదా ఆరోగ్యంగా ఉంటే ఆమే ప్రధానమంత్రి అయ్యేవారు. ఖలీదా మరణం పట్ల ప్రధాని మోదీ సంతాపం వ్యక్తం చేశారు. ఇరు దేశాల సంబంధాలను బలోపేతం చేయడంలో ఆమె పాత్ర కీలకమైనదని కొనియాడారు. రాహుల్‌గాంధీ కూడా విచారం వ్యక్తం చేశారు. భారతదేశం నుంచి విదేశాంగ మంత్రి జైశంకర్ ఆమె అంత్యక్రియలకు హాజరవుతున్నారు. ఖలీదా మృతి పట్ల హసీనా సంతాపం తెలిపారు.

బలవంతంగా రాజకీయాల్లోకి...

బంగ్లాదేశ్ ప్రధానిగా ఉన్న బీఎన్‌పీ అధినేత జియావుర్ రహమాన్ 1981లో సైనిక తిరుగుబాటులో హత్యకు గురికావడంతో గృహిణిగా ఉన్న ఖలీదా 35 ఏళ్ల వయస్సులో తప్పనిసరి పరిస్థితుల్లో రాజకీయాల్లోకి రావాల్సి వచ్చింది. సైనిక పాలనకు వ్యతిరేకంగా ఖలీదా జియా దశాబ్దకాలం పాటు రాజకీయ పోరాటం చేశారు. 1990లో బంగ్లాదేశ్‌లో మిలిటరీ పాలన మీద ప్రజలు తిరుగుబాటు చేయడంతో షేక్ హసీనా(అవామీ లీగ్), ఖలీదా జియా చేయి కలిపారు. చీఫ్ జస్టిస్ నేతృత్వంలో తటస్థ ప్రభుత్వం ఆధ్వర్యంలో 1991లో నిష్పాక్షికంగా జరిగిన ఎన్నికల్లో ఖలీదా జియా నేతృత్వంలోని బీఎన్‌పీ అధికారంలోకి వచ్చింది. 1996 ఎన్నికల్లో హసీనా నేతృత్వంలోని అవామీ లీగ్, 2001లో ఖలీదా నేతృత్వంలో బీఎన్‌పీ గెలిచాయి. 2006లో మళ్లీ సైన్యం అధికారాన్ని చేజిక్కించుకుంది. రెండేళ్లు పాలించింది. ఈ క్రమంలోనే 2007లో అవినీతి ఆరోపణలపై ఖలీదాను జైల్లో పెట్టారు. 2009లో హసీనా మళ్లీ ప్రధాని అయి గతేడాది ప్రజా తిరుగుబాటు జరిగేవరకు కొనసాగారు. 2014, 2024 ఎన్నికలను ఖలీదా నేతృత్వంలోని బీఎన్‌పీ బహిష్కరించింది.

APPOINTMENTS

BANNARI AMMAN SUGARS LIMITED
1212, TRICHY ROAD,
COIMBATORE– 641018, TAMILNADU

REQUIRES

Male candidates for the following posts for their Bannari Amman Agri Natural Fertilizer Unit for operation in all the Districts of Andhra Pradesh.

REGIONAL MANAGER
Exp: 7 – 10 Years

MARKETING DEVELOPMENT OFFICER
Exp: 2 – 5 Years

MARKETING OFFICER / ASSISTANT MARKETING OFFICER
Exp: Freshers (or) 1 – 2 Years

QUALIFICATION:
- B.Sc., (Agri.) / M.Sc., (Agri.) / B.Sc., (Horti.) / M.Sc., (Horti.) / B.Sc., (Botany) / MBA / Diploma (Agri. / Horticulture)
- Any Degree with Agro Marketing experience.

Reading & Writing in Telugu is essential.

Short-listed candidates will be called for interview at our Chennai Office.
Eligible candidates may send their resume within 7 days to the following e-mail ID.

Email: anfu@bannari.com
Mob: 99430 43400 / 98422 13400
Web: www.bannarianfu.com

DEALERS MAY ALSO APPLY TO SELL OUR PRODUCTS IN ALL DISTRICTS OF ANDHRA PRADESH

కల్తీ నెయ్యి కేసులో వేమిరెడ్డి ప్రశాంతి విచారణ

- నెల్లూరులోని ఆమె నివాసంలో రోజంతా ప్రశ్నించిన సిట్ అధికారులు

తిరుపతి, డిసెంబరు 30(ఆంధ్రజ్యోతి): కల్తీ నెయ్యి కేసులో టీటీడీ పాలకమండలి సభ్యురాలు, నెల్లూరు జిల్లా కోవూరు టీడీపీ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిని సిట్ ప్రశ్నించింది. మంగళవారం తిరుపతి నుంచి నెల్లూరులోని ఆమె నివాసానికి వెళ్లిన సిట్ అధికారుల బృందం.. రోజంతా సుదీర్ఘంగా విచారించింది. గత వైసీపీ ప్రభుత్వంలో 4 నెలల పాటు ఆమె టీటీడీలో కొనుగోళ్ల కమిటీ సభ్యురాలిగా ఉన్నారు. ఈ నేపథ్యంలో ఆ కమిటీ విధులు, బాధ్యతల గురించి, పనిచేసే విధానం గురించి అధికారులు ఆమెనడిగి వివరాలు నమోదు చేసుకున్నారు. అలాగే గతంలో టీటీడీకి కల్తీ నెయ్యి సరఫరా అయిన వ్యవహారం మీ దృష్టికి వచ్చిందా అని ప్రశ్నించారు. తాను పర్చేజ్ కమిటీలో కేవలం నాలుగు నెలలే ఉన్నానని.. టీటీడీ కొనుగోళ్ల వివరాలు పెద్దగా తెలియవని ఆమె సమాధానమిచ్చినట్లు తెలిసింది. ఎప్పుడో ఆరున్నరేళ్ల కింద జరిగినవి ఎక్కడ గుర్తుంటాయని ప్రశ్నించినట్లు సమాచారం. ఈ కేసులో ఇప్పటికే టీటీడీ మాజీ చైర్మన్లు వైవీ సుబ్బారెడ్డి, భూమన కరుణాకరరెడ్డిని సిట్ విచారించిన సంగతి తెలిసిందే. అలాగే లిక్కర్ స్కామ్ కేసులో అరెస్టయి రిమాండులో ఉన్న అప్పటి టీటీడీ ఎక్స్‌అఫిషియో సభ్యుడు, చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని కూడా జైల్లోనే ప్రశ్నించారు.

రైల్‌వన్ యాప్‌లో అన్‌రిజర్వ్‌డ్ టికెట్లపై 3% రాయితీ

న్యూఢిల్లీ, డిసెంబరు 30: కొత్తగా ప్రవేశపెట్టిన రైల్‌వన్ యాప్ ద్వారా టికెట్లు కొనుగోలు చేసిన ప్రయాణికులకు డిస్కౌంట్ కల్పిస్తూ రైల్వేశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ యాప్ ద్వారా అన్ రిజర్వ్‌డ్(జనరల్) టికెట్లను ఏ డిజిటల్ చెల్లింపు విధానం ద్వారా కొనుగోలు చేసినా 3 శాతం రాయితీ అందించనున్నట్లు ప్రకటించింది. ఈ ఆఫర్ 2026 జనవరి 14 నుంచి జూలై 14 వరకు అమల్లో ఉంటుందని తెలిపింది. ప్రస్తుతం రైల్‌వన్ యాప్‌లో ఆర్-వాలెట్ ద్వారా చెల్లింపులు చేసిన వారికి మాత్రమే 3శాతం క్యాష్‌బ్యాక్ అందుతోంది. అయితే, డిజిటల్ టికెట్ బుకింగ్‌ను మరింత ప్రోత్సహించాలని నిర్ణయించినట్లు రైల్వే శాఖ పేర్కొంది.

కరెన్సీ పతనం.. అట్టుడుకుతున్న ఇరాన్!

- ధరల పెరుగుదలపై ప్రజాగ్రహం
- ఒక్క డాలర్‌కు 14.2 లక్షల రియాల్స్ పడిపోయిన కరెన్సీ

టెహ్రాన్, డిసెంబరు 30: అమెరికా ఆంక్షలు, అస్థిర పరిస్థితులతో కరెన్సీ భారీగా పతనమవడం, ధరలు పెరిగిపోవడంతో ఇరాన్‌లో ఆందోళనలు వెల్లువెత్తాయి. మంగళవారం దేశవ్యాప్తంగా పెద్ద సంఖ్యలో ఆందోళనకారులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా రోడ్లపైకి వచ్చి నిరసనలకు దిగారు. ఇరాన్ రాజధాని టెహ్రాన్‌లో చాలా వరకు దుకాణాలు మూతపడ్డాయి. ఆందోళనకారులను నియంత్రించడానికి భద్రతా దళాలు టియర్ గ్యాస్ ప్రయోగించాయి. కానీ ఆందోళనలు మరింత ఉధృతమయ్యాయి. ఈ నేపథ్యంలో ఇరాన్ కేంద్ర బ్యాంకు చీఫ్ మహమ్మద్ రెజా తన పదవికి రాజీనామా చేశారు. సోమవారం ఒక డాలర్‌కు 13.8 లక్షల ఇరానీ రియాల్స్‌గా పడిపోయిన కరెన్సీ విలువ.. మంగళవారం 14.2 లక్షల రియాల్స్‌కు పతనమైంది. 2015లో అమెరికాతో ఇరాన్ అణు ఒప్పందం కుదుర్చుకున్న సమయంలో ఇరాన్ కరెన్సీ విలువ ఒక డాలరుకు 32 వేల రియాల్స్. 2018లో ట్రంప్ అమెరికా అధ్యక్షుడు అయ్యాక.. ఆ ఒప్పందాన్ని ఏకపక్షంగా రద్దు చేసుకుని, ఇరాన్‌పై ఆంక్షలు విధించారు. అప్పటి నుంచీ ఇరాన్ ఆర్థిక వ్యవస్థ, కరెన్సీ పడిపోతూనే ఉన్నాయి. మరోవైపు వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి వివిధ రకాల పన్నులు పెంచేందుకు సిద్ధమైనట్టు సంకేతాలు అందాయి. ఇరాన్‌లో మతపెద్ద (సుప్రీం లీడర్) ఖమేనీ పాలనపై ప్రజల్లో కొన్నేళ్లుగా పెరిగిపోయిన వ్యతిరేకతకు ఈ అంశాలన్నీ తోడై ప్రజల్లో ఆగ్రహం పెల్లుబికింది. 'మత గురువులు అధికారాన్ని వదిలి వెళ్లిపోవాలి' అనే నినాదాలు వెల్లువెత్తాయి.

తక్షణమే ఆయుధాలు వీడండి

- హమాస్‌కు ట్రంప్ హెచ్చరిక

ఫ్లోరిడా, డిసెంబరు 30: ఇజ్రాయెల్‌తో చేసుకున్న కాల్పుల విరమణ ఒప్పందం మేరకు హమాస్ తక్షణమే ఆయుధాలను వీడాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తేల్చి చెప్పారు. లేకుంటే హమాస్ భారీ మూల్యం చెల్లించాల్సి వస్తుందని హెచ్చరించారు. హమాస్‌ను లక్ష్యంగా చేసుకోడానికి ఇతర దేశాలు కూడా ముందుకొచ్చాయన్నారు. అయితే, ఆ దేశాలు ఏవో ఆయన వెల్లడించలేదు. ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుతో తాజాగా ద్వైపాక్షిక సమావేశాన్ని ట్రంప్ నిర్వహించారు. అనంతరం ఆ వివరాలను మీడియాకు వివరించారు. 'ఆయుధాలు వీడేందుకు హమాస్‌కు చాలా తక్కువ సమయం ఇస్తున్నా. పశ్చిమాసియాలో శాంతి కోసం కృషి చేస్తున్న నా ప్రత్యేక దూత స్టీవ్ విట్కాఫ్, నా అల్లుడు జేర్డ్ కుష్నెర్..ఈ వ్యవహారాన్ని పర్యవేక్షిస్తారు' అని ట్రంప్ తెలిపారు. కాగా, ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత్-పాక్ మధ్య ఘర్షణ సహా 8 యుద్ధాలను ఆపానని ట్రంప్ మళ్లీ వ్యాఖ్యానించారు. భారత్-పాక్ కాల్పుల విరమణ చర్చల్లో కీలక పాత్ర పోషించారంటూ ట్రంప్ సలహాదారు రికీగిల్‌కు అమెరికా ప్రభుత్వం అవార్డు ప్రదానం చేసింది. కాగా, వచ్చే ఏడాది భారత్-పాకిస్థాన్‌ల మధ్య మరోసారి యుద్ధం జరిగే అవకాశం ఉందని అమెరికా మేధావుల బృందం ఒకటి అంచనా వేసింది. భారత్‌లో ఉగ్రవాదుల దాడులు పెరగడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడే అవకాశం ఉందని పేర్కొంది.

ఇల వైకుంఠమే..

తిరుమలలో వైభవంగా ముక్కోటి.. నేత్రపర్వంగా శ్రీవారి స్వర్ణ రథోత్సవం



మాడవీధుల్లో స్వర్ణరథంపై విహరిస్తున్న శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామి

- దేవేరులతో కలిసి మాడవీధుల్లో విహరించిన మలయప్ప
- అర్ధరాత్రి సమయానికి 67 వేల మందికి దర్శనం
- స్లాట్ల వారీగా సామాన్య భక్తులకు అనుమతి
- ఏఐ కమాండ్ కంట్రోల్ ద్వారా పర్యవేక్షణ.. సాఫీగా సాగిన క్యూలు

తిరుమల, డిసెంబరు 30(ఆంధ్రజ్యోతి): వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని కలియుగ వైకుంఠం తిరుమల నిజ వైకుంఠాన్ని తలపించింది. సోమవారం రాత్రి 12.05 గంటలకు ఆలయాన్ని తెరిచిన అర్చకులు ధనుర్మాస కైంకర్యాలను నిర్వహించారు. మంగళవారం వేకువజాము 1.20 గంటల నుంచి వీఐపీలతో వైకుంఠ ద్వార దర్శనాలు ప్రారంభించారు. ఉదయం 7.15 గంటల వరకు వీఐపీ బ్రేక్ దర్శనాలు కొనసాగాయి. ఆ తర్వాత ఆన్‌లైన్‌లో టోకెన్లు పొందిన భక్తులకు దర్శనాలను ప్రారంభించారు. వేకువజాము నుంచే స్లాట్ వారీగా భక్తులను క్యూలోకి అనుమతించి అర్ధరాత్రి వరకు వైకుంఠ ద్వార దర్శనాలను చేయించారు. సోమవారం రాత్రి నుంచి మంగళవారం ఉదయం వరకు వీఐపీల హడావుడి, ఆ తర్వాత పరిమిత సంఖ్యలో స్లాటెడ్ సర్వదర్శన భక్తులతో మోస్తరు రద్దీయే నెలకొంది. ఇక ఏకాదశి సందర్భంగా మంగళవారం ఉదయం స్వర్ణ రథోత్సవం నేత్రపర్వంగా జరిగింది. శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామి స్వర్ణ రథంలో కొలువుదీరి మాడవీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు. మరోవైపు వీఐపీ బ్రేక్ దర్శనాలను వేకువజాము 5.30 గంటలకే ముగిస్తామని టీటీడీ ప్రకటించినప్పటికీ అదనంగా రెండు గంటల పాటు వీఐపీలకే దర్శనం కల్పించడం విమర్శలకు దారితీస్తోంది. ఇక బుధవారం ద్వాదశి సందర్భంగా వేకువజాము పుష్కరిణిలో చక్రస్నానం జరుగనుంది.

ప్రశాంత వాతావరణంలో దర్శనం

తిరుమల శ్రీవారి ఆలయంలో మంగళవారం వైకుంఠ ఏకాదశి దర్శనాలు ప్రశాంత వాతావరణంలో జరిగాయి. గత వైకుంఠ ఏకాదశి టోకెన్ల జారీ సమయంలో జరిగిన తొక్కిసలాట ఘటన నేపథ్యంలో టీటీడీ ఈసారి ప్రత్యేక జాగ్రత్తలతో ముందస్తుగా టోకెన్లు జారీ చేసిన విషయం తెలిసిందే. ప్రణాళికాబద్ధంగా వీఐపీ బ్రేక్ దర్శనాలు ముగిసిన వెంటనే స్లాటెడ్ సర్వదర్శనాలను మొదలుపెట్టారు. అందరికీ ఒకే ప్రవేశమార్గం కాకుండా కృష్ణతేజ, శిలాతోరణం, ఏటీజీహెచ్ ప్రాంతాల్లో మూడు ప్రవేశ మార్గాలు ఏర్పాటుచేసి అనుమతించడంతో క్యూలైన్లలో నెమ్మదిగా ఎలాంటి ఒత్తిడి లేకుండా భక్తులు ముందుకు సాగారు. భక్తులు కూడా టోకెన్లు ఇచ్చిన స్లాట్ సమయంలోనే రావడంతో క్యూలైన్ ప్రవేశాలు కూడా చాలా వేగంగా కనిపించాయి. ఇంటిగ్రేటెడ్ ఏఐ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా క్యూలైన్లను ఎప్పటికప్పుడు పరిశీలించిన అధికారులు సత్వరం స్పందిచడంతో.. క్యూలు ఎక్కడా బ్లాక్ కాకుండా సాఫీగా కదిలాయి. వైకుంఠ ఏకాదశి టోకెన్లు పొందిన వారంతా 'ద్వాదశి' ఘడియలు రాకముందే శ్రీవారిని దర్శించుకునేలా టీటీడీ తీసుకున్న చర్యలు ఫలించాయి. మరోవైపు సోమవారం ఉదయం నుంచి మంగళవారం మధ్యాహ్నం వరకు రద్దీ మోస్తరుగానే ఉన్నప్పటికీ మంగళవారం నాటి స్లాటెడ్ భక్తులతో పాటు బుధవారం దర్శనం కలిగిన భక్తులు కూడా ఇత కావడంతో కొంత కళకళలాడింది. ఏటా ముక్కోటికి కనిపించే గోవిందమాల భక్తులు ఈసారి మాత్రం టోకెన్ల చాలా తక్కువగా భక్తులు ఇక్కడికి చేరుకున్నారు. టోకెన్ నిబంధనలతో చాలా మంది భక్తులు తిరుమల యాత్ర వాయిదా వేసుకున్నట్లు తెలుస్తోంది. తొలి మూడురోజులు టోకెన్లు ఉన్న వారికే దర్శనమని ప్రకటించిన టీటీడీ జనవరి 2 నుంచి టోకెన్లు, టికెట్లు లేకపోయినా దర్శనానికి రావచ్చని ప్రకటించిన నేపథ్యంలో ఆ రోజు అధిక సంఖ్యలో భక్తులు తిరుమలకు చేరుకునే అవకాశముంది. ఇక, మంగళవారం వేకువజాము నుంచి అర్ధరాత్రి 12 గంటల సమయానికి 67 వేల మంది భక్తులు వైకుంఠ ద్వారం ద్వారా శ్రీవారిని దర్శించుకున్నారు.



శ్రీవారి దర్శనానికి వెళ్తున్న భక్తులు

శ్రీవారి సేవలో న్యాయమూర్తులు

వైకుంఠ ఏకాదశి సందర్భంగా మంగళవారం పలువురు న్యాయమూర్తులు తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ అరవింద్ కుమార్, ఏపీ హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ మానవేంద్రనాథ్ రాయ్, జస్టిస్ వి.సుజాత, జస్టిస్ మల్లికార్జున రావు, జస్టిస్ శ్రీనివాసరెడ్డి, తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సూర్యపల్లి నంద, జస్టిస్ పుల్లా కార్తీక్, జస్టిస్ వేణుగోపాల్, జస్టిస్ శ్రీదేవి, జస్టిస్ రామకృష్ణారెడ్డి, మద్రాసు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ మణీంద్ర మోహన్ శ్రీవాత్సవ, కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుమలత, జస్టిస్ అశోక్ వేకువజాము ఆలయంలోకి వెళ్లి శ్రీవారి దర్శనంతో పాటు ఉత్తరద్వార ప్రవేశం చేశారు. అలాగే పలువురు ప్రముఖులు కూడా శ్రీవారిని దర్శించుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, ఏపీ స్పీకర్ అయన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రాఘురామకృష్ణరాజు, మంత్రులు నిమ్మల రామానాయుడు, సత్యకుమార్, కొల్లు రవీంద్ర, పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు, కొండపల్లి శ్రీనివాస్, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర రెడ్డి, ప్రశాంతిరెడ్డి దంపతులు, క్రికెటర్లు తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్, చాముండేశ్వరీనాథ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు శ్రీవారిని దర్శించుకున్నవారిలో ఉన్నారు.

కిటకిటలాడిన వైష్ణవాలయాలు

వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా వైష్ణవాలయాల్లో ఉత్తర ద్వార దర్శనాలు చేసుకునేందుకు భక్తులు పోటెత్తారు. ఉత్తర భారతదేశంలోని తిరుమల తిరుపతి దేవస్థానం అనుబంధ ఆలయాల్లో వైకుంఠ ఏకాదశి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఢిల్లీ, జమ్మూ, రిషికేశ్, కురుక్షేత్ర ప్రాంతాల్లోని టీటీడీ ఆలయాలు భక్తులతో కిక్కిరిసాయి. దేశ రాజధాని ఢిల్లీలోని టీటీడీ ఆలయంలో ఎన్నడూలేని విధంగా 40 వేల మందికి పైగా భక్తులు వైకుంఠ ద్వార దర్శనం చేసుకున్నారు. కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి, నీతి ఆయోగ్ సీఈవో బి.వి.ఆర్.సుబ్రహ్మణ్యం స్వామి వారిని దర్శించుకున్న వారిలో ఉన్నారు. హరియాణలోని కురుక్షేత్ర టీటీడీ ఆలయంలో సుమారు 16 వేల మంది స్వామి వారిని దర్శించుకున్నారు. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి నాయబ్ సింగ్ సైనీ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జమ్మూ, రిషికేశ్ ఆలయాలకు కూడా భక్తులు భారీగా తరలివచ్చారు. ఢిల్లీలోని ఆంధ్రప్రదేశ్ భవన్‌లో వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుమారు లక్ష పుష్పాలతో స్వామివారికి చేసిన పుష్పార్చన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇక మన రాష్ట్రంలోని రామతీర్థం, సింహాచలం, ద్వారకాతిరుమల, మంగళగిరి సహా పలు ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

కోస్తా, సీమలపై మంచు దుప్పటి

విశాఖపట్నం, డిసెంబరు 30(ఆంధ్రజ్యోతి): కోస్తా, రాయలసీమల్లోని అనేక ప్రాంతాల్లో మంగళవారం ఉదయం మంచు దట్టంగా కురిసింది. దీంతో వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది. విశాఖపట్నం విమానాశ్రయం రన్‌వేపై విజిబిలిటీ 1000 మీటర్లకు పడిపోయింది. కొన్ని ప్రాంతాల్లో గాలిలో తేమ శాతం 100గా నమోదైంది. మధ్య భారతం నుంచి వీస్తున్న గాలుల ప్రభావంతో రాష్ట్రంలో చలి వాతావరణం నెలకొంది. రానున్న రెండు, మూడు రోజుల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే రెండు నుంచి మూడు డిగ్రీలు తక్కువగా నమోదవుతాయని, ఆ తర్వాత చలి స్వల్పంగా తగ్గుముఖం పడుతుందని వాతావరణ శాఖ పేర్కొంది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రహదారులు మరియు భవనాల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
NIT No.33/1-9/CE(R&B)SH&MD, APRDC/2025-26 తేది:26.12.2025
తూర్పు గోదావరి జిల్లాలో రెండు పనులకు, అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఒక పనికి, గుంటూరు జిల్లాలో రెండు పనులు మరియు నంద్యాల జిల్లాలో 4 పనులకు ఇ-ప్లాట్‌ఫామ్ ద్వారా ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు స్వీకరణకు ఆఖరి తేది: 20.01.2026న మ.03.30 గం.ల వరకు. తదుపరి వివరాల కొరకు www.apeprocurement.gov.in దర్శించండి.
సం/- చీఫ్ ఇంజనీర్ (R&B) SH & మేనేజింగ్ డైరెక్టర్, APRDC
DIPR RO No.18584/CL/ADVT/1/1/2021-22, Dt.30.12.2025

ANDHRA PRADESH CENTRAL POWER DISTRIBUTION CORPORATION LTD
Vidyut Nilayam, Corporate Office, ITI College Road, Vijayawada - 520 008
Tender Notice No: CGM/PROJ/VJA/PMSG:SCST-Third Party/SIP-16/2025-26
Bids through apeprocurement.gov.in are invited from eligible bidders for selection of Third Party Agency (TPA) for inspection of Rooftop Solar (RTS) installations under PM-Surya Ghar: Muft Bijili Yojana (PMSGMBY) SC & ST consumers in APCPDCL jurisdiction. The Tender information will be made available in AP e-procurement Portal from 01.01.2026, 18:00 Hrs., Last date for Bid submission online is 17.01.2026, 16:00 Hrs. e-mail: cgmprojects@apcpdcl.in
Sd/- Chief General Manager/Projects, APCPDCL: Vijayawada

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
NIT No.94 to 100/TO/2025-26 తేది: 29.12.2025
కృష్ణా జిల్లాలో వివిధ గ్రాంట్ల క్రింద రూ.715.78 లక్షల అంచనా వ్యయంతో 5 రోడ్ పనులు, 1 ప్రహరీ గోడ & 1 టాయిలెట్ బ్లాకుల పనుల కొరకు ఇ-ప్లాట్‌ఫామ్ క్రింద ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. బిడ్ అప్‌లోడ్ మరియు డౌన్‌లోడ్ ప్రారంభ తేది: 02.01.2026 నుండి. తదుపరి వివరాల కొరకు www.tender.apeprocurement.gov.in దర్శించండి. ఫోన్: 6305693265. సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్, పి.ఆర్. సర్కిల్, మచిలీపట్నం, కృష్ణా జిల్లా
DIPR RO No.18576/CL/ADVT/1/1/2021-22, Dt: 30.12.2025

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
గ్రామీణ నీటి సరఫరా & పారిశుద్ధ్య శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
No. 11/179-188/2025-26 తేది: 27.12.2025
ప్రకాశం జిల్లాలోని వివిధ నివాసాలకు త్రాగు నీటి ఏర్పాటు కొరకు అంచనా వ్యయం రూ.148.00 లక్షలతో 10 పనులకు ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. టెండరు షెడ్యూల్ 01.01.2026 నుండి 08.01.2026న సా.04.00 గం.ల వరకు లభించును. తదుపరి వివరాలకు దర్శించండి: www.tender.apeprocurement.gov.in. ఫోన్::9100121610.
సం/-ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, RWS&S డివిజన్, ఒంగోలు
DIPR RO.No:18582/CL/ADVT/1/1/2021-22, తేది:30.12.2025

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుద్ధ్య శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
నిట్ నెం. 13 టు 19/2025-26 తేది:29.12.2025
కార్యపాలక ఇంజనీరు, గ్రా.నీ.స & పారిశుద్ధ్య డివిజన్, గుంటూరు వారి కార్యాలయ పరిధిలో వివిధ మండలములలో త్రాగునీటి సరఫరా పథకముల (O&M) ప్రత్యేక మరమ్మత్తుల పనులకు అంచనా విలువ: రూ.108.50 లక్షలకు ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. టెండరు డాక్యుమెంట్లు ది.02.01.2026 నుండి అందుబాటులో ఉండును. వివరాలను www.tender.apeprocurement.gov.inలో చూడగలరు.
సం/- కార్యపాలక ఇంజనీర్, గ్రా.నీ.స & పారిశుద్ధ్య డివిజన్, గుంటూరు
DIPR RO No.18587/CL/ADVT/1/1/2021-22, తేది: 30.12.2025

APSET-2025
ANDHRA PRADESH STATE ELIGIBILITY TEST-2025
(On behalf of Government of Andhra Pradesh)
ANDHRA UNIVERSITY, VISAKHAPATNAM
NOTIFICATION
Andhra Pradesh State Eligibility Test (APSET-2025) for the year 2025 will be conducted on 28th and 29th March,2026 (online mode) in accordance with G.O.Ms.No.47, Higher Education (CE) Department and Reaccreditation of UGC, New Delhi for recruitment and promotions of Lecturers/Assistant Professors in Universities and Degree Colleges as per the U.G.C updated guidelines 2023. Eligible Candidates who wish to apply for APSET-2025 may submit their application through online mode. The Registration fee of Rs.1,600/-(for General Category),1300/-(for BC/EWS categories) and Rs.900/-(for SC/ST/PWD/Third Gender categories) may be paid through payment gateway (Credit card/Debit card/Net banking). The detailed information regarding the eligibility, syllabus, test centres, related instructions, fees for late submissions and procedures for online submission of application are available on the websites. www.andhrauniversity.edu.in; apset.net.in
IMPORTANT DATES FOR ONLINE SUBMISSION
Date of Commencement of Submission of online applications: 09-01-2026
Date of Examination (Online) : 28-03-2026 & 29-03-2026
Visakhapatnam, Date: 31-12-2025 Sd/- Member Secretary, APSET

వైసీపీ నేతల దర్శనాలపై 'సోషల్' దుమారం

- సామాజిక మాధ్యమాల్లో వైరల్, టీటీడీ వివరణ

తిరుపతి, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమలలో వైసీపీ నేతలకు ఇష్టానుసారం వైకుంఠ ద్వార దర్శనాలు కల్పించారంటూ మంగళవారం సామాజిక మాధ్యమాల్లో ప్రచారం హోరెత్తింది. దీంతో అది నిజం కాదంటూ టీటీడీ వివరణ ఇచ్చింది. మంగళవారం వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని వేకువజామున పెద్దసంఖ్యలో ప్రముఖులు శ్రీవారిని దర్శించుకున్నారు. వారిలో వైసీపీకి చెందిన నేతలు కూడా పలువురు ఉన్నారు. ఈ ఫొటోలు, వీడియోలను కొందరు సోషల్ మీడియాలో పోస్టు చేశారు. వీరిలో కొందరు మాజీ ప్రజాప్రతినిధులు ఉండటంతో ఈ వ్యవహారంపై రాజకీయంగా దుమారం రేగింది. అప్రమత్తమైన టీటీడీ స్పందిస్తూ.. వైసీపీ నేతలుగా ఎవరికీ దర్శనాలు కల్పించలేదని పేర్కొంది. ఆ విధంగా జరుగుతున్న ప్రచారాన్ని ఖండించింది. కేవలం ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు.. నిబంధనల ప్రకారమే ఒక్కొక్కరి లేఖపై ఆరుగురికి దర్శనాలు కల్పించామని వివరణ ఇచ్చింది. ఎమ్మెల్సీ తలశిల రఘురామ్ లేఖపై దేవినేని అవినాశ్‌కు దర్శనం కల్పించగా, మరో ఎమ్మెల్సీ వరదు కళ్యాణి లేఖపై మాజీ మంత్రి రోజాకు దర్శనం కల్పించామని తెలిపింది. వైసీపీ నేతలకు నిబంధనలకు విరుద్ధంగా దర్శనాలు అని సోషల్ మీడియాలో వస్తున్న వార్తలు వాస్తవం కాదని పేర్కొంది.

సవరణ రాష్ట్ర అడ్వొకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ సోమవారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. దీనికి సంబంధించి మంగళవారం 'ఆంధ్రజ్యోతి' ప్రధాన సంచికలో ప్రచురితమైన వార్తలో డి.శ్రీనివాస్ ఏపీ మాజీ అడ్వొకేట్ జనరల్ అని పొరపాటుగా ప్రచురితమైంది. ఆయన అడ్వొకేట్ జనరల్‌గా కొనసాగుతున్నారు.



పోస్టర్ ఆవిష్కరించిన సినీ దర్శకుడు అనిల్ రావిపూడి తదితరులు

ఫిబ్రవరి 5 నుంచి 'విజ్ఞాన్ మహోత్సవం'

- పోస్టర్స్ ఆవిష్కరించిన సినీ దర్శకుడు అనిల్ రావిపూడి

గుంటూరు (విద్య), డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఫిబ్రవరి 5 నుంచి 7వ తేదీ వరకు జాతీయస్థాయిలో విజ్ఞాన్ మహోత్సవం నిర్వహిస్తున్నట్టు వీసీ ఆచార్య పి.నాగభూషణ్ వెల్లడించారు. ఈ మేరకు సినీ దర్శకుడు అనిల్ రావిపూడి తదితరులు యూనివర్సిటీలో మంగళవారం పోస్టర్స్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అనిల్ రావిపూడి మాట్లాడుతూ.. విజ్ఞాన్స్ కాలేజీలో నిర్వహించిన మహోత్సవ్‌లో 'చలో తిరుపతి' స్కిట్‌తో తన సినీ ప్రయాణం ప్రారంభమైందని గుర్తు చేసుకున్నారు. విజ్ఞాన్ మహోత్సవ్‌లో పాల్గొనేందుకు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి సుమారు 50 వేల మంది విద్యార్థులు తరలివచ్చే అవకాశం ఉందని వర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ నాగభూషణ్ తెలిపారు. విజేతలకు రూ.15 లక్షలకు పైగా నగదు బహుమతులు అందజేస్తామని పేర్కొన్నారు. మొత్తం 80కు పైగా ఈవెంట్లు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు తదితరులు పాల్గొన్నారు.



ఐసీటీ అకాడమీ నుంచి ఎడ్యుకేషన్ చేంజ్ మేకర్ అవార్డు అందుకుంటున్న సతీష్‌రెడ్డి

ఆదిత్య ప్రో చాన్సలర్ సతీశ్ రెడ్డికి ఎడ్యుకేషన్ చేంజ్ మేకర్ అవార్డు

గండేపల్లి, డిసెంబరు 30(ఆంధ్రజ్యోతి): ఆదిత్య యూనివర్సిటీ ప్రో చాన్సలర్ డాక్టర్ నల్లమిల్లి సతీశ్ రెడ్డి ఐసీటీ అకాడమీ నుంచి ప్రతిష్ఠాత్మకమైన ఎడ్యుకేషన్ చేంజ్ మేకర్ అవార్డు అందుకున్నారు. భారత ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఐసీటీ అకాడమీ సంస్థ 71వ బ్రిడ్జ్ కాన్ఫరెన్స్ మంగళవారం విజయవాడలో నిర్వహించింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయనకు అవార్డును ప్రదానం చేసింది. అవార్డు అందుకున్న డాక్టర్ సతీశ్ రెడ్డికి ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్, ఆదిత్య యూనివర్సిటీ చాన్సలర్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ సతీశ్ రెడ్డి మాట్లాడుతూ ఉన్నత విద్యలో అసాధారణ నాయకత్వాన్ని, విద్యా నైపుణ్యాన్ని ముందుకు తీసుకెళ్లడంలో ఆదిత్య యూనివర్సిటీ అనుసరిస్తున్న ప్రభావవంతమైన ప్రయత్నాలను అభినందిస్తూ ఐసీటీ అకాడమీ బోర్డు ఈ ప్రతిష్ఠాత్మక గుర్తింపు ప్రదానం చేసిందని తెలిపారు.

AN INVESTOR EDUCATION AND AWARENESS INITIATIVE
Do join us to learn more about Mutual Funds.
Date and Venue:
Friday, 2nd January 2026; 6:00 p.m. onwards.
at Hotel Sindoori,4/7, Brodipeta, Guntur - 522 002, Andhra Pradesh.
For registration, please contact: Sadananda Reddy, Mobile : 94929 16783.
Registration is compulsory. The registration time will be from 9:30 a.m. to 5:00 p.m.
No walk-ins will be allowed.
HDFC MUTUAL FUND
BHAROSA APNO KA
An Investor Education and Awareness Initiative
Visit https://www.hdfcfund.com/information/key-know-how to know more about the process to complete a one-time Know Your Customer (KYC) requirement to invest in Mutual Funds. Investors should only deal with registered Mutual Funds, details of which can be verified on the SEBI website (www.sebi.gov.in/intermediaries.html). For any queries, complaints & grievance redressal, investors may reach out to the AMCs and / or Investor Relations Officers. Additionally, investors may also lodge complaints directly with the AMCs. If they are not satisfied with the resolutions given by AMCs, they may raise complaint through the SCORES portal on https://scores.sebi.gov.in. SCORES portal facilitates investors to lodge complaint online with SEBI and subsequently view its status. In case the investor is not satisfied with the resolution of the complaints raised directly with the AMCs or through the SCORES portal, they may file any complaint on the Smart ODR on https://smartodr.in/login.
Mutual Fund investments are subject to market risks, read all scheme related documents carefully.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) వారి కార్యాలయం,
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం
Ref:B1/144/2025 ఫారమ్ - సి Dt.30.12.2025
(10 ఎ మినహాయింపు ఇచ్చినప్పుడు చట్టంలోని 11వ విభాగం క్రింద 6/12 నియమం చూడండి)
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రెవిన్యూ (ఎల్.ఎ) శాఖ
ఆర్.ఒ.సి.నెం.155/2025ఎ తేది.20.12.2025
క్రింద చూపిన విధముగా, ప్రజాప్రయోజనం అంటే పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మాణం వలన పోలవరం మండలం కోండ్రుకోట, మాధాపురం, కొత్తమామిడి గొంది, తల్లవరం, గాజులగొంది మరియు వాడపల్లి గ్రామములు ముంపునకు గురి అగుచున్నందున నిర్వాసితులకు శ్మశానవాటిక నిర్మాణం నిమిత్తం ఏలూరు జిల్లా, ఎల్.ఎన్.డి పేట గ్రామం పోలవరం మండలంలోని ఎ.4.00 సెంట్లు భూమి అవసరమని స్పెషల్ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు భావిస్తున్నారు.
షెడ్యూలు
జిల్లా : ఏలూరు | మండలం : పోలవరం | గ్రామం : ఎల్.ఎన్.డి.పేట

వరుస సంఖ్య	సర్వే నెం	వివరణ	మొత్తం విస్తీర్ణం	భూసేకరణ క్రింద విస్తీర్ణం	సంబంధించిన ఆసామి పేరు మరియు చిరునామా	సరిహద్దులు: ఉత్తరం	దక్షిణం	తూర్పు	పడమర	చెట్లు మరియు కట్టడములు వివరములు
1	2	3	4	5	6	7				8
1	702/5	స.పుంజ	2.00	2.00	గంగు రామలక్ష్మి భర్త అనిల్‌కుమార్	రి.స.నెం. 702/2	రి.స.నెం. 613	రి.స.నెం. 702/6	రి.స.నెం. 702/4	---
	702/6	స.పుంజ	2.00	2.00		రి.స.నెం. 613	రి.స.నెం. 613	రి.స.నెం. 625	రి.స.నెం. 702/5	---
మొత్తం				4.00						

ఏదైనా పని రోజున పని గంటల (సమయంలో) స్పెషల్ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారి కార్యాలయంలో భూమి యొక్క ప్లాన్‌ను పరిశీలించవచ్చు. స్పెషల్ డిప్యూటీ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, ఆర్.ఎమ్.సి యూనిట్-1, కొవ్వూరు మరియు వారి సిబ్బందికి భూమిలోకి ప్రవేశించి, సర్వే చేయడానికి ఏదైనా భూమి మట్టాలను తీసుకోవడానికి, భూమి క్రింది పొరను త్రవ్వడానికి లేదా తొలగించడానికి మరియు వారి పనిని సరిగ్గా అమలు చేయడానికి అవసరమైన ఇతర చర్యలు చేయడానికి స్పెషల్ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం అధికారాన్ని ఇవ్వడమైనది.
స్పెషల్ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం యొక్క ముందస్తు అనుమతి లేకుండా ఈ ప్రకటన ప్రచురించిన తేది నుండి ఏ వ్యక్తి లావాదేవీలు చేయకూడదు లేదా భూమి యొక్క లావాదేవీకి అంటే అమ్మకం / కొనుగోలు వంటి వాటికి కారణం కాకూడదు లేదా అటువంటి భూమిపై ఏ విధమైన రుణభారములను సృష్టించరాదు.
సేకరణకు ఏవైనా అభ్యంతరాలు ఉంటే, మరియు నష్టపరిహారం సంప్రదింపుల ద్వారా పరిష్కారం కోసం ఆసక్తి ఉన్న / ప్రభావిత వ్యక్తులందరి క్లైములను, ఈ ప్రకటనను ప్రచురించిన తేది నుండి 15 (పదిహేను రోజులు) లోపు భూమిపై లోపల ప్రయోజనం ఉన్న వ్యక్తి దాఖలు చేయవచ్చును.
ప్రదేశం : కొవ్వూరు
తేది : 30-12-2025
కె. సతీష్
స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూ.సే), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, ఆర్.ఎం.సి.యూనిట్ -I, కొవ్వూరు
సం/- యస్. సరళావందనం
భూసేకరణాధికారి మరియు స్పెషల్ కలెక్టరు(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు,రాజమహేంద్రవరం

మద్దతు ధరకు పప్పుధాన్యాల కొనుగోలు

- కేంద్రం ఆమోదంతో రంగంలోకి మార్క్‌ఫెడ్
- 2 నుంచి కందుల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం
- రైతులు రైతు సేవా కేంద్రంలో తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అధికారుల సూచన

అమరావతి, డిసెంబరు 30(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో పప్పుధాన్యాల కొనుగోలుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. మార్క్‌ఫెడ్‌తో పాటు నాఫెడ్ లేదా జాతీయ సహకార వినియోగదారుల సమాఖ్య నేరుగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడానికి కేంద్రం అనుమతించింది. ఈ నేపథ్యంలో జనవరి 2 నుంచి కందుల కొనుగోళ్లు ప్రారంభించాలని మార్క్‌ఫెడ్ అధికారులను ప్రభుత్వం ఆదేశించింది. రాష్ట్రంలో ఖరీఫ్-2025లో ధరల మద్దతు పథకం కింద 1,16,690 టన్నుల కందులు, 28,440 టన్నుల మినుములు, 903 టన్నుల పెసలు సేకరించాలని కేంద్రం నిర్ణయించింది. ఈ ఏడాది ఖరీఫ్‌లో నిర్ణయించిన కనీస మద్దతు ధర ప్రకారం కందులు క్వింటా రూ.8 వేలు, మినుములు రూ.7,800, పెసలు రూ.8,768 చొప్పున రైతుల నుంచి కొనుగోలు చేయనుంది. మినుము ఉత్పత్తిలో 62%, కందిలో 32%, పెసలులో 23% ధరల మద్దతు పథకం కింద సేకరించాలని కేంద్రం నిర్ణయించింది. ఖరీఫ్‌లో రాష్ట్రంలో 4.11 లక్షల హెక్టార్లలో కంది సాగు చేయగా, ఇందులో ఎక్కువ భాగం అనంతపురం, ప్రకాశం, కర్నూలు, నంద్యాల, పల్నాడు జిల్లాల్లో సాగైంది. మినుము రూ.7,700, పెసలు రూ.7,500 మాత్రమే పలికింది. కంది పంట ఇప్పుడిప్పుడే కోతకు వస్తోంది. ప్రస్తుతం మార్కెట్‌లో కందులు క్వింటా రూ.6,800 నుంచి రూ.7,300 మధ్య ధర పలుకుతోంది. కాగా, కేంద్రం నిర్ణయించిన మద్దతు ధరకు మార్క్‌ఫెడ్ కందులు కొనుగోలు చేయనున్నట్లు వ్యవసాయశాఖ డైరెక్టర్ మనజీర్ జిలానీ తెలిపారు. కంది రైతులు రైతు సేవా కేంద్రంలో తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని కోరారు. ఇప్పటికే 7,175 మంది నమోదు చేయించుకున్నారని చెప్పారు.





ఉత్తర ద్వారం వద్ద శ్రీవారు, అమ్మవార్లను దర్శించుకుంటున్న జస్టిస్ కృష్ణమోహన్, జస్టిస్ గోపాలకృష్ణారావు

చిన వెంకన్న సేవలో హైకోర్టు న్యాయమూర్తులు

ద్వారకాతిరుమల, డిసెంబరు 30(ఆంధ్రజ్యోతి):ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామిని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బి.కృష్ణమోహన్, జస్టిస్ వి.గోపాలకృష్ణారావు మంగళవారం దర్శించుకున్నారు. వీరికి ఆలయ ఈవో ఎన్వీ సత్యన్నారాయణమూర్తి, అర్చకులు ఘనస్వాగతం పలికారు. ఆలయ ఆవరణలో ప్రదక్షిణల అనంతరం న్యాయమూర్తులు ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు. గర్భాలయంలో కొలువైన స్వామి, అమ్మవార్లను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

SPORTS AUTHORITY OF ANDHRA PRADESH
IGMC STADIUM, LABBIPET, BANDAR ROAD, VIJAYAWADA
Tenders are hereby invited from reputed and experienced companies for the following tenders.

S. No.	Tender ID	Name of the Work	Estimate Contract Value (in Rs.)
1	880498	Completion of incomplete Indoor Stadium at Gummalakshmipuram (V&M), Parvathipuram Manyam District (Part-1)	31,36,372/-
2	881830	-DO- (Part-2)	31,13,077/-
3	881831	-DO-(Part-3)	31,17,601/-
4	881832	-DO-(Part-4)	31,13,175/-
5	881834	-DO-(Part-5)	29,21,123/-
6	881836	-DO-(Part-6)	31,17,278/-
7	881838	Completion of incomplete Indoor Stadium & Providing of 400 mtrs Athletic Track at Gummalakshmipuram (V&M), Parvathipuram Manyam District (Part-7)	31,17,750/-
8	881839	-DO-(Part-8)	15,91,138/-

Bid Starting Date 31.12.2025, Bid End Date: 09.01.2026. Tender documents are available on e-procurement platform tender.apeprocurement.gov.in. Tenders will be opened in the presence of company representatives who attend the evaluation. For further details contact: 8501074922.
Sd/- Vice Chairman and Managing Director
DIPR R.O.No.4714PP/CL/ADVT/1/1/2021-22, Dt.30.12.2025

Government of Andhra Pradesh
Swachha Bharat Mission (Urban)
MA & UD Department
Swachha Andhra Corporation
e-Procurement Tender Notice

S.No.	NIT No.	Name of Work
1.	NIT No.50 & 54 to 57/SAC/SBM(U)/CE/SWM/2025-26, Dt.30.12.2025	Establishment of processing facilities for Wet & Dry garbage waste in various municipalities under Package 02 & 06 to 09 in Andhra Pradesh. (5 works) (2nd call)
2.	NIT No.66 to 70/SAC/SBM (U)/CE/UWM/ NSTPs/ 2025-26, Dt.31.12.2025	Investigation, Survey, Design and Construction Nature based Sewage Treatment Plants (NSTPs) in (5 Works) under Package-I to V with Cumulative Capacity of 14.50 MLD in various ULBs in the State of Andhra Pradesh based on Modern Technology with three months trial run Post Completion Operation & Maintenance of entire Sewage Treatment Plant for 05 (five) years including 02 (two) years Defect Liability Period - EPC Tender.

S.No.01 bid can be downloaded on "ap e-procurement" portal from 30.12.2025 at 5.00 PM and due date submission of Bid 08.01.2026 is on upto 05.00 PM. Bid opening on 08.01.2026 at 05:30 PM.
S.No.02 bid can be downloaded on "ap e-procurement" portal from 31.12.2025 05.00 PM and due date submission of Bid is on 20.01.2026 upto 5.00 PM. Bid opening on 20.01.2026 at 05:30PM. Please refer to www.apeprocurement.gov.in for details.
Sd/- Managing Director, SAC, Vijayawada
DIPR R.O.No.4715PP/CL/ADVT/1/1/2021-22, Dt.30.12.2025

ఆంధ్రజ్యోతి
▲ తమసోమా జ్యోతిర్గమయ

'నేను భారతీయుడినే'

ఈశాన్య రాష్ట్రం త్రిపురకు చెందిన విద్యార్థి ఏంజెల్ చక్మాని విద్వేష పూరిత వ్యాఖ్యలతో వేధించి, దారుణంగా కొట్టించిన ఘటన అత్యంత విషాదకరమైనది. ఉత్తరాఖండ్ రాజధాని డెహ్రాడూన్‌లో ఎంబీఏ ఆఖరి సంవత్సరంలో ఉన్న ఈ పాతికేళ్ల యువకుడిని చైనీస్, చింకీ, మోమో అంటూ కొందరు స్థానికులు అవహేళన చేస్తూ మనసు గాయపరచడమే కాక, అవమానాన్ని ప్రశ్నించినందుకు, తాను భారతీయుడినేనని అన్నందుకూ ఈ యువకుడు ఏకంగా ప్రాణాలే పోగొట్టుకోవలసి వచ్చింది. మూకదాడిలో మెడవిరిగిపోయి, వెన్నెముక పూర్తిగా దెబ్బతిని, శరీరంలోని పలుచోట్ల తీవ్రమైన గాయాలతో పది హేడురోజుల పాటు ఆస్పత్రిలో మృత్యువుతో పోరాడి కన్నుమూశాడు అతడు. మిగతాదేశం తమను అనుమానంగా, అవమానంగా చూస్తున్న దన్న ఈశాన్యవాసుల వాదనకు ఊతాన్నిచ్చే, వేదనను మరింత పెంచే దారుణఘటన ఇది.

అంతటి కష్టంలోనూ ఈ యువకుడి తండ్రి బాధ్యతగా మాట్లాడారు. ఒక బీఎస్ఎఫ్ జవానుగా శత్రువులు దేశంలోకి చొరబడకుండా సరి హద్దులను కాశాను కానీ, లోపలివారినుంచి కుమారుడిని రక్షించుకోలేక పోయానని బాధపడ్డారు. తన పిల్లలు ఇద్దరినీ చైనీస్ మోమో అంటూ కొందరు అదేపనిగా వేధిస్తున్నా, మిగతా విద్యార్థులు అభ్యంతరం చెప్పకపోవడం, అడ్డుపడకపోవడం మీద కూడా ఈ తండ్రి ఆవేదన చెందు తున్నారు. చదువు, ఉద్యోగాలకోసం ఈశాన్య రాష్ట్రాల నుంచి వివిధ నగరాలకు తరలివస్తున్నవారిని అవమా నించవద్దని, మనమంతా భారతీయులమని హితవుచెప్పారు. ఇంతటి ఘోరమైన ఘటన వెనుక ఏ విద్వేషమైన వికృతులూ లేవంటూ దబాయించి, చక్మా విద్యార్థుల సంఘం రంగంలోకి దిగితే కానీ, ఎఫ్ఐఆర్ నమోదుకు ఉత్తరాఖండ్ పోలీసులు సిద్ధపడకపోవడం ఆశ్చర్యం కలిగిస్తుంది. దాడి జరిగిన వెంటనే స్పందించని వివిధ పార్టీల నాయకులంతా కుర్రవాడి మరణం తరువాత, ఈశాన్యమంతా మండిపడుతూంటే మాట మాత్రంగా బాధ వెలిబుచ్చుతున్నారు. ఉత్తరాఖండ్ పాలకుడు పుష్కర్ సింగ్ ధామీ ఏంజెల్ చక్మా కుటుంబాన్ని టెలిఫోన్‌లో పరామర్శిస్తున్న వీడియోను మాధ్యమాల్లో ప్రచారంలో పెట్టి, పరామర్శను ఒక ప్రజాకర్షణ కార్యక్రమంగా మార్చేశారు.

కొందరు ఉన్మాదుల చేతిలో విపరీతంగా దెబ్బలుతింటూ, నేను భారతీయుడినే, నన్ను నమ్మండి అంటూ ఈ ఏంజెల్ ప్రాణాలు విడిచాడు. విద్వేషం అన్నది రాత్రికిరాత్రే మొదలుకాదు, దానిని కొన్నేళ్ళుగా ఈ దేశయువతకు నూరిపోస్తున్న ఫలితమే ఇటువంటి ఘటనలని కాంగ్రెస్ నాయకుడు రాహుల్‌గాంధీ వ్యాఖ్యా నించినందుకు, ఆయన దీనిని రాజకీయం చేస్తున్నారన్న అధికారపక్షం అంటోంది. అన్ని ఘటనల వెనుక నాయకుల ప్రమేయం ఉండక పోవచ్చును కానీ, తమ ప్రయోజనాలకోసం పలురకాల విద్వేషాలను పాలకులే ప్రోత్సహిస్తున్నప్పుడు, ఉన్మాదులకు అది ఊతంగా ఉపకరి స్తుంది. హింసకు పాల్పడేవారికి పోలీసులన్నా, చట్టాలన్నా భయం లేకుండా పోతోంది. తామూ ఎవరినైనా వేధించవచ్చు, దాడిచేయవచ్చు, ప్రశ్నిస్తే హత్యచేయవచ్చునన్న నమ్మకం ఏర్పడుతుంది. కులం, మతం, జాతి, ప్రాంతం ఇత్యాదివి ఆధారంగా ఎదుటివారిని చంపేయవచ్చు, వారి ఆస్తులు తగలబెట్టవచ్చునన్న నమ్మకం చుట్టూవాతావరణం, వ్యవస్థల పనితీరునుంచే వస్తుంది. ఒకవేళ తప్పిజారి జైలుకు పోవలసి వచ్చినా వెనక్కు వచ్చేస్తామన్న నమ్మకం వారిని మరింత ముందుకు నడిపిస్తుంది. ఉన్మాదులకు వీరతిలకాలు దిద్ది, ఊరేగించే, ఆరాధించే ఆచారం కొనసాగుతున్నప్పుడు, వారు సోషల్ మీడియాలో హీరోలుగా చెలామణీ అవుతూ, ఆ మాటలు, చర్యలు, చేష్టలు ఇతరులకు స్ఫూర్తిని స్తున్నప్పుడు విరుగుడు కష్టం. సామూహిక అత్యాచారాలకు పాల్పడిన వారికీ ఘనసన్మానాలు, భారీ ర్యాలీలు జరుగుతున్న దేశంలో మూక దాడులకు పాల్పడినవారు మాత్రం ఎందుకు భయపడతారు? బంగ్లా దేశీయులన్న ఆరోపణతో మరో మతానికి చెందినవారిని కొట్టిచంపేసిన ఘటనలు ఇటీవలే రెండు జరిగాయి. చైనావాడు అన్న ఆరోపణతో ఉజ్వలభవిష్యత్తు ఉన్న ఒక భారతీయ యువకుడు ఇప్పుడు ఒక మూక దాడికి బలైపోయాడు. విచక్షణలన్నీ అంతరించిపోయి, వివక్షలు గడ్డ కడుతున్న ఈ పాడుకాలం త్వరితంగా గతించిపోవాలని కోరుకుందాం. విషాలు, విద్వేషాలతో కలుషితమైన ఈ వాతావరణానికి వేగంగా విరుగుడు వేయాల్సిందే.

---

17 ఏళ్ళ ప్రవాసం తరువాత స్వదేశంలో అడుగుపెట్టిన తారిక్ తన తొలి ప్రసంగంలో 'బంగ్లాదేశ్– ముస్లింలు, హిందువులు, క్రైస్తవులు, బౌద్ధులు అందరిదీ' అని ప్రకటించారు. తద్వారా ప్రపంచ ప్రజల దృష్టినే కాకుండా భారత ప్రభుత్వ విధానకర్తలనూ ఆకర్షించారు. తల్లి ఖలీదా అనుసరించిన విధానాలకు భిన్నమైన వైఖరితో తారిక్ భారత్‌కు స్నేహ హస్తం అందిస్తారా లేదా అనేది నూతన సంవత్సరంలో తెలుస్తుంది.

తల్లి బాటను తారిక్ విడనాడుతారా?

బంగ్లాదేశ్ ఒకప్పుడు భారత్‌లో అంతర్భాగం; ఆ తరువాత ఒక పొరుగుదేశంలో అర్ధ భాగం; ఇప్పుడు స్వతంత్ర, సార్వభౌమిక పొరుగు దేశం. ఉభయ దేశాల మధ్య భాషా సంస్కృతుల సాన్నిహిత్యం ఉన్నది. అంతకుమించి నదీజలాల వివాదాలూ ఉన్నాయి. ఈ కారణాన బంగ్లాదేశ్ వర్తమాన రాజకీయ పరిణామాలను భారత ప్రభుత్వమూ, భారత ప్రజలూ నిశితంగా గమనిస్తున్నారు. ఇది జెన్–జీ కాలం కదా. ఇతర పొరుగు దేశాలైన నేపాల్, శ్రీలంకలో కంటే బంగ్లాలోని యువతరం క్రియాశీలకంగా తమ దేశ భవిష్యత్తు కోసం మహోగ్రంగా ఉద్యమిస్తోంది. ఈ సంక్లిష్ట ఉద్రిక్త పరిస్థితులలో బంగ్లాదేశ్ కీలక జాతీయ నాయకురాలు, బీఎన్పీ అధినేత, మాజీ ప్రధాని ఖలీదా జియా కన్నుమూశారు.

భారత్ సహాయంతో ఆవిర్భవించిన దేశం బంగ్లాదేశ్. అయితే జాతి ఆత్మగౌరవం పేర ఆ దేశంలో భారత విద్వేష రాజకీయాలు రగుల్కొన్నాయి. ఇలా భారత్‌పై వ్యతిరేకతను పెంపొందించడంలో– మంగళవారం అనారోగ్యంతో మరణించిన ఖలీదా అగ్రగణ్య పాత్ర వహించారు. 1970, 80 దశకాలలో బంగ్లాదేశ్‌ను పాలించిన ఆమె భర్త జనరల్ జియా ఉర్ రహ్మాన్ నదీ జలాల పంపకంలో భారత్ తమకు అన్యాయం చేస్తున్నదని 1976లో ఇస్లామిక్ దేశాలకు ఫిర్యాదు చేశారు. ఆ తరువాత అదే విషయాన్ని ఐక్యరాజ్య సమితి దృష్టికి తీసుకువెళ్లారు.

గల్ఫ్ లేఖ

1993లో బంగ్లా ప్రధానమంత్రిగా ఉన్న ఖలీదా కూడా భారత్‌కు వ్యతిరేకంగా ఐక్యరాజ్యసమితిలో ఫిర్యాదు చేశారు. భర్త జియా వలే ఆమె కూడా బంగ్లా ఆత్మగౌరవం పేర భారత వ్యతిరేక పంథాను అవలంబించారు. తద్వారా దేశ ప్రజలలో తనకంటూ ఒక స్థానాన్ని సంపాదించుకున్నారు. భారత వ్యతిరేక వైఖరే తమ విధానంగా ఉన్న జమాతే ఇస్లామీ, ఇతర రాజకీయ శక్తుల అండదండలతో పాకిస్థాన్‌కు అనుకూలంగా వ్యవహరించి, భారత ప్రయోజనాలకు విఘాతం కలిగించారనే అప్రతిష్ఠను ఖలీదా మూటగట్టు కున్నారు. తన ప్రత్యర్థి షేక్ హసీనా వలే బంగ్లాదేశ్ ఆర్థిక వ్యవస్థను సర్వతోముఖంగా అభివృద్ధిపరిచేందుకు ఖలీదా తగు శ్రద్ధ చూపలేదు. బంగ్లాదేశ్ సార్వభౌమిక హక్కులకు భారతదేశం భంగం కలిగిస్తోందనే, అగౌరవపరుస్తోందనే వాదనను ఆమె చాలా బలీయంగా ప్రజలలోకి తీసుకువెళ్లారు. తద్వారా బంగ్లాదేశ్ రాజకీయాలలో తన స్థానాన్ని సుస్థిర పరచుకున్నారు. పాకిస్థాన్‌ను లక్ష్యంగా చేసుకుని నరేంద్ర మోదీ లబ్ధి పొందిన దాని కంటే పదింతలు ఎక్కువగా ఖలీదా తన భారత్ వ్యతిరేక విధానాలతో ప్రయోజనం పొందారు. భారత్‌కు దౌత్యపరంగా ఇబ్బందులు సృష్టించడంలో ఆమె సఫలమయ్యారు.



బంగ్లాదేశ్ ఆర్థిక, సామాజిక జీవన స్రవంతిలో గల్ఫ్ దేశాలకు ఆ దేశ ప్రజల వలసలు ముఖ్యభూమిక వహిస్తున్నాయి. ఒక్క సౌదీ అరేబియా లోనే 30 లక్షల మంది బంగ్లాదేశీ ప్రవాసులు ఉన్నారంటే అతిశయోక్తి కాదు. ఈ శతాబ్ది మొదటి దశకంలో గల్ఫ్ దేశాలు కొన్ని కారణాల వల్ల బంగ్లాదేశ్‌కు వీసాల జారీపై ఆంక్షలు విధించాయి. ఉపాధి అవకాశాలు సన్నగిల్లి, దేశంలో ఖలీదాపై వ్యతిరేకత పెరిగిపోయింది. ఆమె కుమారుడు తారిక్‌తో పాటు బీఎన్పీకి చెందిన అనేకమంది నాయకులకు గల్ఫ్ దేశాలలో ఉన్న ఆర్థిక లావాదేవీలు వెలుగులోకి రావడంతో ఖలీదాకు మరింత నష్టం సంభవించింది. ఆ పరిస్థితులలో అధికారం చేపట్టిన హసీనా– గల్ఫ్ దేశాలతో స్నేహ సంబంధాలు పెంపొందించుకోవడానికి ప్రాధాన్యమిచ్చారు. గల్ఫ్‌తో సైనికంగా కలిసి పనిచేయడానికి సైతం ఆమె సాహసోపేతంగా ముందుకు వచ్చారు. తద్వారా ఆ దేశాలతో బంగ్లాదేశ్ సంబంధాలను పునరుద్ధరించారు. అలా ఇంటా బయటా హసీనా తన రాజకీయ ప్రాబల్యాన్ని పెంపొందించుకున్నారు. అయితే ఆమె నేతృత్వంలోని అవామీ లీగ్ పార్టీ నాయకుల అవినీతి విపరీతంగా పెరిగిపోయింది. దీనికి తోడు హసీనా తీసుకున్న భారత్ అనుకూల నిర్ణయాలు బంగ్లాదేశ్ ప్రజలలో అసంతృప్తికి దారితీశాయి. బంగ్లా ఆత్మాభిమానాన్ని హసీనా తాకట్టుపెడుతున్నారని ఆమె ప్రత్యర్థులు ప్రచారం చేశారు. నమ్మిన ప్రజలు ఆగ్రహోదగ్రులు అయ్యారు.

ప్రధాన రాజకీయ పక్షాలపై విసుగెత్తిన బంగ్లా యువత వీధులలోకి వెల్లువెత్తింది. అరాచక చర్యలతో ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది. హసీనా భారత్‌లో ఆశ్రయం పొందడం అనివార్యమయింది. ఇంటా బయటా గౌరవప్రదమైన మేధావిగా గుర్తింపు పొందిన, నోబెల్ పురస్కార గ్రహీత మొహమ్మద్ యూనస్ నేతృత్వంలో ఏర్పడ్డ తాత్కాలిక ప్రభుత్వం ఖలీదా కంటే ఎక్కువగా భారత్‌కు నష్టం చేసింది. అనతికాలంలో భారత వ్యతిరేకతను విపరీతంగా పెంచి పోషించింది. ఢాకా వ్యూహాత్మకంగా భారత్ ప్రయోజనాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తుండడంతో న్యూఢిల్లీయే కాదు, భారత ప్రజలూ ఆందోళన చెందుతున్నారు.

బంగ్లాదేశ్ రాజకీయాలలో ఇప్పుడు షేక్ హసీనాకు, ఆమె పార్టీకి ప్రజా క్షేత్రంలో ఎలాంటి చోటూ లేకుండా పోయింది. ఈ అనివార్య పరిస్థితులలో ఖలీదా నేతృత్వంలోని బీఎన్పీకి భారత్ మద్దతు ఇవ్వవలసి వచ్చింది. వచ్చే నెలలో జరిగే బంగ్లా పార్లమెంటు ఎన్నికలలో ఖలీదా వారసుడు తారిక్ విజయం సాధిస్తారనే బలమైన అభిప్రాయం సర్వత్రా బలంగా ఉన్నది. 17 ఏళ్ళ ప్రవాసం తరువాత స్వదేశంలో అడుగుపెట్టిన తారిక్ తన తొలి ప్రసంగంలో 'బంగ్లాదేశ్– ముస్లింలు, హిందువులు, క్రైస్తవులు, బౌద్ధులు అందరిదీ' అని విస్పష్టంగా ప్రకటించడం ద్వారా ప్రపంచ ప్రజల దృష్టిని ఆకర్షించారు. అంతేకాదు, భారత ప్రభుత్వ విధానకర్తలనూ ఆకర్షించారు. శరవేగంగా మారుతున్న సమీకరణాలలో భారత్‌కు నిస్సందేహంగా ఇదొక దౌత్య విజయం. తన తల్లి అనుసరించిన విధానాలకు భిన్నమైన వైఖరితో తారిక్ భారత్‌కు స్నేహ హస్తం అందిస్తారా లేదా అనేది నూతన సంవత్సరంలో తెలుస్తుంది.

■ మొహమ్మద్ ఇర్ఫాన్
(ఆంధ్రజ్యోతి గల్ఫ్ ప్రతినిధి)

న్యాయాన్ని మేల్కొల్పిన జన చైతన్యం



■ ఎ. కృష్ణారావు

ఇండియాగేట్

కొత్త సంవత్సరం ప్రవేశిస్తున్న వేళ దేశ రాజధాని ఢిల్లీలో కనిపిస్తున్న వాతావరణం ఏమంత ఆహ్లాదకరంగా లేదు. కాలుష్యం వల్ల శ్వాసకోశ వ్యాధులు పెరుగుతాయి కానీ ఆ జబ్బులకు, కాలుష్యానికీ ప్రత్యక్ష సంబంధం లేదని ఇటీవల ముగిసిన పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో కేంద్ర పర్యావరణ శాఖ సహాయమంత్రి కీర్తివర్ధన్ సింగ్ ప్రకటించారు. మరి రోజురోజుకూ క్షీణిస్తున్న వాతావరణ కాలుష్యానికి జవాబుదారీ ఎవరు? తీవ్ర చలిగాడ్పులను సైతం లెక్కచేయకుండా జంతర్ మంతర్, ఇండియాగేట్ వద్ద ప్రజలు నిరసనలు వ్యక్తం చేయడం అంతకంతకూ పెరుగుతోంది. తొలుత– పెరిగిన స్కూలు ఫీజులపై ప్రజలు నిరసన తెలిపారు. ఆ తర్వాత, శునకాలను వీధుల నుంచి తొలగించాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును నిరసిస్తూ రోడ్లకెక్కారు. పెరిగిపోతున్న కాలుష్యంపై కూడా ఆందోళనలు తీవ్రమయ్యాయి. జీతాలు, సౌకర్యాల కోసం మునిసిపల్ కార్మికులు 33 రోజుల పాటు సమ్మె చేశారు. బంగ్లాదేశ్‌లో దీప్ చంద్రదాస్ అనే హిందూ కార్మికుడిని చిత్రవధ చేసి చంపినందుకు ఢిల్లీలోని బంగ్లాదేశ్ హై కమిషన్ వద్ద ప్రజలు పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. ఆరావళి పర్వత ప్రాంతాల నిర్వచనాన్ని– వందమీటర్ల ఎత్తుకు కుదిస్తూ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినందుకు ఢిల్లీతో సహా ఉత్తర భారతమంతటా తీవ్ర నిరసనలు వెల్లువెత్తాయి. వీటన్నిటికీ మించి 'ఉన్నావ్ అత్యాచార కేసు'లో శిక్షపడ్డ బీజేపీ నేత కుల్దీప్‌సింగ్ సెంగార్‌ను విడుదల చేసినందుకు యువతీ యువకులు పెద్ద ఎత్తున ఆందోళనలకు దిగారు. 2014 ఎన్నికలకు ముందు దేశ రాజధానిలో ఇటువంటి నిరసన వాతావరణమే కనపడేది. 2024 ఎన్నికల్లో నరేంద్రమోదీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా అదే వాతావరణం కనిపిస్తోంది!

మన దేశంలో ప్రభుత్వాలు, పోలీసు యంత్రాంగాలు, న్యాయవ్యవస్థలు పనిచేస్తున్న తీరును అధ్యయనం చేసేందుకు ఉన్నావ్ అత్యాచార కేసు తోడ్పడుతుంది. యూపీలోని ఉన్నావ్ జిల్లాలో మఖీ గ్రామానికి చెందిన ఒక యువతి 2017 జూన్‌లో తనపై అప్పటి ఎమ్మెల్యే కుల్దీప్‌సింగ్ సెంగార్, ఆయన అనుయాయులు సామూహిక అత్యాచారం చేశారని తొలుత స్థానిక పోలీసులకు, తర్వాత లక్నో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆమె ఫిర్యాదు అరణ్య రోదనే అయింది. పోలీసులు, అధికారులు, గూండాలు బెదిరిస్తున్నా వినకుండా, ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌కు ఆ అమ్మాయి ఫిర్యాదు చేసింది. సీఎం కార్యాలయం ఆ ఫిర్యాదును మళ్లీ స్థానిక అధికారులకే పంపింది. ఘటన జరిగిన ఎన్నో నెలలకు పోలీసులు ఎఫ్ఐఆర్ దాఖలు చేసినా, అందులో ఎమ్మెల్యే పేరు చేర్చలేదు. బాధితురాలి తండ్రిని పోలీసులు కస్టడీలో కొట్టి చంపారు. బాధితురాలు కోర్టుకు వెళుతుండగా ఆమె ప్రయాణిస్తున్న కారును ఒక ట్రక్కు ఢీ కొట్టింది. ఘటనలో బాధితురాలు ప్రాణాలతో బయటపడగా, ఆమె పిన్ని మరణించారు. క్రింది కోర్టులో, హై కోర్టులో, సుప్రీంకోర్టులో ఆ యువతి న్యాయపోరాటం చేసింది. ముఖ్యమంత్రి కార్యాలయం ముందు ఆత్మాహుతికి ప్రయత్నించింది. ప్రజల ఆందోళన ఫలితంగా ఈ కేసును సీబీఐకి నివేదించడం అనివార్యమయింది. సుప్రీంకోర్టు ఈ కేసును యూపీ నుంచి తప్పించి ఢిల్లీకి మార్చిన తర్వాతే కేసు ముందుకు కదిలింది. కుల్దీప్‌సింగ్‌కు శిక్షపడింది. జైలులో మగ్గుతున్న కుల్దీప్‌సింగ్‌ను ఆ తర్వాత కూడా ఏదోరకంగా బయటకు తెచ్చేందుకు ప్రయత్నాలు జరిగాయి. ఢిల్లీ హై కోర్టులో ఆయన తరఫున సీనియర్ న్యాయవాదులతో సహా 20 మంది న్యాయవాదులు రంగంలోకి దిగారు. ఎమ్మెల్యే Public Servent కాదని, అందువల్ల ఆయనకు పోక్సో చట్టం వర్తించదనే కారణంతో కుల్దీప్‌సింగ్‌కు ఢిల్లీ ఉన్నత న్యాయస్థానం గతవారం బెయిల్ ఇచ్చింది.

దేశ రాజకీయాల్లో కుల్దీప్‌సింగ్ సెంగార్ లాంటి వారే అధికంగా ఆధిపత్యం చెలాయిస్తున్నారు. గ్రామప్రధాన్ నుంచి ఎదుగుతూ ఆరుసార్లకు పైగా ఎమ్మెల్యే అయిన సెంగార్‌కు సిద్ధాంతాలు అంటూ ఏమీ లేవు. తొలుత యువజన కాంగ్రెస్‌లో ఉన్నాడు. పార్టీ ఏఐసీసీ సభ్యత్వం ఇవ్వలేదన్న కోపంతో బీఎస్పీలో చేరాడు. తర్వాత ఎస్పీకి మారాడు. చివరకు బీజేపీ ఆయనను అక్కున చేర్చుకుని టికెట్ ఇచ్చింది. ఉన్నావ్‌లో మైనింగ్ మాఫియాతో పాటు అనేక అక్రమాలకు పాల్పడే సెంగార్, ఆయన బంధువులు, అనుయాయులను కాదనే ధైర్యం ఏ పార్టీకీ లేదు. ఉన్నావ్ లోక్‌సభ నుంచి ఎవరు గెలవాలన్నా సెంగార్ మద్దతు తప్పనిసరి మరి.

"నా కుటుంబాన్ని మొత్తం తుడిచిపెట్టే ప్రయత్నం చేస్తున్నారు.. మాకు సుప్రీంకోర్టు ఇచ్చిన భద్రతను తొలగించారు. మళ్లీ మేము వీధుల్లోకి న్యాయం కోసం రావాల్సి వచ్చింది" అని హై కోర్టు తీర్పు తర్వాత బాధితురాలి తల్లి మీడియాకు రోదిస్తూ చెప్పారు. ఆమెను, ఆమె కుమార్తెను నిరసనకారులతో పాటు పోలీసులు అక్కడి నుంచి వెళ్లగొట్టారు. బాధితురాలు ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఆయన తల్లి సోనియాగాంధీకి మొరపెట్టుకున్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్రమోదీ, హోంమంత్రి అమిత్ షాను కలుసుకునే ప్రయత్నం చేశారు. దేశ రాజధానిలో మహిళా, విద్యార్థి సంఘాలు ఆందోళనకు దిగాయి. దీనితో కేంద్ర ప్రభుత్వ పెద్దలు ఏమి ఆలోచించారో కానీ– రాత్రికి రాత్రే, సెలవుల్లో ఉన్న సుప్రీంకోర్టు తలుపును సీబీఐ తట్టింది. హై కోర్టు తీర్పుపై సుప్రీంకోర్టు స్టే విధించింది.

> **పర్యావరణం విషయంలో సుప్రీంకోర్టులో వేర్వేరు తీర్పులు రావడం ఏ ప్రభావాన్ని సూచిస్తోంది? సెంగార్ విషయంలో కోర్టుకూ కోర్టుకూ మధ్య ప్రభుత్వవైఖరి ఎందుకు మారిపోయింది? ప్రజల నుంచి వేడి తగిలి ప్రభుత్వాలు ఒక్కోసారి మేల్కోవడం మంచి పరిణామమే. ఎందుకంటే ప్రభుత్వ వైఖరిని బట్టి కోర్టులు నడుస్తాయని రోజు రోజుకూ రుజువవుతోంది.**



'ఒక ఎమ్మెల్యే పబ్లిక్ సర్వెంట్ పరిధిలోకి రానందువల్ల అతడికి పోక్సో చట్టంలోని సెక్షన్ 5(సి) వర్తించదు. అతను ఇప్పటికే ఏడు సంవత్సరాల 5 నెలల పాటు జైల్లో ఉన్నాడు. మైనర్‌పై అత్యాచారానికి పాల్పడ్డందుకు కఠినమైన శిక్షలు విధించే–2019లో తెచ్చిన పోక్సో చట్టానికి సవరణ చేయకముందే, సెంగార్ ఈ నేరానికి పాల్పడినందువల్ల కొత్త చట్టం ఆయనకు వర్తించదు. అంతేకాక, ఇది ఆర్టికల్ 21 ప్రకారం ఆయన జీవించే హక్కును భంగపరుస్తుంది' అని ఢిల్లీ హైకోర్టు తీర్పునిచ్చింది. 'పోక్సో చట్టంలో లేనంత మాత్రాన ఎమ్మెల్యే పబ్లిక్ సర్వెంట్ కాకుండా పోతాడా? లైంగిక నేరాలకు పాల్పడ్డ ఒక పోలీసు కానిస్టేబుల్ లేదా పట్వారీని జీవితాంతం జైల్లో ఉంచగలిగినప్పుడు ఎమ్మెల్యేను ఎందుకు విడుదల చేయాలి?' అని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ప్రశ్నించారు. ఆసక్తికరమైన విషయం ఏమంటే ఆధిపత్యం చెలాయించగలిగిన, శక్తిమంతులైన వారు అత్యాచారానికి పాల్పడితే పోక్సో చట్టం పరిధిలోకి వస్తారని, ఒక 16 సంవత్సరాల లోపు అమ్మాయిపై అత్యాచారానికి పాల్పడ్డ సెంగార్ ఆ సమయంలో, ఆ ప్రాంతంలో అత్యంత శక్తిమంతుడైన వ్యక్తి అని సీబీఐ తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సైతం వాదించారు. పోక్సో చట్టంలో పేర్కొనకపోయినప్పటికీ విస్తృతార్థంలో సెంగార్ పబ్లిక్ సర్వెంట్ అని ఆయన వాదించారు. సెంగార్ పబ్లిక్ సర్వెంట్ అని సీబీఐకి ఇంత ఆలస్యంగా ఎందుకు గుర్తుకు వచ్చిందో అని ఆయన తరఫు న్యాయవాది సిద్ధార్థ దవే వ్యాఖ్యానించడానికి ప్రాధాన్యం లేకుండా పోలేదు.

పరిస్థితులను బట్టి కోర్టుల వైఖరి కూడా మారుతుందనడానికి సెంగార్ విషయంలో– సుప్రీంకోర్టు సెలవు రోజుల్లో కూడా జోక్యం చేసుకోవడమే నిదర్శనం. ఇదే సెలవు రోజుల్లో సుప్రీంకోర్టు ఆరావళి పర్వతాల విషయంలో కూడా తన తీర్పును తానే నిలిపివేసింది. కేవలం 100 మీటర్లు, అంతకుమించి ఎత్తు ఉన్న పర్వతాలనే ఆరావళి పర్వత శ్రేణిలో భాగమని భావించాలని కేంద్ర పర్యావరణ మంత్రిత్వశాఖ చేసిన ప్రతిపాదనను సుప్రీంకోర్టు గత నవంబర్ 20న ఆమోదించింది. దీనివల్ల రాజస్థాన్, గుజరాత్, హరియాణా, ఢిల్లీలోని ఆరావళి రాష్ట్రాల్లో పెద్ద ఎత్తున మైనింగ్ కార్యకలాపాలు జరిపేందుకు ఆస్కారం కలిగింది. ఒక్క రాజస్థాన్‌లోనే 12,081 ఆరావళి పర్వతాల్లో కేవలం 1,048 పర్వతాలే వంద మీటర్ల కంటే ఎత్తులో ఉన్నందువల్ల మిగతా పర్వతాలను మైనింగ్ కంపెనీలు తవ్వుకోవడానికి ఆస్కారం కలిగింది. శాస్త్రీయ అంచనాల తర్వాతే ఆరావళి పర్వతాల శ్రేణి ఏమిటో తేల్చాలని కోర్టు తాజా తీర్పులో చెప్పింది. లోతైన విశ్లేషణ లేకుండా మైనింగ్‌ను అనుమతిస్తే, మొత్తం పర్యావరణ సమతుల్యతే దెబ్బతింటుందని సుప్రీం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. మళ్లీ సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా రంగంలోకి దిగి పర్యావరణ మంత్రిత్వశాఖ తరఫున తన వాదనలు మార్చి, గతంలో కోర్టు తమ వాదనలను ఆమోదించడమే అపోహలకు దారితీసిందని తెలిపారు. సుప్రీం ప్రధాన న్యాయమూర్తిగా పదవీ విరమణ చేయకముందు జస్టిస్ గవాయ్ నెల రోజుల క్రితం ఇచ్చిన తీర్పును అదే కోర్టు నిలిపివేయడానికి, అదే సొలిసిటర్ జనరల్ తన వైఖరి మార్చుకోవడానికి కారణమేమిటి? మైనింగ్ కంపెనీలకు, కార్పొరేట్లకు ఈ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ప్రచారం రావడం, ఇప్పటికే కాలుష్యంతో ఊపిరాడక సతమతమవుతున్న ప్రజలు మైనింగ్ వల్ల మరింత ఉక్కిరి బిక్కిరై మృత్యు కోరల్లో చిక్కుకుంటారని ప్రజలు ఆందోళన వ్యక్తం చేయడం ఇందుకు కారణమా? విచిత్రమేమంటే రాజస్థాన్, గుజరాత్‌లో అదానీ తదితరులు నిర్మిస్తున్న సోలార్ కంపెనీల ప్రాజెక్టుల వల్ల గ్రేట్ ఇండియన్ బస్టర్డ్ అనే అరుదైన పక్షి జాతి అంతరించిపోయే ప్రమాదం ఉన్నదని ఆందోళన వ్యక్తం చేస్తూ ఇదే సుప్రీంకోర్టులో న్యాయమూర్తి జస్టిస్ పి.ఎస్.నరసింహ ఇటీవలే చరిత్రాత్మక తీర్పునిచ్చారు. పర్యావరణం విషయంలో ఒకే కోర్టులో వేర్వేరు తీర్పులు రావడం ఏ ప్రభావాన్ని సూచిస్తోంది? సెంగార్ విషయంలో ప్రభుత్వ వైఖరి కోర్టుకూ కోర్టుకూ మధ్య ఎందుకు మారిపోయింది? ఎన్నికల గెలుపుతో సంబంధం లేకుండా ఒక్కోసారి ప్రభుత్వాలకు ప్రజల నుంచి వేడి తగిలి మేల్కోవడం మంచి పరిణామమే. ఎందుకంటే ప్రభుత్వ వైఖరిని బట్టి కోర్టులు నడుస్తాయని రోజు రోజుకూ రుజువవుతోంది.

(ఆంధ్రజ్యోతి ఢిల్లీ ప్రతినిధి)

రూపాయి 'విల విల'

రూపాయి పతనం కావడం ఇప్పుడు దేశంలో చాలా పాతవార్త. కొత్త సంవత్సరంలో మన రూపాయి సెంచరీమార్క్ దాటేయెచ్చు. రూపాయి శీఘ్రగతిన పతనం చెందుతూ ఇంతకుముందెన్నడు చూడని పల్లాలను, తాకని అగాథాలను అధిగమిస్తుంటే, కేంద్రం ఎందుకు నిర్లిప్తంగా, తనకేమీ పట్టనట్లు ఉదాసీనంగా వ్యవహరిస్తోంది? ఇదే ఇపుడు అందరి మస్తిష్కాలను తొలిచేస్తున్న ప్రశ్న.

రూపాయి పతనానికి ప్రధానంగా 3 కారణాలు పైకి కన్పిస్తున్నాయి. ఒకటి– అనూహ్యంగా పెరిగిపోతున్న ద్రవ్యలోటు. మన దేశం చేసే వస్తువుల ఎగుమతులు మందగించాయి. అదే సమయంలో దేశంలోకి దిగుమతుల రూపంలో అన్ని రకాల వస్తువులు వెల్లువలా వచ్చిపడుతున్నాయి. ఇందువల్ల ద్రవ్యలోటు భారీగా పెరిగిపోయింది. తాజా గణాంకాల ప్రకారం వాణిజ్య లోటు 41 బిలియన్ల డాలర్ల మేర ఉంది. దీంతో డాలర్‌కు ఎక్కడాలేని డిమాండ్ ఏర్పడింది. రెండు– విదేశీ ఇన్వెస్టర్లు భారత స్టాక్ మార్కెట్ల నుంచి పెట్టుబడుల్ని ఉపసంహరించుకుంటున్నారు. లాభాలు స్వీకరించి, ఆకర్షణీయంగా కనిపించే విదేశీ మార్కెట్ల వైపు మరలుతున్నారు. ఒక అంచనా ప్రకారం, గత 3–4 నెలల్లోనే 1 లక్ష 48 వేల కోట్ల రూపాయల మేర విదేశీ ఇన్వెస్టర్లు తమ స్టాక్స్‌ను అమ్మేశారు. అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎమ్ఎఫ్) భారత ఆర్థిక వ్యవస్థ గ్రేడ్‌ను స్థిరమైన అనే వర్గీకరణ నుంచి కదులుతున్న (మూవింగ్) అనే జాబితాకు మార్చింది. దీనివల్ల అంతర్జాతీయంగా భారత ఆర్థిక వ్యవస్థ ప్రతిష్ఠ కొంతమేర తగ్గింది. విదేశీ ఇన్వెస్టర్లలో విశ్వాసం సన్నగిల్లడంతో వారు భారత స్టాక్ మార్కెట్ నుంచి లాభాల స్వీకరణకు మొగ్గు చూపుతున్నారు. దీంతోనే రూపాయి క్షీణించి డాలర్ బలపడింది. మూడు– సాధారణంగా రూపాయి విలువ క్షీణిస్తున్నప్పుడు ఆర్బీఐ జోక్యం చేసుకొని డాలర్లను కొంటుంది. కానీ ఇప్పుడు డాలర్లను కొనడం నిలిపివేసింది. ఫలితంగా.. రూపాయి పతనం నిరాఘాటంగా కొనసాగుతోంది.

రూపాయి పతనం కావడం ఇవాళ కొత్తేమీకాదు. గత దశాబ్దకాలంగా కొనసాగుతున్నదే. దిగుమతులను తగ్గించుకొని, స్వదేశీ వస్తువుల తయారీకోసం ప్రతిపాదించిన 'మేకిన్ ఇండియా' విజయం సాధించలేకపోయింది. దానివల్ల విదేశాల నుంచి అన్ని రకాల దిగుమతులు నానాటికీ పెరిగిపోతున్నాయి. చివరకు పప్పు ధాన్యాలు, నూనె గింజలు కూడా దిగుమతి చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. దానికితోడు తాజాగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఏకపక్షంగా విధించిన టారిఫ్‌ల వల్ల దిగుమతుల విలువ మరింత పెరిగింది. ముఖ్యంగా 85శాతం మేర క్రూడ్ ఆయిల్ అవసరాలకు విదేశీ దిగుమతుల మీదనే ఆధారపడటం వల్ల విదేశీ మారకద్రవ్యం చెల్లింపులు ఎక్కువై ద్రవ్యలోటు పెరుగుతున్నది. భారత ఆర్థిక వ్యవస్థ ఎక్కువగా అమెరికన్ డాలర్ చుట్టూ పరిభ్రమిస్తున్న కారణంగా.. డాలర్ ఆధారిత ఆర్థిక వ్యవస్థలతో మనదేశం అధిక మొత్తంలో లావాదేవీలు నిర్వహించడం వల్ల కూడా రూపాయి క్షీణతకు కారణమవుతోంది. అదే సమయంలో అమెరికాలో వడ్డీ రేట్లు సవరించినప్పుడల్లా డాలర్ బలపడుతోంది.

> **రూపాయి విలువ తగ్గితే ఎగుమతులు పెరిగి, ద్రవ్యలోటు తగ్గుతుందనే ధీమాలో కేంద్రం ఉన్నట్లు కనిపిస్తోంది. డాలర్లు కొని విదేశీ మారకద్రవ్య నిల్వలను తగ్గించుకోవడం పట్ల కేంద్రం సుముఖంగా లేదు. రూపాయి పతనానికి దోహదం చేస్తున్న అంశాలన్నింటిపై బహుముఖంగా పోరాడితే తప్ప క్షీణిస్తున్న రూపాయిని కాపాడుకోలేం.**



దేశ తయారీ రంగంలో ఉత్పత్తి అయ్యే వస్తువులకు అంతర్జాతీయ ప్రమాణాలు లేకపోవడం వల్ల దేశీయ వినియోగదారులు విదేశీ వస్తువుల పట్ల మొగ్గుచూపుతున్నారు. ముఖ్యంగా.. దేశంలో బంగారు వస్తువులను వినియోగించే వారి సంఖ్య పెరగడంతో బంగారాన్ని, విలాస వస్తువుల్ని పెద్ద ఎత్తున దిగుమతి చేసుకోవాల్సి వస్తోంది. వీటికోసం విదేశీ మారకద్రవ్యాన్ని చెల్లించడం వల్ల కరెంట్ ఖాతాలోటు పూడ్చలేని విధంగా తయారయింది. ఇంకోపక్క దేశ కార్పొరేట్ రంగ సంస్థలకు విదేశీ రుణాలు, ఈక్విటీలు పెంచుకోవడానికి అనుమతులు ఇవ్వడంతో తక్కువ వడ్డీరేట్లకు భారీగా విదేశీ రుణాలు పొందుతున్నారు. నల్లధనాన్ని సమర్థంగా అరికట్టలేకపోవడం వల్ల దేశంలో చలామణి కావాల్సిన నగదును స్విస్ బ్యాంకుల్లో అక్రమంగా దాచుకుంటున్నారు. ఇవన్నీ దేశ ఆర్థిక ప్రగతికి గొడ్డలిపెట్టుగా పరిణమించడమే కాకుండా రూపాయి క్షీణతకు కారణం అవుతున్నాయి.

అంతర్జాతీయ పరిణామాలను తక్షణం అదుపు చేయడం సాధ్యం కాకపోవచ్చు. కానీ, సహేతుకమైన విధాన నిర్ణయాలతో ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం అసాధ్యం కాదు. వైవిధ్యమైన రంగాలపై దృష్టి పెట్టి, నాణ్యమైన ఉత్పత్తులను తయారుచేసి, వాటిని ఎగుమతి చేయాల్సిన అవసరం ఉంది. ఉదాహరణకు చైనాతో ఏర్పడిన వాణిజ్య వైరం కారణంగా అమెరికా.. ఆ దేశం నుంచి పత్తిని దిగుమతి చేసుకోవడం నిలిపివేసి, భారత్ నుంచి దిగుమతి చేసుకోవడానికి సిద్ధం అయింది. అయితే, భారతదేశంలో పత్తికి నాణ్యతా సమస్యలు ఎక్కువగా ఉండటం వల్ల ఎగుమతులు నిలిచిపోయాయి. పారిశ్రామిక, వ్యవసాయ ఉత్పత్తుల నాణ్యతను పెంచడం, ఉద్యోగ ఉపాధి అవకాశాలను మెరుగుపర్చడం తదితర చర్యల ద్వారా ఆర్థిక రంగాన్ని బలోపేతం చేయొచ్చు. విదేశీ ఇన్వెస్టర్లు తమ పెట్టుబడులను స్టాక్ మార్కెట్‌లో కాకుండా ఉత్పాదక రంగంలో పెట్టేటట్లు కేంద్రం వారికి తగిన ప్రోత్సాహకాలు ఇవ్వాలి. స్థిరమైన పెట్టుబడులు మాత్రమే ఆర్థికరంగాన్ని బలోపేతం చేస్తాయి. ఈ వాస్తవాన్ని విస్మరించి వ్యవస్థ మూలాలను దెబ్బతీసే పెట్టుబడులకు ఎర్రతివాచీ పరచడం మన ఆర్థిక వ్యవస్థ సంస్థాగత బలహీనత. ఈ బలహీనతలను తొలగించుకోకుండా వ్యసనంగా మార్చుకున్నట్లయితే.. అది మరింత ప్రమాదకర స్థితికి దారితీస్తుంది. ఉదాహరణకు పారిశ్రామిక రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఎక్కువగా ఆహ్వానించాలి. అలాకాకుండా స్టాక్ మార్కెట్‌లోకి ఎఫ్ఐఐలను ప్రోత్సహించడం వల్ల తాత్కాలిక లాభాలు ఉంటాయేతప్ప దీర్ఘకాలంలో ఉపయోగం ఉండదు. ప్రస్తుతం భారత స్టాక్‌మార్కెట్‌ల నుంచి రివర్స్‌ఫ్లో రూపంలో పెట్టుబడులు వెనక్కుపోవడమే ఇందుకు ఉదాహరణ.

రూపాయి క్షీణించి డాలర్ విలువ పెరగడంతో దేశంలో అన్ని వర్గాలవారిపై ఆర్థిక భారం పెరిగింది. విదేశీ విద్యా రుణాలు, విదేశీ యాత్రలు మొదలుకొని చమురుతో సహా దిగుమతి అయ్యే అన్ని రకాల వస్తువుల ధరలు పెరిగిపోతాయి. అయితే, కేంద్రం మాత్రం రూపాయి విలువ తగ్గితే ఎగుమతులు పెరిగి, ద్రవ్యలోటు తగ్గుతుందనే ధీమాలో ఉన్నట్లు కనిపిస్తోంది. డాలర్లు కొని విదేశీ మారకద్రవ్య నిల్వలను తగ్గించుకోవడం పట్ల కేంద్రం సుముఖంగా లేదు. ఈ నేపథ్యంలో రూపాయి పతనానికి దోహదం చేస్తున్న అంశాలన్నింటిపై బహుముఖంగా పోరాడితే తప్ప క్షీణిస్తున్న రూపాయిని కాపాడుకోలేం.

● సి.రామచంద్రయ్య
ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యులు

నితీశ్ చర్యకు ప్రాధాన్యం అవసరం లేదు

ఒక ప్రభుత్వ కార్యక్రమంలో ఓ ముస్లిం మహిళా డాక్టర్ ముఖం పైనున్న హిజాబ్ తొలగించమంటే, ఆమె నిరాకరిస్తే ముఖ్యమంత్రి తానే తొలగించాడు. ఇప్పుడు నేరాలు, ఘోరాలకు పాల్పడే వారు సైతం ముసుగుల్లో వచ్చి పోతున్న విషయం అందరికీ తెలిసిందే. వృద్ధుడైన నితీశ్‌కుమార్ ఆమె ఎవరనే గుర్తింపు కోసమో, ఉత్సుకతతోనో అలా చేసి ఉండవచ్చు. దీనిపై ఆ మత పెద్దలు కూడ ఎంతో సంయమనం పాటించారు. ఐతే ఈ చిన్న సమస్యని కొందరు అపార్థం చేసుకుంటే, మరి కొందరు రాజకీయ నాయకులు రాద్ధాంతం చేస్తున్నారు. ఇటువంటి ప్రచారాలు, అపోహలతోనే వైషమ్యాలు పెరుగుతాయి. పాకిస్థాన్, బంగ్లాదేశ్ మైనార్టీల వలె ఇక్కడ కూడ మైనార్టీలకు రక్షణ లేదని ప్రచారం చేస్తున్నారు. అయితే అక్కడ హిందువులకి మాత్రమే కాదు అభ్యుదయవాదులైన తోటి ముస్లింల ప్రాణాలకి సైతం రక్షణ లేదు. మన లౌకికవాద ప్రజాస్వామ్య దేశంలో హిందువులతో పాటు అన్ని వర్గాల వారికీ సమాన హక్కులున్నాయి, ఆర్థికంగా వెనుకబడిన మైనారిటీ వర్గాలు, షెడ్యూల్ కులాలు, తెగల వారికి ఎన్నో రాయితీలు సైతం ఉన్నాయి. సామాన్య ప్రజానీకం స్వేచ్ఛగా, కలిసి మెలిసి జీవిస్తున్నారు. గతంలో ముస్లిం దేశమైన ఇరాన్‌లోనే ఆ దేశ మహిళలు స్వేచ్ఛ, వ్యక్తిగత హక్కుల కోసం హిజాబ్‌కి వ్యతిరేకంగా ఆందోళనలు చేశారు. నేడు ఆధునిక విజ్ఞానశాస్త్ర సౌకర్యాలు పొందుతున్న ప్రజానీకం కాలానుగుణంగా ఆధునిక భావాలని, పరమత సహనాన్ని అలవర్చుకోవాలి, అప్పుడే అసలైన లౌకికవాదం పెంపొందుతుంది.

– తిరుమలశెట్టి సాంబశివరావు
గుంటూరు

ముక్కోటి.. కిటకిట



- కన్నుల పండువగా శ్రీహరి దర్శనాలు
- ఉత్తర ద్వార దర్శనానికి భక్తుల బారులు
- నృసింహుడి ఆలయంలో శంకుతీర్థం స్వీకారం

మంగళగిరిలో శంకుతీర్థం తీసుకుంటున్న గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

మంగళగిరిలో ఉత్తర ద్వారంలో దర్శనమిచ్చిన శ్రీదేవీ, భూదేవి సమేత శ్రీ నృసింహస్వామివారు

మంగళగిరిలో బారులు తీరిన భక్తులు

గుంటూరు, మంగళగిరి సిటీ, తెనాలి, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): వైకుం ఠవాసా.. గోవిందా గోవిందా.. ఓం నమో నారాయణాయ.. జై నారసింహ.. అనే నామ స్మరణలతో భక్తులు పరవశించగా.. జిల్లాలోని వైష్ణాలయాలు కిటకిటలాడాయి. ముక్కోటి ఏకాదశితో మంగళవారం ఉత్తర ద్వారదర్శనాలకు భక్తులు పోటెత్తారు. తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయాలకు తరలివచ్చారు. ముక్కోటి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆయా ప్రాంతాల్లోని ఆలయాలను విద్యుత్ దీపాలతో, పూలతో ప్రతేక్యంగా అలంకరించారు. తొలుత ఆలయ పూజారులు స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్తర ద్వారాలను శోభాయమానంగా అలం కరించి ఉత్సవమూర్తుల దర్శనానికి భక్తులను అనుమతించారు. భక్తుల జయజయ ధ్వానాల నడుమ సరిగ్గా నాలుగు గంటల ప్రాంతంలో ఉత్తర ద్వారంలోకి ప్రవేశిం చారు. ప్రత్యేకంగా అలంకరించిన గరుడ వాహనంపై శ్రీదేవీ, భూదేవి సమేతుడైన శ్రీహరి భక్తులకు దర్శనం ఇచ్చారు. తెనాలి సమీపంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వైకుంఠపురంలో శ్రీలక్ష్మీ పద్మావతీ సమేత శ్రీవేంకటేశ్వరస్వామి, మంగళగిరిలోని లక్ష్మీ నరసింహుడు భక్తులకు అభయమిస్తూ... అనుగ్రహిస్తూ భక్తకోటిని తరింపజేశారు. ఆలయాకు భక్తులు భారీగా తరలిరావడంతో క్యూలు (మిగతా 6వ పేజీలో)



తెనాలి: ఉత్తర ద్వారంలో వైకుంఠపురం శ్రీలక్ష్మీ పద్మావతీ సమేత శ్రీవేంకటేశ్వరస్వామి



సారస్ మస్కట్ గుంటూరు మిరపకాయ

- జనవరి 6 నుంచి 18 వరకు నిర్వహణ
- విమెన్, ఎకో ఫ్రెండ్లీ వస్తువుల ప్రదర్శన
- కలెక్టర్ తమీమ్ అన్సారియా

జాతీయ షూటింగ్‌లో ముఖేష్‌కు మరో రజతం

గుంటూరు మీదగా ఎనిమిది ప్రత్యేక రైళ్లు

గ్రామ డీనోటిఫైపై యథాతథ స్థితి

- హైకోర్టు స్పష్టీకరణ.. కౌంటర్ దాఖలుకు ఆదేశం

6

ఏపీ సీఆర్‌డీఏకు.. 11 వసంతాలు



- 12వ ఏట అడుగుపెట్టి వడివడిగా పరుగులు
- వైసీపీ పాలనలో నిర్వీర్యం..
- ఏడాదిన్నర క్రితం పునరుజ్జీవం
- ప్రధాన కార్యాలయంలో సందడి చేసిన అధికారులు, ఉద్యోగులు

తుళ్లూరు, గుంటూరు, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): అమరావతి రాజధాని ప్రాంత అభివృద్ధి కోసం సరిగ్గా 11 ఏళ్ల క్రితం ఆవిర్భవించిన ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంతీయ అభివృద్ధి సంస్థ(ఏపీసీఆర్‌డీఏ) సగర్వంగా 12వ వసంతంలోకి అడుగు పెట్టింది. ఈ క్రమంలో ఎన్నో ఒడిదుడుకులను సంస్థ ఎదుర్కొన్నది. ముఖ్యంగా వైసీపీ ఐదేళ్ల పాలన(2019-24)లో మధ్య ఒకవిధంగా నిర్వీర్యమైపోయే పరిస్థితికి వచ్చింది. విజయవాడలో నామమాత్రంగా ఆ సంస్థ కార్యాలయం కొనసాగింది. అక్కడికి వెళితే రైతులకు సంబంధించి ఏ ఒక్క సమస్య పరిష్కారమయ్యేది కాదు. కమిషనర్, ఆయన కింద సిబ్బంది కొద్దిమంది మాత్రమే ఉండేవారు. చాలామంది తమ మాతృశాఖలకు బదిలీపై వెళ్లిపోయారు. 2024లో టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి ప్రభుత్వంతో పునరుజ్జీవం పోసుకుని నేడు పటిష్ఠమైన సంస్థగా రాజధాని ప్రాంత అభివృద్ధిలో క్రియాశీలక పాత్ర పోషిస్తోన్నది. సుస్థిరమైన అమరావతి ప్రపంచ స్థాయి నగరాన్ని నిర్మించేందుకు తన నిబద్ధతను పునరుద్ఘాటిస్తోన్నది. 2014 డిసెంబరు 30న ఏపీసీఆర్‌డీఏని అప్పటి టీడీపీ ప్రభుత్వం ఏర్పాటు చేసి చట్టబద్ధతను కల్పించింది. ఈ సంస్థని మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ కింద ఏర్పాటు చేసింది. ప్రథమ కమిషనర్‌గా సీనియర్ ఐఏఎస్ ఎన్ శ్రీకాంత్‌ని నియమించింది. 2018లోనే చెరుకూరి శ్రీధర్ సీఆర్‌డీఏ కమిషనర్‌గా నియమితుడై రాజధాని అభివృద్ధి కోసం అనేక ప్రణాళికలు రూపొందించి అమలు చేశారు. సీఆర్‌డీఏకి అనుబంధంగా అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి అభివృద్ధి పనులను పర్యవేక్షించే బాధ్యతని ఆ సంస్థకి అప్పగించారు. అప్పట్లోనే సీడ్ యాక్సెస్ రోడ్డుతో పాటు అనేక రోడ్ల నిర్మాణానికి అంకురార్పణ జరిగింది. ఉద్యానవనాలు, కొండవీటి వాగు ఎత్తిపోతల పథకం, చెరువులు, రాజధాని గ్రామాల అభివృద్ధి జరిగాయి.

సీఆర్‌డీఏ రద్దుకు వైసీపీ ప్రయత్నాలు

ప్రణాళికాబద్ధంగా సాగుతున్న సమయంలో 2019 ఎన్నికల్లో వైసీపీ విజయంతో సీఆర్‌డీఏకి కారుమబ్బులు కమ్ముకున్నాయి. అధికారంలోకి వస్తూనే సీఆర్‌డీఏ కమిషనర్‌ని బదిలీ చేసి లక్ష్మీనరసింహాన్ని నియమించింది. ఆ తర్వాత వివేక్‌యాదవ్‌ని పోస్టింగ్ చేసింది. ఆరు నెలల్లోనే సీఆర్‌డీఏ చట్టం రద్దుకు అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టింది. అసెంబ్లీలో బిల్లు ఆమోదించుకున్నప్పటికీ మండలిలో బ్రేక్ పడింది. ఆ మరుక్షణం నుంచి ప్రారంభమైన రాజధాని రైతుల ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడి కొనసాగింది. దాంతో చివరికి సీఆర్‌డీఏ రద్దు చట్టాన్ని వైసీపీ ప్రభుత్వం వెనక్కు తీసుకున్నది. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో అన్ని హంగులతో పూర్తి చేసింది. దాంతో విజయవాడలోని కార్యాలయం అమరావతి రాజధానికి తరలివచ్చి కార్యకలాపాలు కొనసాగిస్తోన్నది. బదిలీపై వెళ్లిపోయిన అధికారులు, ఉద్యోగులు మళ్లీ సీఆర్‌డీఏలో కొలువులు వెతుక్కొంటూ వచ్చేస్తోన్నారు. దీంతో ఆ కార్యాలయం కళకళలాడుతోన్నది. ఏడీసీ ఎల్‌తో పాటు రాజధాని ప్రాంతంలోని నగరపాలక సంస్థలు, మునిసిపాలిటీల్లో అభివృద్ధి పనులకు నిదులు సమ కూరుస్తూ పెద్దన్న పాత్రని పోషిస్తోన్నది.



ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న ఉద్యోగులు

అట్టహాసంగా ఆవిర్భావ దినోత్సవం

ఏపీసీఆర్డీఏ ఆవిర్భావ దినోత్సవం రాయపూడిలోని సీఆర్డీఏ ప్రధాన కార్యాలయంలో మంగళ వారం అధికారులు, సిబ్బంది సమక్షంలో అట్టహాసంగా జరిగింది. ఈ కార్య క్రమంలో అడిషనల్ కమిషనర్ ఏ.భార్గవతేజ, మేనేజ్‌మెంట్ డైరెక్టర్ వల్లభనేని శ్రీనివాసరావు, సామాజిక సంక్షేమ విభాగ గ్రూప్ డైరెక్టర్ వెలుగోటి రాములు, హెచ్ ఆర్ విభా గ డైరెక్టర్ బి.మల్లికార్జు నరెడ్డి, కమ్యూనికేషన్స్ విభాగ జాయింట్ డైరెక్టర్ జి.రామ రాజు , డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే (ఎల్‌ఏ) ఎస్.రవీంద్ర ప్ర సాద్‌తో పాటు వివిధ విభా గాల ముఖ్య అధికారులు, ఉద్యో గులు కేక్ కట్ చేశా రు. ఈ సందర్భంగా వల్లభనేని శ్రీనివాసరావు మాట్లాడుతూ పదకొండేళ్ల ప్రయాణంలో సీఆర్‌డీఏ అనేక ఘనతలు సాధిం చిందని వివరించారు. ఈ ప్రయాణంలో అనేకమంది ఉద్యోగులు కీలక బాధ్యతలు నిర్వర్తిం చారన్నారు. ఉద్యోగులంతా ఒక కుటుం బంగా పని చేయాలని సూచించారు. అనంతరం ఉద్యోగులు, అధికారులు సాంస్కృతిక కార్య క్రమాల్లో పాల్గొన్నారు.

కొరవడిన సహకారం

- జీవో 36 అమలుకు ఉద్యోగుల పట్టు
- రెండు పీఆర్సీలు నష్టపోయామని ఆవేదన
- హెచ్‌ఆర్ పాలసీపైనా ప్రభుత్వాల వెనకడుగు

పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నట్లుగా ఉంది సహకార శాఖలోని సొసైటీల్లో పనిచేసే ఉద్యోగుల పరిస్థితి. కాళ్లరిగేలా తిరిగి రుణాలు వసూలు చేసినా ఇచ్చే జీతాలు మాత్రం అరకొర గానే ఉంటున్నాయన్న ఆందోళన వారిలో కనిపిస్తుంది. 2009లో తీసుకొచ్చిన జీవో 36 ఆధారంగా 2014 లో చంద్రబాబు మాత్రమే పే రివిజన్ చేసి (పీఆర్సీ) జీతాలు పెం చారు. అయితే ఆ తర్వాత అధికారం లోకి వచ్చిన జగన్ ప్రభుత్వం ఉద్యోగు ల జీవితా లపై గొడ్డలి వేటు వేసింది.



(గుంటూరు సిటీ, ఆంధ్రజ్యోతి)

2009లో వచ్చిన జీవో 36 ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వంలోని మిగిలిన ఉద్యోగుల మాదిరిగానే సహకార శాఖలో పనిచేస్తున్న పీఏసీఎస్ సిబ్బందికీ ఐదేళ్లకోసారి పీఆర్సీ అమలు చేయాలి. రాష్ట్ర విభజన తర్వాత అనేక ఆర్థిక ఇబ్బందులున్నప్పటికీ చంద్రబాబు 2014లో పీఏసీఎస్ సిబ్బందికి పీఆర్సీ అమలు చేశారు. మళ్లీ 2019లో ఇవ్వాల్సిన పీఆర్సీకి జగ న్ ప్రభుత్వం మంగళం పాడింది. ప్రస్తుతం2024లో కూడా మరో పీఆర్సీ (మిగతా 6వ పేజీలో)

జీతం నామ మాత్రమే...

వాస్తవానికి గ్రామీణ స్థాయిలో ఇంటింటికీ తిరిగి వ్యవసాయ రుణాలు వసూలు చేసేది సొసైటీ సిబ్బంది మాత్రమే. కాని వారి జీతాలు మాత్రం నామ మాత్రమే. నూతన హెచ్‌ఆర్ పాలసీ ప్రకారం ఒక సొసైటీలో ఒక సీఈవో, ఏఈవో, స్టాఫ్ అసిస్టెంట్ ఉంటారు. వారిలో సీఈవో జీతం కేవలం రూ. 11 వేలతో మొదలవుతుంది. అదే జిల్లా సహకార బ్యాంకుల్లో అయితే చిన్న ఉద్యోగి జీతం కూడా రూ. 50 వేల నుంచి ఆరంభం అవుతుంది. జీతాల్లో ఇంత వ్యత్యాసం కేవలం సొసైటీల్లోనే కనబడుతుందని ఉద్యోగులు చెబుతున్నారు.

113 తాళ్ళూరులో డెంగీ

వైద్య ఆరోగ్య శాఖ అప్రమత్తం

ఫిరంగిపురం, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): మండలంలోని 113 తాళ్ళూరు గ్రామంలో ఓ డెంగీ కేసు వెలుగు చూసింది. గ్రామానికి చెందిన చుక్కా నిషిక జ్వరంతో ఇబ్బంది పడుతుండగా నుదురుపాడు వైద్య ఆరోగ్య కేంద్రం అధికారులు వెంటనే చికిత్స నిమిత్తం గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్చారు. చికిత్స పొందుతున్న ఆమె ఆరోగ్యం నిలకడగానే ఉందని అధికారులు తెలిపారు. డెంగీ కేసుతో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది అప్రమత్తమై గ్రామంలో జ్వరాల సర్వే చేశారు. గృహాల్లో నీటి నిల్వ ఉన్న సిమెంట్ తొట్లు, గాబులు, నీటి పీపాలు పరిశీలించి వాటిలోని దోమ లార్వాలను సంహరించడానికి ఎబేట్ ద్రావణాన్ని వేశారు. గృహాల్లో ఉన్న రోళ్లు, పూల కుండీలు, ఫ్రిజ్‌లు, కూలర్లు, టైర్లు, నిల్వ ఉన్న కొబ్బరిబోండాల్లో నీటిని తొలగించారు. మురుగు కాల్వల్లో దోమల లార్వాను చంపేందుకు బ్లీచింగ్ పౌడర్ చల్లారు. మలేరియా, డెంగీ, చికెన్ గున్యా వంటి విష జ్వరాలు రాకుండా పరిసరాలను, ఇళ్ళను శుభ్రంగా ఉంచుకోవాలని వైద్యాధికారులు గ్రామస్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్లు అబ్దుల్ రెహ్మాన్, రోశయ్య, సురేష్ కుమార్, హెల్త్ అసిస్టెంట్ జే బాబూరావు, కిరణ్‌బాబు, సాగర్ రాణి, ఏఎన్‌ఎంలు నిర్మల, నాగమణి, ఆషా కార్యకర్తలు, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారన్నారు.



నీటి డ్రమ్ముల్లో ఎబేట్ ద్రావణాన్ని కలుపుతున్న వైద్యాధికారులు

మార్చికి ఇళ్ల లక్ష్యాలు పూర్తి చేయాలి

అధికారులకు కలెక్టర్ అన్సారియా ఆదేశాలు

గుంటూరు, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): గృహ నిర్మాణ లక్ష్యాలు మార్చి నాటికి పూర్తి చేయాల్సిందేనని కలెక్టర్ తమీమ్‌అన్సారియా అధికారులను ఆదేశించారు. గృహ నిర్మాణంపై మంగళవారం కలెక్టరేట్‌లో ఆమె సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన 5 లక్షల గృహాల నిర్మాణంలో భాగంగా జిల్లాలో ఎక్కువ సంఖ్యలో గృహాలు పూర్తి చేసి ఆదర్శంగా నిలవాలన్నారు. జిల్లాలో ఆప్షన్-3 గృహాలలో స్టేజ్ డివియేషన్ ఉన్న వాటిని గుర్తించి వాటిని సరి చేసి పనులు వేగవంతం చేయాలన్నారు. కాంట్రాక్టర్లు ఒప్పందం మేరకు పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. పూర్తి చేసిన గృహాల వద్ద కనీస అవసరాలు కల్పించి లబ్ధిదారులు వెంటనే గృహ ప్రవేశం జరిగేటట్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇసుకకు ఇబ్బందులు లేవన్నారు. గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ జేవీఎస్‌ఆర్‌కే ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో ఆప్షన్-3 కింద 30 వేల ఇళ్లలో ఎక్కువ గృహాలకు ఫిల్లింగ్ చేయ కుండా డివియేషన్ ఉన్నాయని గుర్తించామని చెప్పారు. 7,092 గృహాలు లబ్ధిదారులకు అప్పగించామ న్నారు. ఈ సమావేశంలో డీఆర్వో ఎన్‌ఎస్‌కే ఖాజావలి, తెనాలి సబ్ కలెక్టర్ సంజన సింహా, ఆర్డీవో శ్రీనివాసరావు, డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ టీ విజయలక్ష్మి, గృహ నిర్మాణ సంస్థ కార్య నిర్వహక ఇంజనీర్ శంకరరావు, గుంటూరు నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు పాల్గొన్నారు.



సమీక్షలో పాల్గొన్న కలెక్టర్ అన్సారియా

400 మందికి షోకాజ్ నోటీసులు

రూ.16 లక్షలు వాడుకున్న సచివాలయ ఉద్యోగులు

గుంటూరు సిటీ, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): జిల్లా సచివాలయాల్లోని 400 మంది డిజిటల్ అసిస్టెంట్లకు మంగళవారం షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు జిల్లా సచివాలయ అధి కారి చొప్పర కృష్ణ తెలిపారు. వివిధ సేవల నిమిత్తం ప్రజల నుంచి వసూలు చేసి న రూ.16 లక్షలను కొందరు సిబ్బంది ప్రభుత్వ ఖాతాలో జమ చేయ లేదు. ఆ విషయమై అధికారులు ఎన్నిసార్లు హెచ్చరికలు జారీ చేసి నా వారిలో స్పందన లేదు. దీంతో అధికారులు చర్యలకు ఉపక్రమించారు.

పార్శిల్ లేకుండానే.. రూ.350

టార్గెట్‌తో ఆర్టీసీ ఉద్యోగుల జేబుకు చిల్లు

గుంటూరు, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీలో కార్గో డోర్ డెలివరీ మాసోత్సవాలు ఉద్యోగుల జేబులకు చిల్లుపెడుతోంది. డోర్ డెలివరీపై అవగాహనకు 20 నుంచి అధికారులు మసోత్సవాలు నిర్వహిస్తున్నారు. కరపత్రాలు, ఫ్లెక్సీలతో పాటు ఇతర ప్రచార సాధనాల ద్వారా కార్గో పార్శిల్స్‌పై అవగాహన కల్పించాలి. అయితే దీనిని మరిచిన అధికారులు అత్యుత్సాహం ప్రదర్శిస్తూ ఉద్యోగులకు టార్గెట్లు నిర్దేశించారు. ఒక్కో ఉద్యోగి కనీసం ఐదు పార్సిల్స్ బుక్ చేయాలని ఆదేశించారు. అంతటితో వదలకుండా ఒక్కో పార్శిల్‌కు రూ.70 చొప్పున 350 వసూలు చేస్తున్నారు. కార్గో అధికారులు ఒక్కో ఉద్యోగికి ఐదు పార్శిల్స్ బుకింగ్ చేయాలని టార్గెట్

అధికారుల అత్యుత్సాహం.. ఉద్యోగులకు సంకటం

పెట్టటం అందుకు ఉద్యోగుల నుంచి పార్సిల్ లేకుండానే రూ.350 వసూలు చేయడం విమర్శలకు దారితీస్తోంది.



ఎటువంటి పార్శిల్స్ లేకుండానే కొందరు ఉద్యోగులు నగదు చెల్లించి తాము పార్శిల్ బుకింగ్ చేసినట్లు అధికారులకు ఐదు రసీదులు అందజేస్తున్నారు. తద్వారా కార్గో ఏజంట్లకు ఆయాచితంగా లబ్ధి చేకూరుస్తున్నారన్న విమర్శలు వస్తున్నాయి. డోర్ డెలివరీ పార్శిల్, కవర్‌కి డెలివరీ చార్జిస్ కింద రూ.15 కార్గో ప్రైవేటు ఏజంట్‌కు చేరుతుంది. ఉద్యోగులకు టార్గెట్ల ఫలితంగా పెద్ద ఎత్తున నగదు ప్రైవేటు ఏజంట్స్‌కు చేరడం ఎవరికి మేలు కలు గుతుందో తెలియని పరిస్థితి నెలకొన్నది. ఇందులో అధికారులకు లోపాయికారి ఒప్పం దం ఏమైనా ఉందేమోనన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. .

ఫ్లెక్సీల రగడతోనే హతం

- నారాకోడూరు హత్య కేసు గుట్టురట్టు
- ఆరుగురు నిందితులను అరెస్టు చేసిన పోలీసులు

చేబ్రోలు, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): ఆధిపత్య పోరులో భాగంగా రేగిన ఫ్లెక్సీల రగడే మండల పరిధిలోని నారాకోడూరు-తెనాలి ప్రధాన రహదారిపై మృత్యుంజయరావు హత్య జరిగినట్లు పోలీసులు గుర్తించారు. చేబ్రోలు పోలీసులు ఆరుగురు నిందితులను అరెస్టు చేశారు. మంగళవారం నిందితులను మీడియా ఎదుట ప్రవేశపెట్టిన పొన్నూరు రూరల్ సీఐ పీ.కృష్ణయ్య కేసు వివరాలు తెలిపారు. నారాకోడూరు ఎస్సీకాలనీకి చెందిన పెరికల రమణయ్య, శ్రీకర్ వర్గానికి, అదే గ్రామానికి చెందిన ఎంపీటీసీ తమ్ముడు మృత్యుంజయరావుకు మధ్య ఆధిపత్య పోరు ఉంది. ఫ్లెక్సీలు ఏర్పాటు చేసే విషయంలో వారి మధ్య మనస్పర్థలు తీవ్రమయ్యాయి. రాజకీయంగా ఎదగాలంటే మృత్యుంజయరావును అడ్డుతొలగించుకోవాలని శ్రీకర్ నిర్ణయించి తన దూరపు బంధువు, గుంటూరుకు చెందిన బండ్లమూడి రాజును సంప్రదించాడు. మృత్యుంజయరావు కదలికలు తెలుసుకునేందుకు 15 ఏళ్ల బాలుడికి సెల్‌ఫోన్ ఇచ్చి ఎప్పటికప్పుడు సమాచారం సేకరించాడు. ఈ క్రమంలో ఈ నెల 27న మృత్యుంజయరావుపై కత్తులతో దాడి చేసి హత్య చేశారు. ఈ కేసులో పెరికల శ్రీకర్, బండ్లమూడి రాజు, ఇంటూరి అభినాష్, రమణయ్య, వరుణ్‌తోపాటు బాలుడ్ని అరెస్టు చేసినట్లు సీఐ తెలిపారు. సమావేశంలో ఎస్ఐ వీరనారాయణ, పొన్నూరు రూరల్ ఇన్‌స్పెక్టర్ శ్రీహరి, చేబ్రోలు ఎస్ఐ ఈశ్వర్ పాల్గొన్నారు.

జాతీయ షూటింగ్‌లో ముఖేష్‌కు మరో రజతం



అధికారులు, విజేతలతో ముఖేష్

గుంటూరు (క్రీడలు), డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): జాతీయస్థాయి షూటింగ్ పోటీల్లో గుంటూరుకు చెందిన ముఖేష్ మరో రజతం సాధించాడు. ఢిల్లీలోని డాక్టర్ కర్ణి సింగ్ షూటింగ్ రేంజ్‌లో జరుగుతున్న 68వ జాతీయ షూటింగ్ చాంపియన్‌షిప్ పోటీల్లో ఈ పతకం సాధించాడు. 25 మీటర్ల స్టాండర్డ్ పిస్టల్ జూనియర్ విభాగంలో ముఖేష్ 569/600 పాయింట్లతో రజతం సాధించగా, ఉత్తరాఖండ్‌కు చెందిన అభినవ్ దేశ్వాల్ 570 పాయింట్లతో స్వర్ణ పతకం గెలిచాడు. రాజస్థాన్‌కు చెందిన అభినవ్ చౌదరి 566 పాయింట్లతో కాంస్య పతకం సాధించాడు. కాగా ముఖేష్‌కు ఈ టోర్నమెంట్‌లో ఇది రెండో పతకం. గత శుక్రవారం 25 మీటర్ల రాపిడ్ ఫైర్ పిస్టల్ విభాగంలో రజత పతకం సాధించాడు. ఈ సందర్భంగా ముఖేష్‌ను ఆంధ్రప్రదేశ్ రైఫిల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రాజకుమార్, కెవిఎల్ యూనివర్సిటీ స్పోర్ట్స్ విభాగం డైరెక్టర్ డాక్టర్ హరి కిషోర్, పీడీ శ్రీహరి, పూజిత తదితరులు అభినందించారు.

ముక్కోటి.. కిటకిట

(5వ పేజీ తరువాయి)

కిటకిటలాడాయి. ఆలయ ప్రాంగణాలను దాటి రోడ్లపైకి కూడా భక్తులు క్యూలో వేచి ఉండాల్సి వచ్చింది. మంగళగిరి కొండపైకి పురవీధుల్లో రోజంతా నృసింహ నామస్మరణ మార్మోగింది. సోమవారం రాత్రి జగన్మోహిని రూపంలో అలరించిన నృసింహుడు.. పుష్పక విమానంపై పురవీధుల్లో విహరించారు. అనంతరం దిగువ సన్నిధిలోని శ్రీ స్వామి వారి మూలవిరాట్‌కు శుక్రవారం వేకువజామున తిరుమంజనోత్సవం నిర్వహించారు. ఓ పక్క నృసింహుని ఉత్తర ద్వార దర్శనం నేత్రపర్వంగా సాగుతుండగా... శతాబ్దాల సంప్రదాయాన్ని అనుసరించి ఓంకారనాద జనితమైన బంగారు దక్షిణావృత శంఖంతో భక్తులకు తీర్థప్రసాదాలను అందించారు. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వెంకట జ్యోతిర్మయి దంపతులు, రిటైర్డ్ జడ్జి సత్యనారాయణ మూర్తి దంపతులు, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, మంగళగిరి న్యాయాధికారులు కేసరేష్ బాబు, ఎం.ప్రసన్నలక్ష్మి, ఎస్పీ వకుల్‌జిందాల్, పలువురు ప్రముఖులు ఉత్తర ద్వారంలో స్వామివారిని దర్శించుకుని, శంఖతీర్థం స్వీకరించారు. ఉత్సవాల ప్రత్యేకాధికారి లీలాకుమార్, నృసింహాలయ కార్యనిర్వాహణాధికారి కె.సునీల్‌కుమార్ ఉత్సవ ఏర్పాట్లను పర్యవేక్షించారు. పలు దేవాలయాల వద్ద ఆధ్యాత్మిక, సాంస్కృతిక, అన్నదాన వితరణ కార్యక్రమాలు జరిగాయి. స్వామి వారిని పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు దర్శించుకుని ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాలను ఆలయ అధికారులు, పాలకవర్గ కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.


గుంటూరు: గోరంట్ల శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థాన సొసైటీలో ప్రత్యేక అలంకరణలో స్వామి వారు


తెనాలి: వైకుంఠపురం ఆలయం ఆవరణలో క్యూలైన్లలో బారులు తీరిన భక్తులు

ఏఎన్‌యూలో ఏయూ ప్రొఫెసర్ సందర్శన

ఏఎన్‌యూ, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని ఫైన్ ఆర్ట్స్ డిపార్ట్మెంట్‌ను ఏయూ కాలేజీ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్ ప్రిన్సిపాల్ ఆచార్య జలాది రవి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వేసిన పెయింటింగ్స్‌ను తిలకించారు. అనంతరం విద్యార్థులతో ఆయన మాట్లాడుతూ, రాజధాని అమరావతిలో ఉన్న లలిత కళా విభాగం ఏఎన్‌యూలో మాత్రమే ఉందని, దాన్ని వినియోగించుకోవాలని అన్నారు. విద్యార్థులు కళా నైపుణ్యాలు పెంపొందించుకుని మంచి పేరు సాధించాలని ఆకాంక్షించారు. ఏఎన్‌యూ, ఏయూ ఫైన్ ఆర్ట్స్ డిపార్ట్‌మెంట్లు ఉమ్మడి కార్యక్రమాలు చేయవలసిన అవసరం ఉందని ఫైన్ ఆర్ట్స్ అసిస్టెంట్ కోఆర్డినేటర్ దేవకాంత్, అధ్యాపకులు బి.జాన్ రత్నబాబు, వి.వీరయ్య సూచించారు. అనంతరం ఆచార్య జలాది రవిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పరిశోధకులు విద్యార్థులు పాల్గొన్నారు.


ప్రిన్సిపాల్ జాలాది రవిని సత్కరిస్తున్న విభాగం అధ్యాపకులు దేవకాంత్

యువత చేతుల్లోనే సామాజిక బాధ్యత

● ఏఎన్‌యూ వీసీ ఆచార్య గంగాధరరావు


సమావేశంలో మాట్లాడుతున్న వీసీ ఆచార్య గంగాధరరావు

ఏఎన్‌యూ, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): సామాజిక బాధ్యత యువత చేతుల్లోనే ఉందని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ (ఏఎన్‌యూ) వీసీ ఆచార్య గంగాధరరావు అన్నారు. ఏఎన్‌యూలో మంగళవారం గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాలకు చెందిన ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వీసీ ఆచార్య గంగాధరరావు మాట్లాడుతూ, జాతీయ సేవా పథకం సేవల ప్రాధాన్యాన్ని వివరించారు. ఎన్ఎస్ఎస్ సమాజ నిర్మాణంలో కీలక పాత్ర వహిస్తుందన్నారు. ప్రత్యేక అతిథిగా హాజరైన రాష్ట్ర ఎన్ఎస్ఎస్ అధికారి ప్రొఫెసర్ మద్దినేని సుధాకర్ మాట్లాడుతూ, యువత సేవాభావంతో, క్రమశిక్షణతో సామాజిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని కోరారు. వర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ వి.దివ్య తేజోమూర్తి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.వీరయ్య, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య యం.సురేష్ కుమార్, వ్యాయామ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.పాల్ కుమార్, గుంటూరు జిల్లా నోడల్ అధికారి డాక్టర్ జేవీ సుధీర్ కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రీవాల్యుయేషన్ పరీక్ష ఫలితాల విడుదల

ఏఎన్‌యూ, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఈ ఏడాది జూలైలో నిర్వహించిన ఎంబీఏ 2వ సెమిస్టరు, ఎల్ఎల్‌బీ 4వ, 8వ సెమిస్టర్లు, ఎంఎస్‌సీ ఫుడ్ సైన్సు, న్యూట్రీషన్ 2వ సెమిస్టరు, ఎంఎస్సీ బయోకెమిస్ట్రీ 2వ సెమిస్టరు, ఎల్ఎల్ఎమ్ 4వ సెమిస్టరు రివాల్యుయేషన్ పరీక్ష ఫలితాలను మంగళవారం విడుదల చేశారు. ఫలితాలను విశ్వవిద్యాలయ వెబ్‌సైట్‌లో పొందుపరిచామని పరీక్షల నిర్వహణ అధికారి ఆలపాటి ప్రసాద్ తెలిపారు.

కొరవడిన సహకారం

(5వ పేజీ తరువాయి)

రావాల్సి ఉంది. 2020లో హడావిడిగా తీసుకొచ్చిన హెచ్ఆర్ పాలసీని కూడా సరిగ్గా అమలు చేయకుండా ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల్లో (పీఏసీఎస్) పని చేసే చిన్నా, చితక ఉద్యోగులతో గత ప్రభుత్వం ఆటలాడుకుంది. తమకు జరిగిన అన్యాయంపై గళమెత్తిన సొసైటీ ఉద్యోగులు గత కొద్ది రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా వివిధ రకాల నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

● జీతం ఎప్పుడు వస్తుందో....

ఇచ్చేదే అరకొర జీతం.. అదైనా సరిగా ఇస్తారా అంటే అదీ లేదంటున్నారు ఉద్యోగులు. ఐదారు నెలలకోసారి జీతం వస్తోందని చెబుతూ ఆవేదన చెందుతున్నారు. 2020 డిసెంబరు 4న అమల్లోకి వచ్చిన హెచ్ఆర్ పాలసీ ప్రకారం సొసైటీ లాభ నష్టంతో పని లేకుండా ఉద్యోగుల జీతాల చెల్లింపులకు డిస్ట్రిక్ట్ లెవల్ సపోర్ట్ ఫండ్ ఏర్పాటు చేయాలి. కానీ ఇంతవరకు అది అమలు కావటం లేదు. అలాగే ఉద్యోగులకు బదిలీలు వంటి ఇతర ప్రయోజనాలు చేకూర్చే డిస్ట్రిక్ట్ లెవల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ కమిటీని కూడా గత ప్రభుత్వం ఏర్పాటు చేయలేదు. కమిటీ లేనందు వల్ల ఉద్యోగుల బదిలీ వ్యవహారంలో తీవ్ర గందరగోళం ఏర్పడుతోంది.

● కష్టం వీళ్లది.. వ్యాపారం వాళ్లది..

గ్రామాల్లో రైతాంగానికి ఎనలేని సేవలు అందించే సొసైటీలను బలోపేతం చేసేందుకు అనేక అవకాశాలున్నా పాలకులు పట్టించుకోవటం లేదన్న భావన ఉద్యోగుల్లో ఉంది. వాస్తవానికి సొసైటీ నుంచి ఇచ్చే ప్రతి అప్పులో 10 శాతం షేర్ ధనాన్ని మినహాయిస్తారు. ఉదాహరణకు ఒక రైతుకు రూ. 10 లక్షలు ఋణం ఇస్తే అందులో రూ.లక్ష షేర్ ధనం కింద మినహాయిస్తారు. ఇలా ప్రతి సొసైటీలో షేర్ ధనం కింద రూ. 2.50 కోట్ల నుంచి రూ. 5 కోట్ల వరకు నిల్వలు కనిపిస్తాయి. అయితే ఆ ధనాన్ని ఆప్కాబ్ 50 శాతం, జిల్లా బ్యాంకులు 50 శాతం తీసుకొని బయట వడ్డీ వ్యాపారం చేస్తాయి. షేర్ ధనాన్ని మూడు భాగాలు చేసి సొసైటీలకు కొంత కేటాయిస్తే ఆర్థికంగా బలోపేతం అవుతాం కదా అని ఉద్యోగ సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. అలాగే రైతులకు కేవలం సహకార సంఘాల్లో మాత్రమే రుణాలు ఇవ్వాలని నిబంధనలు ఉండగా, దాన్ని తుంగలో తొక్కి ఆప్కాబ్, జిల్లా బ్యాంకు కూడా నేరుగా రుణాలు ఇవ్వటం సొసైటీల మనుగడను ప్రశ్నార్థకం చేస్తోంది.

● సమస్యలు పరిష్కరించాలి



సొసైటీల్లో పనిచేసే ఉద్యోగుల పరిస్థితి అగమ్య గోచరంగా ఉంది. జీవో 36ను వెంటనే అమలు చేయకపోతే సమస్యలు మరింత పెరిగే అవకాశం ఉంది. హెచ్ఆర్ పాలసీని కూడా వెంటనే అమలు చేయాలి. సీఎం చంద్రబాబు ఈ విషయంపై దృష్టి సారించాలి.

-మొవ్వా వెంకటేశ్వరరావు,
సహకార ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షుడు

పులిచింతల సమాచారం

అచ్చంపేట, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): పులిచింతల ప్రాజెక్టులో మంగళవారం 41.05 టీఎంసీల నీటి నిల్వ ఉన్నట్టు పులిచింతల ప్రాజెక్టు ఏఈ రాజు తెలిపారు. పవర్ జనరేషన్ ద్వారా మూడువేల క్యూసెక్కులు, లీకుల ద్వారా నాలుగు వందల క్యూసెక్కులు, మొత్తం 3,400 క్యూసెక్కులు దిగువ కృష్ణకు విడుదల చేస్తున్నారు.

గుంటూరు మీదగా ఎనిమిది ప్రత్యేక రైళ్లు

గుంటూరు, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): సంక్రాంతి పండుగ సెలవుల రద్దీ దృష్ట్యా ప్రయాణికుల సౌకర్యార్థం గుంటూరు మీదు గా ఎనిమిది ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే సీపీఆర్‌వో ఏ శ్రీధర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైలు నంబరు 08511 విశాఖపట్టణం-చర్లపల్లి స్పెషల్.. జనవరి 10, 12, 17, 19వ తేదీల్లో సాయంత్రం 5.30కి బయలుదేరి గుంటూరు మీదుగా మరుసటి రోజు ఉదయం 8.15కి చర్లపల్లి చేరుకుంటుందన్నారు. రైలు నంబరు 08512 చర్లపల్లి-విశాఖపట్టణం స్పెషల్.. జనవరి 11, 13, 18, 20వ తేదీల్లో మధ్యాహ్నం 3.30కి బయలుదేరి గుంటూరు మీదుగా మరుసటి రోజు ఉదయం 7 గంటలకు విశాఖపట్టణం చేరుకుంటుందన్నారు.

సారస్ మస్కట్ గుంటూరు మిరపకాయ

● జనవరి 6 నుంచి 18 వరకు నిర్వహణ ● కలెక్టర్ తమీమ్ అన్సారియా

(గుంటూరు సిటీ,ఆంధ్రజ్యోతి)
భారతదేశం భిన్న సంస్కృతుల, వివిధ ప్రాంతాల పద్ధతులను ప్రతిబింబించేలా నిర్వహించనున్న సేల్ ఆఫ్ ఆర్టికల్స్ ఆఫ్ రూరల్ ఆర్టిసన్స్ సొసైటీ (సారస్) కార్యక్రమ మస్కట్‌గా గుంటూరు మిరపకాయను ఎంపిక చేసినట్లు కలెక్టర్ తమీమ్ అన్సారియా తెలిపారు. మంగళ వారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సారస్ మస్కట్‌ను తమీమ్ అన్సారియా విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సారస్‌ను రాష్ట్ర పేదరిక నిర్మూలన సంస్థ సౌజన్యంతో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ నిర్వహిస్తోందని తెలిపారు. సారస్ ప్రదర్శన కార్యక్రమం జనవరి 6వ తేదీ నుంచి 18వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గుంటూరు పట్టణంలో నర్సరావుపేట రహదారిలో రెడ్డి కళాశాల ఎదురుగా ఉన్న స్థలంలో ప్రదర్శనశాలలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో ఇటువంటి కార్యక్రమం జరగడం ఇదే మొదటిసారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలకు ఉచిత ప్రవేశం, పార్కింగ్ సదుపాయం ఉందన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి ఆయా సంస్కృతులు ప్రతిబింబించేలా చేనేతలు, హస్తకళలు, ఇతర సామగ్రిని ప్రదర్శించి విక్రయిస్తారని తెలిపారు. 600 మందికి పైగా చేనేత, హస్త కళాకారులు, సాంస్కృతిక కళాకారులు వస్తున్నారని, 250కు పైగా ప్రదర్శనశాలలు ఏర్పాటు చేస్తున్నారన్నారు. హ్యాండ్లూమ్స్, హ్యాండిక్రాఫ్ట్స్, చీరలు, షాల్స్, కార్పెట్లు, బెడ్‌షీట్‌లు, వెదురు, లోహ, గాజు ఉత్పత్తులు, సాంప్రదాయ, ఆర్గానిక్ ఆహార పదార్థాలు, ఆభరణాలు, గృహ అలంకరణ వస్తువులు, ఆహార పదార్థాలు వంటి ఉత్పత్తులు, విమెన్, ఎకో ఫ్రెండ్లీ వస్తువుల ప్రదర్శన, విక్రయం జరుగుతుందన్నారు. ఈ మినీ భారత సమ్మేళనంలో గుంటూరు సంస్కృతి, సంప్రదాయాలు, చారిత్రక విశేషాలు తెలియజేసి జిల్లా విశిష్టతను చాటి చెప్పేందుకు వేదికగా మలచాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజావలి, తెనాలి సబ్ కలెక్టర్ సంజన సింహా, రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస రావు, డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ టి.విజయ లక్ష్మి పాల్గొన్నారు.



జాతీయస్థాయి ప్రదర్శన సారస్ మస్కట్‌ను విడుదల చేస్తున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

స్వచ్ఛ రథం ప్రజలకు చేరువ కావాలి

● ఎంపీడీవోలతో సీఈవో సమీక్ష

గుంటూరు సిటీ, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశ పెట్టిన స్వచ్ఛ రథం కార్యక్రమం ప్రజలకు చేరువ య్యేలా ఎంపీడీవోలు చర్యలు చేపట్టాలని గుంటూరు జిల్లా పరిషత్ సీఈవో వీర్ల జ్యోతి బసు ఆదేశించారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో అమలవుతున్న స్వచ్ఛ రథం కార్యక్రమంపై మంగళవారం ఆయన సమీక్ష నిర్వహించారు. డిప్యూటీ ముఖ్యమంత్రి, పంచాయతీ రాజ్ డైరెక్టర్ ప్రత్యేక ఆలోచనతో రూపుదిద్దుకున్న స్వచ్ఛ రథం వల్ల ప్రజలకు ఎంతో మేలు చేకూరటంతో పాటు, ప్లాస్టిక్ సమస్యకు పరిష్కారం దొరుకుతుందన్నారు. ఇంట్లోని పనికిరాని వస్తువులను తీసుకొని అవసరమైన నిత్యావసర వస్తువులను ఇచ్చే కార్యక్రమంపై ఎంపీడీవోలు ప్రతి రోజూ సమీక్ష నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాలోని పది మండలాలకు చెందిన ఎంపీడీవోలు పాల్గొన్నారు.


ఉమ్మడి జిల్లాలోని ఎంపీడీవోలతో సమీక్ష నిర్వహిస్తున్న సీఈవో వీర్ల జ్యోతి బసు

పంచాయతీరాజ్ కమిషనర్ వీడియో కాన్ఫరెన్స్...

ఉమ్మడి గుంటూరు జిల్లాలోని జిల్లా పరిషత్ అధికారులు, డివిజనల్, పంచాయతీ రాజ్ అధికారులు, ఎంపీడీవోలతో పంచాయతీ రాజ్ కమిషనర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఉమ్మడి జిల్లాలోని ఎంపీడీవోలు ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు గుంటూరు వచ్చారు. గుంటూరు రూరల్ మండల పరిషత్‌లో జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో సీఈవో జ్యోతి బసుతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

జనవరి 8న జిల్లా పరిషత్ సమావేశం

ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం జనవరి 8వ తేదీన నిర్వహించనున్నారు. అదే రోజు ఉదయం 9.30 గంటలకు 1,7 స్థాయి సం ఘాల సమావేశం కూడా జరగనుంది. స్థాయి సంఘాల సమావేశం ముగిసిన తర్వాత సాధారణ సమావేశం ఆరంభం కానున్నట్లు అధికారులు వెల్లడించారు.

గ్రామ డీనోటిఫైపై యథాతథస్థితి

● హైకోర్టు స్పష్టీకరణ.. కౌంటర్ దాఖలుకు ఆదేశం

అమరావతి, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): పల్నాడు జిల్లా గురజాల నగర పంచాయితీ నుంచి జంగమేశ్వరపురం గ్రామపంచాయితీని డీనోటిఫై చేసే విషయంలో యథాతథస్థితిని పాటించాలని నగర పంచాయితీ కమిషనర్, ఛైర్మన్‌లను మంగళవారం హైకోర్టు ఆదేశించింది. ఈ వ్యవహారంపై పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని వారిని ఆదేశించింది. తదుపరి విచారణను జనవరి 6కి వాయిదా వేసింది. ఈ మేరకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్. హరినాథ్ మధ్యంతర ఉత్తర్వులి చ్చారు. గురజాల నగర పంచాయితీ నుంచి జంగమేశ్వరపురం గ్రామపంచాయితీని డీనోటిఫై చేసేందుకు వీలుగా నగరపంచాయితీ పాలక మండలి తీర్మానం చేసి కలెక్టర్‌కు పంపించడాన్ని సవాల్ చేస్తూ కౌన్సిలర్ పుణ్యమయి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. గ్రామపంచాయితీని డీనోటిఫై చేసే విషయంలో అధికారులు చట్టని బంధనలు అనుసరించలేదన్నారు. పాలక మండలి సమావేశానికి హాజరుకాకుండా అడ్డుకున్నారని వివరించారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.6.60 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	152, 161, 172
చికెన్ విత్ స్కిన్(కిలో)	290.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	300.00

మిర్చియార్డు సమాచారం

(మంగళవారం ధరలు)

వచ్చిన బస్తాలు	51,142
అమ్మకాలు	48,979
నిల్వ	13,223

నాన్ ఏసీ కామన్ వెరైటీ		
334	10000	17000
నెంబరు. 5	12000	15300
273	---	----
341	11000	17200
4884	----	----
సూపర్ 10	----	----
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ		
తేజ	10000	16500
షార్క్-1	-----	----
బ్యాడిగి	11000	17000
దేవనూరు డీలక్స్	11000	17600
ఆర్మూరు	10000	13000
ఏసీ కామన్ వెరైటీ		
334	10500	16700
నెంబరు. 5	11000	15000
273	----	----
341	11000	16500
4884	12000	14200
ఏసీ స్పెషల్ వెరైటీ		
తేజ	10000	14800
బ్యాడిగి 355	10000	16800
దేవనూరు డీలక్స్	12000	17000
తాలుకాయలు	5000	7700

ఆంధ్రజ్యోతి DAILY CLASSIFIEDS

ఉద్యోగావకాశాలు

➡ TATA కంపెనీ లో లైఫ్ & హెల్త్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ మరియు టీమ్ లీడర్స్ కావలెను. మీ శ్రమకు తగిన ఆదాయం + ఫారిన్ ట్రిప్స్ కలవు. సంప్ర॥ 94908 66938. AJG-239739

➡ ఇంటి పని, ఆవులు, గేదెలు, డ్రైవింగ్, ఆర్గానిక్ వ్యవసాయం తెలిసిన వారు కావలెను. పాలు పితుకుట & డ్రైవింగ్ వచ్చిన వారికి ప్రాధాన్యత ఉచిత వసతి + ఆకర్షణీయమైన జీతము. ఫోన్ : 9848132048. RK-646

రియల్ ఎస్టేట్

➡ నూతన సంవత్సర శుభాకాంక్షలు, గుంటూరు జిల్లాలో శ్రీ భ్రమరాంబపురం కాలనీ & జనచైతన్య ప్లాట్స్ & UDA అప్రూవ్డ్ ప్లాట్స్ & పొలములు. అ/కొ. స్పాట్ రిజిస్ట్రేషన్ మీ లతీష్ గౌడ్, సెల్ : 9848986831 SJAA-347

PLOT FOR SALE

➡ గుంటూరు నుండి 6 కి.మీ. బుడంపాడు మెయిన్ రోడ్డు దగ్గరలో వెంచర్స్. 40 అ. 33అ. రోడ్లు, కరెంట్ సౌకర్యం. స్పాట్ రిజిస్ట్రేషన్. గజం 9వేలు, 15 వేలు మాత్రమే. సంప్ర॥ 83175 28192. AAA-10360

CHANGE OF NAME

➡ I, SHAIK MOHAMMAD ABDUL FARUK (Old Name), H/o. SHAIK RESHMA BEGUM, Resident at S/o Fareed, D.No. 10-8-46, Arundalpet, Narasaraopet-522601, A.P., I have changed my name as SHAIK MAHAMAD ABDUL FARUK (New Name), H/o. SHAIK RESHMA BEGUM, Hearafter my name is known as SHAIK MAHAMAD ABDUL FARUK (New Name), H/o SHAIK RESHMA BEGUM. AJG-249398

CHANGE OF SURNAME

➡ I, PICHUKA KIRAN KUMAR, (Aadhaar No. 9389 7967 4980 & PAN No. BUCPP6583N) S/o. Pichuka Vithaleswara Rao, Occupation: Self Employment, R/o. Quarter No. A11, Police Quarters, Vidya Nagar 2nd Lane, Guntur-522007. Andhra Pradesh has a SURNAME called "PITCHUKA KIRAN KUMAR" (Old), now that SURNAME changed to "PICHUKA KIRAN KUMAR" for all future purposes. AJG-GNT3

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనల కొరకు
ఈ క్రింది నెంబరును సంప్రదించగలరు
99854 03281
సమయం : ఉ॥ 10:00 గం॥ల నుండి సా॥ 06:00 గం॥ల వరకు (సోమవారం నుండి శనివారం వరకు)

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడీవీటి

సదా మీ సేవలో



అతికొద్దికాలంలోనే అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతి కి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా!

ఈ ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి చెబితే చాలు మా సిబ్బంది తక్షణం మీకు పత్రిక అందే ఏర్పాటు చేస్తారు. అంతేకాదు. పత్రిక పంపిణీలో మీరు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా ఫోన్ చేసి చెప్పవచ్చు, మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా ఉంటారు.

గుంటూరు 1 టౌన్	97036 18725
గుంటూరు 2 టౌన్	99854 01056
తెనాలి	99854 11202
నరసరావుపేట	99854 11206
బాపట్ల	99663 35084
పిడుగురాళ్ల	93909 05725
మంగళగిరి	93986 73618
అమరావతి	95027 86195
పొన్నూరు	97042 99094
రేపల్లె	99854 12254
చిలకలూరిపేట	91103 23914
వినుకొండ	99662 50266
మాచర్ల	88861 19952
సత్తెనపల్లి	97048 67908
ప్రత్తిపాడు	63004 34285

సర్క్యులేషన్ మేనేజర్: 99854 11214
ఇట్లు: బ్రాంచ్ మేనేజర్

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) A Government of India Undertaking | సిండికేట్ Syndicate

ఎ ఆర్ ఎమ్ బ్రాంచ్, సర్కిల్ ఆఫీసు, డి.నెం. 54-15-4బి, క్రింది అంతస్తు, లక్ష్మి అవెన్యూ, శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ, రింగ్ రోడ్డు, విజయవాడ ఎపి-520008, ఫోన్: 8331011695, ఇ-మెయిల్: armvij@canarabank.com

స్థిరాస్తుల అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తులు అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన. కెనరా బ్యాంక్ ఎ.ఆర్.ఎం బ్రాంచ్ విజయవాడ వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) చెల్లించవలసిన క్రింద పేర్కొన్న బకాయి మొత్తంను రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్ సంబంధిత బ్రాంచ్‌ల అధీకృత అధికారిచే భౌతిక స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ఛార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను తేది 20.01.2026 న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని యావన్మంది ప్రజానీకానికి మరియు ముఖ్యంగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు మరియు హామీదారులకు తెలియజేయడమైనది. బ్యాంకు వారి పరిజ్ఞానం మేరకు తాకట్టు రుణభారాలు లేని స్థిరాస్తుల వివరములు.

ఇ-వేలం తేది & సమయం: 20.01.2026, మ॥ 2.00 గం.ల నుండి సా॥ 4.00 గం.ల వరకు (అమ్మకం ముగిసేవరకు ప్రతి 5 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)
ధరావత్తు సమర్పించుటకు ఆఖరి తేది: 20.01.2026, మ॥ 12.00 గం॥ల లోపు

రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును M/s. పిఎస్‌బి అలియన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (baanknet) పోర్టల్ యొక్క ఇ-వ్యాలెట్‌లో నేరుగా గాని లేదా ఆ పోర్టల్‌లో చలానా జెనరేట్ చేసుకొని చలాన్‌లోని ఖాతా వివరములకు ధరావత్తును RTGS/NEFT ద్వారా తేది: 20.01.2026, మ॥ 12.00 గం.ల లోపుగా పొందుపరిచి జమచేయాలి.

క్ర. నెం	ఋణగ్రహీత / హామీదారులు & బ్రాంచ్ వివరములు (అన్ని ఖాతాలు ఎ.ఆర్.ఎం బ్రాంచ్ విజయవాడకు బదిలీ చేయడమైనవి)	తనఖాలో ఉన్న ఆస్తి వివరములు	రిజర్వు ధర (రూ.లో)	ఇ.ఎం.డి (రిజర్వు ధరలో 10%)
1	మధునగర్ బ్రాంచ్ శ్రీమతి శాంతి గొట్టిముక్కల మరియు నవ్య గంటా. తేది 24.12.2025 నాటికి బకాయి మొత్తం: రూ. 72,22,098.04 + వడ్డీ + ఇతర ఖర్చులు.	షెడ్యూల్-ఎ: గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్ జిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, నల్లపాడు గ్రామం, డి.నెం. 403/C, ప్లాట్ నెం.10A, 11,12,13,14, సమీప డి.నెం. 3-73/2 లో మొత్తం 1200 చ॥గ॥ల స్థలంలో 470 చ॥గ॥ల స్థలంలోని అభయ రెసిడెన్సి అనే పేరు గల అపార్ట్‌మెంట్. డాక్యుమెంట్ నెం.2920/2020. హద్దులు డీడ్ ప్రకారం. షెడ్యూల్-బి: ఐటమ్ నెం.1: పై షెడ్యూల్-ఎ ఆస్తిలో అభయ రెసిడెన్సీ అపార్ట్‌మెంట్ గ్రౌండ్ ఫ్లోర్ లోని ఫ్లాట్ నెం. 101 విస్తీర్ణం 625 చ॥అ॥ (ఉమ్మడి ఏరియా కలుపుకుని), కరెంట్ కన్స్యూమర్ కనెక్షన్ ఎస్.సి. నెం.1113819005225 మరియు అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు ఉమ్మడి వాటా 23.5 చ॥గ॥ లేదా 19.64 చ॥మీ॥. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 13,98,000/-	రూ. 1,39,800/-
	ఐటమ్ నెం.2: పై షెడ్యూల్ ఎ ఆస్తిలో అభయ రెసిడెన్సీ అపార్ట్‌మెంట్ (గ్రౌండ్ ఫ్లోర్ లోని ఫ్లాట్ నెం. 102 విస్తీర్ణం 625 చ॥అ॥ (ఉమ్మడి ఏరియా కలుపుకుని), కరెంట్ కన్స్యూమర్ కనెక్షన్ ఎస్.సి. నెం.1113819005225 మరియు అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు ఉమ్మడి వాటా 23.5 చ॥గ॥ లేదా 19.64 చ॥మీ॥. హద్దులు డీడ్ ప్రకారం.		రూ. 13,98,000/-	రూ. 1,39,800/-

ఆస్తి తనిఖీ తేది & సమయం: 10.01.2026, ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల వరకు.
అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనలకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్ ఎ.ఆర్.ఎం బ్రాంచ్, విజయవాడ అధీకృత అధికారి గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్: 8331011695.
* బ్యాంకుకు తెలిసిన/తెలియని బకాయిలు/టాక్స్‌లు ఏవైనా ఉన్నచో అవి వేలం కొనుగోలుదారే భరించాలి మరియు తుది బిడ్ మొత్తంతోపాటు అవి కూడా చెల్లించవలసి ఉంటుంది.
బిడ్డర్లు తమ ఆఫర్‌లను, ఆస్తి రిజర్వు ధర 25 లక్షల వరకు ఉన్నవాటికి రూ. 10,000/- గుణింపులో హెచ్చించవలెను. రిజర్వు ధర 25 లక్షల నుండి 50 లక్షల వరకు ఉన్నవాటికి రూ. 25,000/- గుణింపులో హెచ్చించవలెను రిజర్వు ధర 50 లక్షల నుండి 100 లక్షల వరకు ఉన్నవాటికి రూ. 50,000/-గుణింపులో హెచ్చించవలెను మరియు రిజర్వు ధర 100 లక్షల కన్నా ఎక్కువ ఉన్నట్లయితే రూ. 1,00,000/- గుణింపులో హెచ్చించవలెను. 'ఆన్‌లైన్' వేలం ముగిసేలోపు అత్యధిక బిడ్ (రిజర్వు ధర కన్నా ఎక్కువ) సమర్పించిన బిడ్డర్ విజయవంతమైన బిడ్డర్‌గా ప్రకటించబడతారు.
ఇ-వేలం విధానం, నియమ నిబంధనల కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్(baanknet), వెబ్‌పోర్టల్ https://baanknet.com/eauction-psb హెల్ప్‌డెస్క్: 7046612345/6354910172/8291220220/9892219848 / 8160205051, ఇ-మెయిల్: support.baanknet@psballiance.com

తేది: 26.12.2025, ప్రదేశం: విజయవాడ
సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

గుంటూరు సిటీ వార్తలు

◆ గుంటూరు తూర్పు ◆ పశ్చిమ

ఆంధ్రజ్యోతి
దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
సంప్ర॥ 99854 11213 99854 11225 | 99854 01877 99854 04047 99854 01614

'దాక్షిణ్య' సేవలు స్ఫూర్తిదాయకం : ఎమ్మెల్యే నసీర్


వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే నసీర్, పక్కన వ్యవస్థాపకుడు టీవీ రావు

గుంటూరు, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): సమాజంలోని మానసిక దివ్యాంగులకు దాక్షిణ్య సంస్థ అందిస్తున్న సేవలు అభినందనీయమని తూర్పు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ కొనియాడారు. స్వర్ణభారతినగర్ సమీపంలోని దాక్షిణ్యలో సంస్థ 30 వార్షిక వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకుడు ఉగ్గిరాల సీతారామయ్య, దాక్షిణ్య సంస్థల వ్యవస్థాపకుడు డాక్టర్ టీవీ రావు, కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నూరు శాతం ఇంటింటా చెత్త సేకరణ చేపట్టాలి : కమిషనర్

గుంటూరు కార్పొరేషన్, డిసెం బరు 30 (ఆంధ్రజ్యోతి) : నగరంలో నూరుశాతం ఇంటింటి చెత్త సేకరణ చేపట్టాలని నగర కమిషనర్ పులి శ్రీనివా సులు స్పష్టం చేశారు. ఆర్టీసీ కాలనీ, రెడ్ల బజార్, బాలాజీ నగర్, యాదవ బజార్ ప్రాంతాల్లో పారిశుధ్య, అభివృద్ధి పనులను మంగళవారం పరిశీలించి సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. కమిషనర్ మాట్లాడుతూ రెడ్ల బజార్‌లో స్థానికులతో మాట్లాడి పారిశుధ్య విధుల్లో నిర్లక్ష్యంగా ఉన్నారని గుర్తించి కార్మికులు, శానిటేషన్ కార్యదర్శిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు. పర్యటనలో ఎంహెచ్‌ఓ డాక్టర్ లక్ష్మీనారాయణ, డీఈఈ హనీఫ్, ఎస్ఎస్ సాంబయ్య, అయూబ్ ఖాన్, పట్టణ ప్రణాళిక అధికారులు, సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు పాల్గొన్నారు.

బ్యాంకు ఉద్యోగుల నిరసన

గుంటూరు, డిసెంబరు 30(ఆంధ్రజ్యోతి): దేశంలో 9 బ్యాంకు ఉద్యోగుల సంఘాలు వారి డిమాండ్లలో భాగంగా మంగళవారం యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంకు యూనియన్స్ (యూఎఫ్‌బీయూ) తరుపున జిల్లా కేంద్రాల్లో బ్యాంకు ఉద్యోగులు పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. బ్యాంకుల్లో అన్ని విభాగాల్లో తగిన రిక్రూట్‌మెంట్, వారానికి ఐదు రోజుల పనిదినాలు, ఆఫీసర్ డైరక్టర్‌ల పోస్టుల భర్తీకి కూడా యూఎఫ్‌బీయూ డిమాండ్ చేస్తున్నట్లు గుంటూరు మాడ్యూల్ ఎస్‌బీఐ ఆఫీసర్స్ అసోసియేషన్ చీఫ్ రీజనల్ కార్యదర్శి కేఆర్‌వీ జయకుమార్ తెలిపారు. ఎస్‌బీఐ స్టాఫ్ యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ కె.కోటిరెడ్డి, ఏజీఎస్ వి నరేంద్రకుమార్, రంగసాయి, పి కిషోర్, యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఇ రవిచంద్రారెడ్డి, జిల్లా కన్వీనర్ మహమ్మద్ సయ్యద్ బాషా, ఎమ్ రాంబాబు, పీ కళ్యాణ్, రామకృష్ణ, ఎమ్ సాంబశివరావు తదితరులున్నారు.

స్వచ్ఛమైన గాలి, నీరు ప్రతి పౌరుని హక్కు

● జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి సయ్యద్ జియావుద్దీన్

గుంటూరు(తూర్పు), డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ నెంబరు 21 ప్రకారం స్వచ్ఛమైన గాలి, నీరు ప్రతి పౌరుడి మౌలిక హక్కు అని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి సయ్యద్ జియావుద్దీన్ అన్నారు. రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు కోర్టు ఆవరణలో మంగళవారం జిల్లా న్యాయసేవాధికార సంస్థ, కాలుష్య నియంత్రణ బోర్డు గుంటూరు సంయుక్త ఆధ్వర్యంలో పాన్ ఇండియా పర్యావరణ చట్టపరమైన అక్షరాస్యత-సమాజ రక్షణ కొరకు చొరవ అనే అంశంపై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పర్యావరణ ఇంజనీరు ఎండీ నజీనా బేగం, జీఎంసీ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్, నగర పర్యావరణ ఇంజనీరు అనిల్, న్యాయవాదులు కట్టా కాళిదాసు, వసుమతి పూర్ణిమా పాల్గొన్నారు.

ఎన్‌టీఏ డైరీని ఆవిష్కరించిన సీఎం

గుంటూరు (విద్య), డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): నోబుల్ టీచర్స్ అసోసియేషన్ (ఎన్‌టీఏ) ఆధ్వర్యంలో నూతనంగా రూపొందించిన డైరీని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంగళవారం సచివాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో నోబుల్ టీచర్స్ అసోసి యేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కోండూరు శ్రీనివాసరాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొనిగల హైమారావు, రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి జె.శ్రీనివాసరావు, నాయకులు సంపత్ వెంకట రమణ, మూడే శ్రీరాములు నాయక్ పాల్గొన్నారు.

రైతులకు పారదర్శకంగా రుణాలివ్వాలి : మక్కెన

గుంటూరు, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): రైతులకు పారదర్శకంగా రుణాలు అందించాలని జిల్లా కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు అధికారులకు సూచించారు. గుంటూరు బ్రాడీపేటలోని ఎన్‌టీఆర్ సహకార భవన్‌లో మంగళవారం పాలకవర్గ సమావేశంలో ఆయన ప్రసంగించారు. డిపాజిట్లు పెంచటంతో పాటు రైతులకు సకాలంగా రుణాలందించాలని అన్నారు. 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆప్కాబ్ డీజీఎం బాలాజీరావు, నాబార్డ్ డీడీఎం శరత్, సీఈవో వీవీఎస్ ఫణికుమార్, పలువురు అధికారులున్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

గుంటూరు, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సీఐడీ డీఎస్పీ సునీల్ అన్నారు. మంగళవారం గుంటూరు వైద్య కళాశాలలో విద్యార్థులకు "డిజిటల్ సేఫ్టీ, ఆన్‌లైన్ ఫ్రాడ్స్, సైబర్ క్రైమ్స్"పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డీఎస్పీ సునీల్ మాట్లాడుతూ, ఆన్‌లైన్ లావాదేవీల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు.

గంజాయి కేసులో నిందితుడి అరెస్టు

గుంటూరు, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): గంజాయి కేసులో నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేసి అతని నుంచి 2 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం తన కార్యాలయంలో పశ్చిమ డీఎస్పీ అరవింద్ నిందితుడిని మీడియా ఎదుట హాజరు పరచి వివరాలు వెల్లడించారు. నగరంపాలెం పోలీస్ స్టేషన్‌లో రౌడీషీట్ ఉన్న వాసిమళ్ళ వంశీకృష్ణ అతని స్నేహితులు ఈ ఏడాది అక్టోబరులో విశాఖపట్నం ఏజెన్సీ ప్రాంతానికి వెళ్లి మూడు కిలోల గంజాయి కొనుగోలు చేసి గుంటూరు వచ్చారు. అందులో వంశీకృష్ణ రెండు కిలోల గంజాయి తన వద్ద ఉంచుకోగా, మిగిలిన దానిని ఇతరులు పంచుకున్నారు. కృష్ణబాబు కాలనీ గడ్డి పొలాల వద్ద గంజాయిని విక్రయించేందుకు వచ్చిన సమయంలో పోలీసులు వంశీకృష్ణను పట్టుకున్నారని డీఎస్పీ తెలిపారు. ఈ సమావేశంలో నగరంపాలెం ఎస్సై రాంబాబు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

చికిత్స తీసుకోకున్నా బీమా క్లెయిమ్

గుంటూరు, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): తాను ఓ ఆసుపత్రిలో ఎటువంటి చికిత్స తీసుకోకున్నా ఇన్సూరెన్స్ క్లెయిమ్ చేసిందని, ఆ ఆసుపత్రిపై చర్యలు తీసుకోవాలని బాధిత న్యాయవాది డీఎంహెచ్‌వో విజయలక్ష్మికి ఫిర్యాదు చేశారు. కోబాల్డ్‌పేటకు చెందిన బాధిత న్యాయవాది షేక్ నైనా మాట్లాడుతూ, ఓ ఆసుపత్రికి తాను ఎప్పుడూ చికిత్సకు వెళ్లకపోయినా, ఆసుపత్రి అధికారులు మోసపూరితంగా తప్పుడు ఇన్ పేషెంట్ అడ్మిషన్ రికార్డులను సృష్టించారని తెలిపారు. తన ఆధార్, పాన్ కార్డ్ వివరాలను చట్టవిరుద్ధంగా సేకరించి దుర్వినియోగం చేసి తన పేరిట బీమా క్లెయిమ్ చేశారని ఆరోపించారు.

మత్తు చెర నుంచి బాలుడికి విముక్తి

గుంటూరు, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): జేకేసి కాలేజ్‌లో ఈగల్ టీం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఈగల్ చీఫ్, ఐజీపీ అకే రవికృష్ణ మాట్లాడారు. ఆ కళాశాల విద్యార్థిని ఐజీ ప్రసంగంతో ప్రేరణ పొంది సొల్యూషన్ మత్తుకు బానిసైన తన మైనర్ తమ్ముడిని ఆ చెర నుంచి విముక్తి కల్పించేందుకు తన తల్లికి చెప్పి 1972కు సమాచారం అందించింది. గుంటూరు ఈగల్ సెల్ సిబ్బంది వారి నివాసానికి చేరుకొని బాలుడికి కౌన్సెలింగ్ నిర్వహించారు. అనంతరం గుంటూరు నవజీవన్ బాల భవన్ కోఆర్డినేటర్ ఎన్జీవో కవిత సహకారంతో బాలుడిని మంగళగిరి ఎన్ఆర్ఐ హాస్పిటల్‌కు తరలించారు.

గుర్తు తెలియని యువకుడి అనుమానాస్పద మృతి

గుంటూరు, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి) : లాలుపురం రోడ్డులో గుర్తు తెలియని యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. 29న రాత్రి గుంటూరులోని కృష్ణబాబు కాలనీలోని సుబ్రహ్మణ్యేశ్వర ఆలయం సమీపంలోని 30-35 సంవత్సరాల వయస్సు గల మృతదేహాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు.

ఉల్లాస్ అక్షర ఆంధ్రను సమర్థవంతంగా నిర్వహించాలి

● కలెక్టర్ తమీమ్ అన్సారియా


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

గుంటూరు(తూర్పు), డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని నిరక్ష రాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు నిర్వహిస్తున్న ఉల్లాస్ అక్షర ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్దేశిత లక్ష్యాలకు మేరకు సక్రమంగా నిర్వహించాలని కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా సూచించారు. కలెక్టరేట్‌లో మంగళవారం ఉల్లాస్ అక్షర ఆంధ్రపై మండల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషన ర్లు, సీఎంఎంలు, ఎంపీడీవోలు, ఏపీఎంలు, ఏపీవోస్‌తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆమె సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గుర్తించిన నిరక్షరాస్యులకు ఉల్లాస్ అక్షర ఆంధ్ర ద్వారా అక్టోబరు నుంచి శిక్షణ కార్యక్రమంను ప్రారంభించారన్నారు. వయోజన విద్యా డిప్యూటీ డైరక్టర్ ఆంజనేయులు మాట్లాడుతూ పట్టణ ప్రాంతాల్లో సీఎంఎంలు, గ్రామీణ ప్రాంతాల్లో ఏపీఎంలు, ఏపీవోస్‌లు ప్రతిరోజు తరగతుల నిర్వహణ పై వివరాలను ఖచ్చితంగా అందించేలా ప్రత్యేక అధికారులు పర్యవేక్షించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

పకడ్బంధీగా శిశు లింగ నిర్ధారణ పరీక్షల నిషేధ చట్టం అమలు

గుంటూరు మెడికల్, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో పీసీ పీఎన్‌డీటీ చట్టాన్ని పకడ్బంధీగా అమలు చేయాలని కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా ఆదేశించారు. కలెక్టరేట్‌లో మంగళవారం గర్భస్థ పూర్వ-గర్భస్థ శిశు లింగ నిర్ధారణ పరీక్షల నిషేధ చట్టం (పీసీ పీఎన్‌డీటీ) పై నిర్వహించిన జిల్లా స్థాయి సమావేశంలో ఆమె మాట్లాడారు. డీఎంహెచ్‌వో డాక్టర్ కే విజయలక్ష్మి మాట్లాడుతూ జిల్లాలో కొత్తగా 8 స్కానింగ్ కేంద్రాలు రిజిస్ట్రేషన్ కోసం, 14 కేంద్రాలు రిజిస్ట్రేషన్ రెన్యువల్ కోసం, రెండు కృత్రిమ గర్భధారణ చికిత్స కేంద్రాలు, ఒక సరోగసి సెంటర్ కూడా రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేసుకున్నట్లు ఆమె తెలిపారు. ఆయా కేంద్రాల రిజిస్ట్రేషన్‌కు, రెన్యువల్‌కు కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆమోదం తెలిపారు. జూమ్ మీటింగ్ ద్వారా పాల్గొన్న మూడవ అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జి సీహెచ్ వెంకట నాగశ్రీనివాసరావు మాట్లాడుతూ కొత్త స్కానింగ్ కేంద్రాలను తాను స్వయంగా పరిశీలిస్తానని తెలిపారు. సమావేశంలో కమిటీ సభ్యులు డీఐవో డాక్టర్ ఏ.శ్రావణ్‌బాబు, గైనకాలజిస్ట్ డాక్టర్ అనిత, ఐద్వా ప్రతినిధి అరుణ, ఐసీడీఎస్ పీడీ ప్రసూన, డీఎస్పీ శ్రీనివాసరెడ్డి, సీడ్స్ సంస్థ ప్రతినిధి ఫణి రాజేంద్ర, డిప్యూటీ డెమో ఎన్.వెంకటేశ్వర్లు, వాణి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పదో తరగతి కీలకం

గుంటూరు (విద్య), డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు పదో తరగతి అత్యంత కీలకమని కలెక్టర్ తమీమ్ అన్సారియా అన్నారు. ఉన్నత విద్యా, ఉద్యోగ అవకాశాలకు పది ఉత్తీర్ణతతోనే సాధ్యమని ఆమె పేర్కొన్నారు. మంగళవారం ఏటి అగ్రహారంలోని ఎస్‌కేబీఎం పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె పది విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ సలీం బాషా, ఎంఈవో ఖుద్దూస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఖాజావలి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉత్తర ద్వార దర్శనం... సకల పాప హరణం

● వైభవంగా నగరంలో ముక్కోటి వేడుకలు
● కిటకిటలాడిన వైష్ణవ దేవాలయాలు


స్థానిక బృందావన్‌గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక అలంకరణలో స్వామి వారు

గుంటూరు (తూర్పు), డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మంగళవారం నగరం లోని వైష్ణవ ఆలయాలు పండుగ శోభను సంతరించుకున్నాయి. అరండల్ పేట, బ్రాడీపేట, ఆర్ అగ్రహారం, బృందావన్‌గార్డెన్స్, శ్రీ రామనామక్షేత్రం, విద్యానగర్, వికాస్‌నగర్, గోరంట్ల, అన్నపూర్ణనగర్, మల్లారెడ్డి నగర్ తదితర ప్రాంతాల్లోని వైష్ణవ ఆలయాలను ప్రత్యేక్యంగా అలంకరించారు. మూలవి రాట్‌కు విశేషాభిషేకాలు, అర్చనలు, అలంకరణలు చేశారు. వేకువజాము నుంచే ఉత్తర ద్వార దర్శనానికి భక్తులు బారులు తీరారు. దీంతో ఆలయాలు కిటకిట లాడాయి. అర్చకులు ఉత్సవమూర్తుల్ని ప్రత్యేక్యంగా అలంకరించి పూజలు నిర్వహించారు. పలు దేవాలయాల వద్ద ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు, అన్న దాన వితరణ జరిగింది. స్వామి వారిని పలు వురు ప్రజా ప్రతినిధు లు, అధికారులు దర్శించుకొని ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. కార్యక్రమాలను పాలకవర్గ కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

● గుంటూరు, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): స్థానిక శ్రీనివాసరావుపేటలోని శ్రీ రాజ్యలక్ష్మి, గోదాదేవి సమేత వైకుంఠ శ్రీనివాసమూర్తి దేవాలయంలో భక్తులు ఉత్తర ద్వారం నుంచి ఆలయంలోకి ప్రవేశించి స్వామి దర్శనం చేసుకొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ కావటి మనోహర్‌నాయుడు, ఆలయ కమిటీ నాయకులు నిమ్మల రమణ, పెద్దిశెట్టి వెంకటేశ్వరరావు (బాబు), సుబ్రహ్మణ్యేశ్వరరావు, తోట రామకృష్ణ, తోట సాయి, రేజేటి రమ్య తదితరులు పాల్గొన్నారు.


అన్నపూర్ణనగర్‌లోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామికి ప్రత్యేక పూజలు

● గుంటూరు కార్పొరేషన్, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి) : ముక్కోటి ఏకాదశి సందర్భంగా గుంటూరు లాలాపేటలో ఉన్న శ్రీ పద్మావతి ఆండాల్ సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానం, కొత్తపేటలో ఉన్న శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి, శ్రీ జగన్నాథస్వామి దేవస్థానాల లో భక్తులు ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమాలను దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్, కార్యనిర్వాహణధికారి తల్లప్రగడ సుభద్ర పర్యవేక్షణలో లాలాపేట పోలీసుల ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు.


లాలాపేట వెంకటేశ్వర స్వామి


అరండల్‌పేట రంగనాయక స్వామి ఆలయంలో ప్రత్యేక అలంకరణలో స్వామి వారు

రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా పాలన : మాణిక్యరావు

గుంటూరు, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా పాలిస్తోందని టీడీపీ జిల్లా అధ్యక్షుడు పిల్లి మాణిక్యరావు అన్నారు. పార్టీ జిల్లా కార్యాలయంలో మంగళవారం తూర్పు ఎమ్మెల్యే నసీర్‌తో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వ విజయాలను చూసి వైసీపీ నాయకులు జీర్ణించుకోలేక అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక వైకాపా నేతలు అసూయతో మాట్లాడుతున్నారని విమర్శించారు. సమావేశంలో రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ ఛైర్మన్ మల్లేశ్వరరావు, చిట్టాబత్తిన చిట్టిబాబు, షేక్ హసన్ బాషా, కంచర్ల శివరామయ్య, శనక్కాయల రాజకుమారి, మద్దిరాల గంగాధర్ పాల్గొన్నారు.

సూపర్ స్పీడ్‌తో సూపర్ సిక్స్ హామీలు : మన్నవ

గుంటూరు, డిసెంబరు 30(ఆంధ్రజ్యోతి): సూపర్ స్పీడుతో సూపర్ సిక్స్ హామీలు అమలు చేస్తున్నామని ఏపీటీఎస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ అన్నారు. ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కూటమి పాలనలో ఈ ఏడాది రాష్ట్రంలో సంక్షేమం రెట్టింపైందన్నారు. అంతకు మించి అభివృద్ధి పనులు జోరందుకున్నాయని పేర్కొన్నారు. మాటలు చెప్పడం కాదు చేతల్లో చేసి చూపించడమే నిజమైన సుపరిపాలన అని నమ్మిన సీఎం చంద్రబాబు అని, నేడు కూటమి ప్రభుత్వంలో అలాంటి సుపరిపాలననే రాష్ట్ర ప్రజలకు అందిస్తున్నారన్నారు. ప్రజలకు నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ, వచ్చే ఏడాదిలో ప్రజలకు మరింత మంచి జరిగి, రాష్ట్రం మరింత సుభిక్షంగా ఉండాలని ఆ దేవుణ్ణి కోరుతున్నానని పేర్కొన్నారు.


విద్యార్థులతో కలిసి డ్యాన్స్ చేస్తున్న సినీ దర్శకుడు అనిల్ రావిపూడి

విజ్ఞాన్‌లో దర్శకుడు అనిల్ రావిపూడి సందడి

గుంటూరు (విద్య), డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్ యూనివర్సిటీలో సినీ దర్శకుడు అనిల్ రావిపూడి సందడి చేశారు. మెగాస్టార్ చిరంజీవి హీరోగా, విక్టరీ వెంకటేష్ కీలక పాత్రల్లో కలిసి నటిస్తున్న క్రేజీ ప్రాజెక్ట్ 'మన శంకర వరప్రసాద్ గారు' చిత్రంలోని "మెగా విక్టరీ మాస్ సాంగ్"ను మంగళవారం చిత్ర బృందం విజ్ఞాన్ యూనివర్సిటీలో అట్టహాసంగా విడుదల చేసింది. విద్యార్థుల సమక్షంలో జరిగిన ఈ పాటల ఆవిష్కరణ కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. దర్శకుడు అనిల్ రావిపూడి, ప్రముఖ నిర్మాత సాహు గారపాటి (షైన్ స్క్రీన్స్), కొరియోగ్రాఫర్ విజయ్ పాల్గొన్నారు. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించిన ఈ పాటను విద్యార్థుల కేరింతల మధ్య విడుదల చేశారు. దర్శకుడు అనిల్ రావిపూడి మాట్లాడుతూ సంక్రాంతికి ప్రేక్షకులకు సంపూర్ణ వినోదాన్ని పంచడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు.





మిర్చి యార్డు ఛైర్మన్‌గా నియమితులైన కుర్రా అప్పారావు గుంటూరులో వేమూరు, సత్తెనపల్లి ఎమ్మెల్యేలు నక్కా ఆనందబాబు, కన్నా లక్ష్మీనారాయణలను మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యేలు కుర్రా అప్పారావును ఘనంగా సత్కరించారు.











జెన్-జీ నామ సంవత్సరే..



నేపాల్, మొరాకో, కెన్యా, ఇండోనేషియా, మెక్సికో ఇలా పలు దేశాల్లో 2025లో యువత నిరసనలు



చూస్తూచూస్తుండగానే ఏడాది గడిచిపోయింది! 2025లో ప్రపంచవ్యాప్తంగా కనిపించిన ఒక ముఖ్యమైన ట్రెండ్ ఏమిటంటే.. 'జెన్-జీ' జోరు! 'ఎవరో వస్తారు.. ఏదో చేస్తారు' అని ఎదురుచూడకుండా వ్యవస్థలో లోపాలపై గళమెత్తిన యువతరం కొన్ని దేశాల్లో ప్రభుత్వాలనే మార్చేయగలిగింది! కెన్యా, ఇండోనేసియా, మెక్సికో, పెరు, బల్గేరియా, నేపాల్, మొరాకో.. ఇలా చాలా దేశాల్లో కుర్రాళ్లు ఈ ఏడాది నిరసనల బాట పట్టారు. యువత దెబ్బకు నేపాల్, మడగాస్కర్, బల్గేరియా దేశాల్లో ప్రభుత్వాలే మారిపోయాయి!

నేపాల్

ప్రపంచంలోని ఏకైక హిందూ దేశమైన నేపాల్‌లో నేతల అవినీతితో, నేతల పిల్లల సంపద ప్రదర్శన, ప్రజా నిధుల దుర్వినియోగంతో విసిగిపోయిన యువత.. తమ ఆక్రోశాన్ని వెలిబుచ్చడానికి ఉన్న ఏకైక మార్గమైన సోషల్ మీడియాను ప్రభుత్వం నిషేధించడంతో రగిలిపోయింది. యువతీ యువకులు పెద్ద ఎత్తున రోడ్లపైకి వచ్చి నిరసనలకు దిగారు. ప్రభుత్వ కార్యాలయాలను ధ్వంసం చేశారు. జెన్-జీ ఆగ్రహావేశాలకు తలొగ్గిన కేపీ శర్మ ఒలి సెప్టెంబరు 9న రాజీనామా చేశారు. ఆ తర్వాత మూడురోజులకు.. యువత కోరిన సుశీల కార్కి తాత్కాలిక ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. తమ పంతం నెరవేరడంతో యువత పట్టిన పట్టు విడిచారు. అయితే.. ఈ నిరసనల్లో 12 ఏళ్ల చిన్నారి సహా 76 మందిపౌరులు ప్రాణాలు కోల్పోయారు. పోలీసుల తుపాకీ తూటాలకే 34 మంది నిరసనకారులు బలయ్యారు.

మడగాస్కర్

నిరుపేదలు ఎక్కువగా ఉండే దేశమైన మడగాస్కర్‌లో.. కరెంటు, నీటి సరఫరా లోపాలతో విసుగెత్తిపోయిన యువత ఆ దేశ రాజధానిలో మొదలుపెట్టిన నిరసనలు.. దేశం మొత్తానికీ పాకాయి. 2025 సెప్టెంబరు నుంచి అక్టోబరు దాకా హైప్రొఫైల్ రాజకీయ నాయకులను లక్ష్యంగా చేసుకుని వారు తెలిపిన నిరసనల దెబ్బకు మడగాస్కర్ ప్రెసిడెంట్ ఆండ్రీ రాజొలినా.. తొలుత ఆ దేశ ఇంధన మంత్రిని తొలగించారు. అయినా నిరసనలు ఆగకపోవడంతో.. ప్రధాని క్రిస్టియన్ ఎన్‌సై నేతృత్వంలోని ప్రభుత్వాన్ని రద్దు చేసి సైనిక జనరల్ రుఫిన్ జఫిసాంబోను కొత్త ప్రధానిగా నియమించారు. అయితే.. దురదృష్టవశాత్తూ ఈ నిరసనల్లో 22 మంది సామాన్యపౌరులు ప్రాణాలు కోల్పోవడం విషాదం.



బల్గేరియా

యూరప్ ఖండంలో జెన్-జీ ఆగ్రహ జ్వాలలతో వణికిన తొలి దేశం బల్గేరియా. నాయకుల తీరుతో అప్పటికే విసిగిపోయి ఉన్న యువత.. ఈ ఏడాది డిసెంబరు 1న ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో పన్నుల పెంపు, పింఛను, సామాజిక భద్రత పథకాలకు ప్రజలు చెల్లించాల్సిన మొత్తాన్ని పెంచడంతో వీధుల్లోకి పోటెత్తారు. వారి దెబ్బకు భయపడ్డ సర్కారు బడ్జెట్‌ను ఉపసంహరించుకుంది. కానీ.. యువత ఆగ్రహావేశాలు చల్లారలేదు. ఈ ప్రభుత్వం తమకు వద్దని.. కొత్తగా మళ్లీ ఎన్నికలు నిర్వహించాలని కోరుతూ నిరసనలు ఉధృతం చేశారు. దేశ రాజధానిలో 50 వేల మంది యువతీయువకులు అతిపెద్ద ర్యాలీ నిర్వహించారు. నిరసన సెగలు దేశం మొత్తానికీ పాకడంతో.. డిసెంబరు 11న బల్గేరియా ప్రధాని జెల్యాజ్‌కోవ్ రాజీనామా చేయడంతో ప్రభుత్వం పడిపోయింది.

3 దేశాల్లో ప్రభుత్వాలనే కూల్చేసిన యువశక్తి

కొత్త ఏడాదిలో మరో 6 దేశాల్లో నిరసనలు?



ఇవే కాదు.. ఇథియోపియా, సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్, అంగోలా, గ్వాటెమాలా, కాంగో, మలేసియా దేశాలు కూడా అంతర్యుద్ధం అంచున ఉన్నాయని, 2026లో ఈ ఆరు దేశాల్లో జెన్-జీ నిరసనలు హోరెత్తే అవకాశం ఉందని అంచనా.



ఇతర దేశాల్లో..

విద్య, ఆరోగ్యం, ప్రజాసేవలకు సంబంధించి ప్రభుత్వం బడ్జెట్‌లో కోతలు పెట్టడంతతదో.. ఈ ఏడాది ఫిబ్రవరిలో ఇండోనేసియాలో విద్యార్థులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నిరసనలకు దిగారు. ఆ నిరసనలు కొనసాగుతుండగానే.. ఈ ఏడాది మార్చిలో అక్కడి ప్రభుత్వం 'ఇండోనేసియన్ నేషనల్ ఆర్మ్‌డ్ ఫోర్సెస్ లా'ను సైన్యానికి అనుకూలంగా మార్చడంతో మరోసారి ప్రజాగ్రహం భగ్గుమంది. భూమి, భవనాలపై పన్నులను ఒకేసారి ఏకంగా 250 శాతం మేర పెంచేయడంతో ఆగస్టులో మూడోసారి నిరసన జ్వాలలు పెల్లుబికాయి. దాదాపు లక్ష మంది జకార్తాలోని పార్లమెంటు భవనానికి చేరుకుని నిరసన తెలిపారు. చట్టసభల సభ్యులకు ఇస్తున్న జీతభత్యాలపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఇలా దశలవారీగా అక్కడ యువత నిరసనలు కొనసాగుతున్నాయి. ఇక మెక్సికోలో.. మాదకద్రవ్యాల సంబంధిత హింస పెచ్చరిల్లుతుంటే.. ప్రెసిడెంట్ క్లాడియా షెయిన్‌బామ్ పట్టించుకోవట్లేదన్న ఆగ్రహం ప్రజల్లో చాలాకాలంగా గూడుకట్టుకుని ఉంది. ఈ క్రమంలోనే.. ఉరువాపన్ మేయర్ కార్లోస్ మాంజో హత్యకు గురికావడంతో ప్రజాగ్రహం నిరసనల రూపంలో వెల్లువెత్తింది. ముఖ్యంగా యువత పెద్ద ఎత్తున రోడ్లపైకి వచ్చి నిరసనలు తెలిపారు. కాకపోతే, స్పష్టమైన లక్ష్యమేదీ లేకపోవడంతో వారి నిరసనలు ఇటీవలి కాలంలో ఒకింత చల్లారాయి. మొరాకోలో సైతం.. ఉచిత విద్య, వైద్యం కోసం 'జెన్-జీ212', 'మొరాకన్ యూత్ వాయిస్' పేరుతో యువత నిరసనలకు దిగారు. ప్రజల విద్య, వైద్యానికి ఖర్చు చేయకుండా.. 2030లో జరిగే ఫిఫా వరల్డ్ కప్ కోసం ప్రభుత్వం అధికంగా ఖర్చు చేయడాన్ని వారు తీవ్రంగా తప్పుపడుతున్నారు.

లాస్ట్ బట్ నాట్ లీస్ట్..

పైన పేర్కొన్న అన్ని దేశాల్లో యువత ఆగ్రహావేశాలకు కొన్నిచోట్ల ప్రభుత్వాలు కూలితే.. మరికొన్ని చోట్ల రాజకీయ నాయకుల పీఠాలు కదిలాయి! వాటికి భిన్నంగా అమెరికాలో.. న్యూయార్క్ మేయర్‌గా జోహ్రాన్ మమ్దానీని గెలిపించుకోవడంలో యువతే కీలకపాత్ర పోషించారు! దటీజ్ జెన్-జీ!!

యుద్ధాలు.. ఘర్షణలు.. అంతర్యుద్ధాలు..

ఈ ఏడాది ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల నడుమ తీవ్ర ఉద్రిక్తతలు, సరిహద్దుల్లో ఘర్షణలు చోటుచేసుకున్నాయి. మరికొన్ని దేశాలు జాతి విద్వేషాలు, అంతర్యుద్ధాలతో అట్టుడికాయి. పహల్గాంలో ఉగ్రదాడి నేపథ్యంలో మన దేశం పాక్‌లోని ఉగ్రస్థావరాలను లక్ష్యంగా చేసుకుని ఈ ఏడాది మేలో 'ఆపరేషన్ సిందూర్' చేపట్టిన సంగతి తెలిసిందే. దానికి ప్రతిగా పాకిస్థాన్.. 'ఆపరేషన్ బున్యాన్ ఉన్ మర్సూస్' పేరుతో ప్రతిదాడికి ప్రయత్నించింది. కానీ, మన వద్ద ఉన్న ఎస్400 రక్షణ వ్యవస్థ సాయంతో సమర్థంగా తిప్పికొట్టగలిగాం. అయితే, భారత్-పాక్ రెండూ అణుసామర్థ్యం ఉన్న దేశాలు కావడంతో.. ఈ ఘర్షణ ఎక్కడ అణు యుద్ధానికి దారితీస్తుందోనని చాలా మంది భయపడ్డారు. కానీ, భారత్ కేవలం ఉగ్రవాదులను మాత్రమే లక్ష్యంగా చేసుకుని, దాడులు జరిపి ఆ తర్వాత సంయమనం పాటించడంతో పరిస్థితి సద్దుమణిగింది. ఆ తర్వాత అక్టోబరులో.. తమకు తలనొప్పిగా మారిన 'తెహ్రీక్ ఏ తాలిబాన్ పాకిస్థాన్ (టీటీపీ)'పై కోపంతో.. పాకిస్థాన్ అఫ్గానిస్థాన్‌లోని కాబూల్, పక్తికా ప్రావిన్సుల్లో గగనతలదాడులు చేసింది. భారత్‌లాగానే



పాక్ కూడా ఆయా ప్రాంతాల్లోని టీటీపీ నేతలనే లక్ష్యంగా చేసుకుని ఈ దాడులు జరిపినట్టు ప్రకటించింది. పాక్ దాడులకు ప్రతిగా అఫ్గాన్‌లో ప్రభుత్వాన్ని నడుపుతున్న తాలిబాన్ల సైన్యం 'ఇస్లామిక్ నేషనల్ ఆర్మీ' ప్రతిదాడులు జరిపింది. ఇక.. దశాబ్దాలుగా ఉప్పూనిప్పుగా ఉన్న ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య ఈ ఏడాది 12 రోజులపాటు యుద్ధం జరిగింది. అలాగే లెబనాన్-ఇజ్రాయెల్ మధ్య కూడా ఘర్షణలు చోటుచేసుకున్నాయి. కంబోడియా-థాయ్‌లాండ్ మధ్య శతాబ్దకాలంగా నలుగుతున్న సరిహద్దు వివాదం కూడా ఈ ఏడాది ఘర్షణకు దారితీయడం గమనార్హం. ఇక.. 2022 ఫిబ్రవరి 24న మొదలైన రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ఈ ఏడాది కూడా కొనసాగింది. 2023లో సూడాన్‌లో మొదలైన అంతర్గత సంక్షోభం ఈ ఏడాది అంతర్యుద్ధంగా మారింది. అధికారం కోసం రెండు మిలటరీ ఫ్యాక్షన్లు (సూడానీస్ ఆర్మ్‌డ్ ఫోర్సెస్-ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్) మధ్య జరుగుతున్న పోరులో ప్రజలు బలైపోతున్నారు.

విపరీతమైన వేడి.. తట్టుకోలేనంత చలి.. కుండపోత బీభత్సం

ఎండాకాలంలో నెత్తి మాడిపోయేంత వేడి! చలికాలంలో భరించలేనంత చలి! వర్షాకాలంలో ఊళ్లు మునిగిపోయేంత కుండపోత వానలు!! 2025 వాతావరణం గురించి మూడు ముక్కల్లో చెప్పుకోవాలంటే ఇంతే!! అత్యధిక ఉష్ణోగ్రతకు సంబంధించి 2024లో నమోదైన రికార్డు (1850 నాటి ప్రపంచ సగటు ఉష్ణోగ్రతలతో పోలిస్తే 2.63 డిగ్రీల అధికం)ను అధిగమించకపోయినప్పటికీ.. 2025ను కూడా



అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదైన సంవత్సరాల్లో ఒకటిగా శాస్త్రజ్ఞులు చెబుతున్నారు. 100 మందికిపైగా మరణించడానికి కారణమైన, ఒక ప్రాంత జనాభాలో అత్యధికులను ప్రభావితం చేసే విపత్తులను 'విపరీత వాతావరణ ఘటనలు'గా పేర్కొంటారు. అలాంటివి ఈ ఏడాది ప్రపంచవ్యాప్తంగా 157 సంభవించినట్టు గణాంకాలు చెబుతున్నాయి. 2025లో యూరప్‌దేశాల్లో జూన్-ఆగస్టు నెలల మధ్య వడగాడ్పుల వల్ల 24 వేల మందికి పైగా మరణించారంటే పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు!! మన దేశం విషయానికే వస్తే.. ఈ ఏడాది జనవరి నుంచి నవంబరు నడుమ 334 రోజులకుగాను 331 రోజుల్లో ఎక్కడో ఒకచోట ఏదో ఒక విపత్తు (వడగాడ్పులు, వరదలు, తుఫాన్లు) సంభవించింది. వీటివల్ల 4,419 మంది చనిపోగా.. 17.4 మిలియన్ హెక్టార్ల విస్తీర్ణంలో పంట నష్టం సంభవించింది.

చిత్రజ్యోతి
★ SINCE 1965 ★

టిల్లూతో 'సితార' హ్యాట్రిక్




హీరో సిద్ధు జొన్నలగడ్డ జోరు మీదున్నారు. తన తదుపరి చిత్రానికి సంబంధించి అభిమానులకు అదిరిపోయే అప్డేట్ ఇచ్చారు. 'డీజే టిల్లు, టిల్లూ స్క్వేర్' లాంటి బ్లాక్‌బస్టర్ల తర్వాత ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో కలిసి ఆయన చేస్తున్న హ్యాట్రిక్ చిత్రమిది. మంగళవారం ఈ చిత్రానికి సంబంధించిన వివరాలను మేకర్స్ ప్రకటించారు. 'ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ' లాంటి విలక్షణమైన ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్‌తో టాలీవుడ్‌లో తనకంటూ ఒక ప్రత్యేకమైన ముద్ర వేసుకున్న స్వరూప్ ఆర్ఎస్‌జే ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. సిద్ధు మార్క్ కామెడీ టైమింగ్, స్వరూప్ విలక్షణమైన కథనంతో ఈ చిత్రం తెరకెక్కనుందని యూనిట్ తెలిపింది. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మిస్తున్నారు. మరిన్ని వివరాలు త్వరలో వెల్లడించనున్నారు.



సిన్నారి కోన

దర్శకుడు తరుణ్ భాస్కర్, ఈషా రెబ్బ జంటగా నటిస్తున్న చిత్రం 'ఓం శాంతి శాంతి శాంతిః'. ఏఆర్ సజీవ్ ఈ విలేజ్ డ్రామాను తెరకెక్కిస్తున్నారు. ఎస్ ఒరిజినల్స్, మూవీ వెర్స్ స్టూడియోస్ బ్యానర్స్‌పై సృజన్ యరబోలు, ఆదిత్య పిట్టీ నిర్మిస్తున్నారు. ఇటీవలె విడుదలైన టీజర్ ఆకట్టుకుంది. తాజాగా ఈ చిత్రం నుంచి తొలి పాట 'సిన్నారి కోన'ను విడుదల చేశారు మేకర్స్. నూతన వధూవరుల భావోద్వేగాలను సహజంగా ఆవిష్కరించిందీ గీతం. అప్పగింతల సమయంలో వచ్చే ఈ పాటను భరద్వాజ్ గాలి రచించారు. అనన్య భట్, ఎమ్‌జీ నరసింహ ఆలపించారు. జయకృష్ణ పాడడంతో పాటు సంగీతం అందించారు. జనవరి 23న చిత్రం విడుదలవుతోంది.

ఆ క్రెడిట్ వెంకటేశ్ గారిదే



'నువ్వు నాకు నచ్చావ్' చిత్రం విడుదలై పాతికేళ్లు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకొని జనవరి 1న రీ రిలీజ్ చేస్తున్నారు. కే విజయ భాస్కర్ దర్శకత్వం వహించిన ఈ చిత్రానికి త్రివిక్రమ్ రచనా సహకారం అందించారు. ఈ చిత్రం రీ రిలీజ్ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆ సినిమా సృష్టించిన అద్భుతమైన జ్ఞాపకాలను నిర్మాత స్రవంతి రవికిశోర్, దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ పంచుకున్నారు. 'నువ్వు నాకు నచ్చావ్' సినిమా విజయంలో వెంకటేశ్ పాత్రను త్రివిక్రమ్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. 'కథ విన్నవెంటనే వెంకటేశ్ ఈ సినిమా చేసేందుకు అంగీకరించారు. సినిమాలో ఒక్క ఫైట్ కూడా ఉండదు. పూర్తి క్యారెక్టర్ బేస్డ్ కథ. అయినా ఎంతో నమ్మకంతో చేశారు. డైలాగ్ వెర్షన్ పూర్తయ్యాక స్క్రిప్ట్‌ను రెండు మూడు సార్లు చదివి పాత్రలోకి పరకాయ ప్రవేశం చేశారు. నేటికి ప్రేక్షకుల హృదయాల్లో ఈ చిత్రం నిలిచిపోయిందంటే కారణం వెంకటేశ్ గారి అద్భుత నటనే' అని ప్రశంసించారు. జనవరి 1న థియేటర్లలో విడుదలవుతున్న ఈ క్లాసికల్ మూవీని మళ్లీ చూసి ఎంజాయ్ చేయాలని స్రవంతి రవికిశోర్ ప్రేక్షకులను కోరారు.

మంచి పాటలాంటి సినిమా



దిగ్గజ సంగీత దర్శకుడు, మధుర గాయకుడు ఘంటసాల జీవిత చరిత్ర ఆధారంగా రూపొందించిన 'ఘంటసాల ది గ్రేట్' చిత్రం జనవరి 2న విడుదలవుతోంది. సి.హెచ్.రామారావు దర్శకత్వంలో సి.హెచ్.ఫణి ఈ చిత్రాన్ని నిర్మించారు. ఇందులో ఘంటసాల పాత్రను గాయకుడు కృష్ణచైతన్య పోషించారు. సుమన్ కీలక పాత్రలో నటించారు. ఈ సందర్భంగా మ్యూజికల్ నైట్ ఈవెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు మాట్లాడుతూ 'ఘంటసాలగారి వ్యక్తిత్వం గురించి చెప్పాలనే ఈ సినిమా తీశాను. ఒకసారి మహాకవి శ్రీశ్రీ ఘంటసాల దగ్గరకు వెళ్లారు. తన రాసిన పాటను ఘంటసాల పాడిన తర్వాత విని 'నేను ఇంత గొప్ప పాట రాశానా? అని మీరు పాడిన తర్వాత అనిపిస్తోంది... అని శ్రీశ్రీ ప్రశంసించారు. అంత గొప్ప గాయకుడు ఘంటసాల. అందుకే ఈ సినిమాకు ఆ టైటిల్ పెట్టాం. మా సినిమాను విడుదల చేయడానికి ముందుకు వచ్చిన శోభగారికి ధన్యవాదాలు. తెలుగు ప్రేక్షకులు చిత్రాన్ని చూసి విజయవంతం చేస్తారని ఆశిస్తున్నాం' అన్నారు. మంచి పాట లాంటి చిత్రం ఇదని నిర్మాత ఫణి చెప్పారు.

- నిర్మాత శోభారాణి మాట్లాడుతూ 'ఘంటసాల గురించి చెప్పాడానికి నా జీవితం సరిపోదు. నేను ఇప్పటివరకూ దాదాపు 76 చిత్రాలు విడుదల చేశాను. అవన్నీ ఒక ఎత్తు.. 'ఘంటసాల ది గ్రేట్' ఒక ఎత్తు. ఈ సినిమాను విడుదల చేస్తానని నేనే రామారావుగారిని అడిగాను. ఆయన ఎంతో కష్టపడి ఆ చిత్రం తీశారు. పద్ద విజయం సాధిస్తుందనే నమ్మకం ఉంది' అన్నారు.
- నిర్మాత సి.కల్యాణ్ మాట్లాడుతూ 'మహోన్నత వ్యక్తి ఘంటసాల. ఆయన జీవిత కథ ఆధారంగా తీసిన ఈ చిత్రం ఘన విజయం సాధించాలి' అన్నారు.
- ఘంటసాల ది గ్రేట్ చిత్రాన్ని సినీ ప్రముఖులకు, గాయనీ గాయకులకు ప్రత్యేకంగా ప్రదర్శించారు. ఇంత అద్భుతమైన చిత్రాన్ని అందరూ తప్పకుండా చూడాలని కోరారు.

మరిన్ని సినిమా వార్తలు, ఇయర్ రౌండప్ ప్రత్యేక కథనాల కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్ఎల్ https://ejyothy.com/5ZoV9oRలో చదవండి.
నోట్: htpps://epaper.andhrajyothy .comలో లాగిన్ అయిన తరువాత క్యూఆర్‌కోడ్‌ని స్కాన్ చేయగలరు.



విజయ్.. రష్మిక పెళ్లి తేదీ అదేనా?

విజయ్ దేవరకొండ, రష్మిక మందన్నల పెళ్లి కబురు కోసం అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్న సంగతి తెలిసిందే. అక్టోబర్‌లో వీరి నిశ్చితార్థం జరిగింది. ఇప్పుడు వీళ్ల పెళ్లి తేదీపై ప్రచారం జరుగుతోంది. ఫిబ్రవరి 26న ఉదయ్‌పూర్‌లో వీరి పెళ్లి జరగనుందని, కేవలం బంధు మిత్రుల సమక్షంలో ప్రైవేట్‌గా ఈ వేడుకను నిర్వహించనున్నారని సమాచారం. ఆ తర్వాత సినీ ప్రముఖుల కోసం హైదరాబాద్‌లో పెళ్లి విందును ఏర్పాటు చేయనున్నారట. అయితే ఇప్పటివరకూ పెళ్లి గురించి వీరిద్దరూ ఎలాంటి అధికారిక ప్రకటన చేయకపోయడం గమనార్హం. 'గీత గోవిందం', 'డియర్ కామ్రేడ్' చిత్రాల్లో కలసి నటించారు విజయ్, రష్మిక. ఆ సమయంలోనే వీరి మధ్య ప్రేమ చిగురించినట్లు సమాచారం. వీరిద్దరూ కలసి బయట కనిపించినప్పుడల్లా వీరు రిలేషన్‌లో ఉన్నట్లు జోరుగా ప్రచారం జరిగేది. ఆ తర్వాత జరిగిన నిశ్చితార్థంతో వారి బంధం గురించి అందరికీ అధికారికంగా తెలిసింది. ప్రస్తుతం వీరిద్దరూ 'టాక్సీవాలా', 'శ్యామ్ సింగా రాయ్' చిత్రాల దర్శకుడు రాహుల్ సంక్రితియాన్ తెరకెక్కించనున్న ఓ చిత్రంలో మరోసారి కలసి నటించనున్నారు.

'గాల్వాన్ ఆఫ్ బ్యాటిల్'పై చైనా మీడియా అక్కసు

గట్టిగా బదులిచ్చిన భారత్

సల్మాన్‌ఖాన్ కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం 'గాల్వాన్ ఆఫ్ బ్యాటిల్'. 2020లో గాల్వాన్ లోయలో భారత్, చైనా సైనిక దళాలకు మధ్య జరిగిన ఘర్షణ ఆధారంగా ఈ చిత్రం రూపుదిద్దుకుంటోంది. ఈ సినిమాలో సల్మాన్ ఖాన్ కల్నల్ బిక్కుమళ్ల సంతోష్ బాబు పాత్రను పోషిస్తున్నారు. సంతోష్ బాబు 16 బిహార్ రెజిమెంట్‌కు చెందిన కమాండింగ్ ఆఫీసర్. చైనా సైనిక దళాలతో పోరాడుతూ వీర మరణం పొందారు. సల్మాన్ పుట్టిన రోజు సందర్భంగా ఈనెల 27న మేకర్స్ ఈ చిత్రం టీజర్‌ని విడుదల చేశారు. టీజర్‌కు ప్రపంచ వ్యాప్తంగా ప్రశంసలు దక్కుతున్నాయి. అయితే చైనా అధికారిక మీడియా



'గ్లోబల్ టైమ్స్' పత్రిక ఈ టీజర్‌పై తన అక్కసును వెళ్లగక్కింది. 'వినోదం, వాస్తవికత కంటే భావోద్వేగాలతో ఉన్న కథనాలకే బాలీవుడ్ ప్రాధాన్యమిస్తుంది' అంటూ ఆరోపించింది. చైనా సార్వభౌమ భూభాగాన్ని సంరక్షించుకోవాలనే పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ దృఢ సంకల్పాన్ని, చారిత్రక వాస్తవాలను ఏ సినిమా కూడా బలహీనపరచలేదు' అంటూ చైనాకు చెందిన ఓ సైనిక నిపుణుడి వ్యాఖ్యలను కూడా గ్లోబల్ టైమ్స్ తన కథనంలో ప్రస్తావించింది. అయితే ఈ ఆరోపణలను ఇండియా గట్టిగా తిప్పికొట్టింది. 'భారతదేశంలో భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ ఉంది. తమ భావాలను కథల రూపంలో వ్యక్తపర్చడం ఇందులో అంతర్భాగమే. కళాత్మక స్వేచ్ఛకు అనుగుణంగా చిత్రాలను తెరకెక్కించే హక్కు మా దర్శకనిర్మాతలకు ఉంది. ఈ సినిమా విషయంలో ఏమైనా సందేహాలు ఉంటే స్పష్టత కోసం భారత రక్షణ మంత్రిత్వశాఖను సంప్రదించొచ్చు. ఈ చిత్రం విషయంలో ప్రభుత్వ జోక్యం ఏమీ లేదు' అని కేంద్ర ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి.

మలేసియా బుక్ ఆఫ్ రికార్డ్సులో..

● విజయ్ ఆడియో లాంచ్ వేడుక



కోలీవుడ్ కథానాయకుడు విజయ్ నటిస్తోన్న చివరి చిత్రం 'జన నాయగన్' ఆడియో లాంచ్ వేడుకను ఇటీవల మలేసియాలో నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ కార్యక్రమాన్ని కౌలాలంపూర్‌లోని చారిత్రక బుకిట్ జలీల్ నేషనల్ స్టేడియంలో నిర్వహించారు. ప్రపంచం నలుమూలల నుంచి 75 వేలమందికి పైగా విజయ్ అభిమానులు తరలిరావడంతో స్టేడియం కిక్కిరిసిపోయింది. భారతదేశం వెలుపల జరిగిన తమిళ సినిమా ఆడియో విడుదలకు ఇంత భారీగా అభిమానులు రావడం ఇదే తొలిసారి. దీంతో ఈ వేడుక మలేసియా బుక్ ఆఫ్ రికార్డ్సులో అధికారికంగా చేరింది. కాగా, 'జన నాయగన్' సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 9న ప్రేక్షకుల ముందుకు రానుంది.

కెరీర్‌ను కొత్తగా ప్రారంభిస్తా



'ఐదేళ్ల క్రితం నా ప్రమేయం లేకుండా జరిగిన ఓ సంఘటన నా జీవితాన్ని, కెరీర్‌ని ఒక కుదుపు కుదిపేసింది. స్వతహాగా నేను ఫైటర్‌ని. అందుకే ప్రతికూల పరిస్థితుల్లో పెద్ద పోరాటమే చేశాను' అంటూ భావోద్వేగానికి లోనయ్యారు బిగ్‌బాస్ సీజన్-9లో టాప్5 ఫైనలిస్ట్‌గా నిలిచిన హీరోయిన్ సంజనా గల్రానీ. ఆమె మీడియాతో మాట్లాడుతూ ' ఒడిదొడుకుల్లో వెన్నంటి నిలిచిన నా కుటుంబానికి, శ్రేయోభిలాషులకు, అభిమానులకు నా కృతజ్ఞతలు. బిగ్‌బాస్ నుంచి ఎంతో నేర్చుకున్నాను. ఆ అనుభవంతో కెరీర్‌లో ఫ్రెష్ ఇన్నింగ్స్‌ని ప్రారంభిస్తా. ఇక నుంచి తెలుగు సినిమాలపై మరింత దృష్టి సారిస్తాను. నన్ను సపోర్ట్ చేసిన ప్రతీ ఒక్కరూ గర్వపడేలా నడుచుకుంటా' అని చెప్పారు.

అర్జున్ అద్వితీయం

- ప్రపంచ బ్లిట్జ్ చాంపియన్‌షిప్‌లోనూ కాంస్యం
- ఒకే టోర్నీలో రెండు పతకాలతో చరిత్ర
- ఆనంద్ తర్వాత ఈ ఘనత సాధించిన భారతీయుడిగా రికార్డు

మృదుస్వభావి అయిన అర్జున్.. చదరంగం బోర్డుపై మాత్రం దూకుడే మంత్రంగా చెలరేగుతాడు. గత పరాజయాల అనుభవంతో ఈసారి ప్రపంచ ర్యాపిడ్, బ్లిట్జ్ చెస్ చాంపియన్‌షిప్‌లో టైటిళ్లే లక్ష్యంగా బరిలోకి దిగాడు. అద్భుతమైన వ్యూహాలతో ప్రత్యర్థుల అంచనాలను తల కిందులు చేస్తూ, ఎత్తులకు పైఎత్తులు వేస్తూ టైటిళ్లకు చేరువగా వెళ్లి, చివరికి కాంస్య పతకాలతో మురిపించాడు. విశ్వనాథన్ ఆనంద్ తర్వాత ఈ ఘనత సాధించిన రెండో భారతీయుడిగా అర్జున్ చరిత్ర సృష్టించాడు.



దోహా: ప్రపంచ బ్లిట్జ్ చెస్ చాంపియన్‌షిప్ టైటిల్‌ను సొంతం చేసుకోవడానికి తెలుగుతేజం ఇరిగేసి అర్జున్ వీరోచిత పోరాటం చేసి కాంస్యంతో సరిపెట్టుకున్నాడు. రెండ్రోజుల కిందట దిగ్గజ చెస్ క్రీడాకారుడు విశ్వనాథన్ ఆనంద్ తర్వాత వరల్డ్ ర్యాపిడ్ చెస్ చాంపియన్‌షిప్‌లో పతకం సాధించిన భారతీయుడిగా ఖ్యాతి గడించిన ఈ ఓరుగల్లు జీఎం.. మంగళవారం జరిగిన బ్లిట్జ్ సెమీఫైనల్‌లో హాట్‌ఫేవరెట్‌గా బరిలోకి దిగి అనూహ్యంగా పరాజయం పాలయ్యాడు. వరల్డ్ నెంబర్ వన్ మాగ్నస్ కార్ల్‌సన్ (నార్వే) ఓపెన్‌లో విజేతగా నిలిచి, రికార్డు స్థాయిలో తొమ్మిదోసారి టైటిల్‌ను కైవసం చేసుకోగా, అబ్దుసత్తోరోవ్ నోడిర్బెక్ (ఉజ్బెకిస్థాన్) రజతంతో సరిపెట్టుకున్నాడు. మహిళల విభాగంలో కజకిస్థాన్ గ్రాండ్ మాస్టర్ అసుబయేవా బిబిసార టైటిల్ దక్కించుకోగా, ఉక్రెయిన్ జీఎం ముజిచుక్ అన్నా రజతంతో మెరిసింది. ర్యాపిడ్‌లో కాంస్యం సాధించిన కోనేరు హంపి, బ్లిట్జ్‌లో మాత్రం 9.5 పాయింట్లతో 23వ స్థానంలో నిలిచి నిరాశ పర్చింది. ఇక, లీగ్ దశ పాయింట్ల పట్టికలో టాప్‌లో నిలిచిన అర్జున్‌కు నాలుగో స్థానంలో నిలిచిన అబ్దుసత్తోరోవ్ నోడిర్బెక్ (ఉజ్బెకిస్థాన్)తో సెమీస్ పోరు జరిగింది. ఇందులో తెలుగు జీఎం అర్జున్ 0.5-2.5తో నోడిర్బెక్ చేతిలో ఓడి నిరాశపర్చాడు. నాలుగు గేమ్‌ల సెమీఫైనల్‌లో అర్జున్ తొలి రెండు గేమ్‌ల్లో ఓడిపోగా, మూడో గేమ్‌ను డ్రా చేసుకున్నాడు. మొదటి గేమ్‌ను 47వ ఎత్తులో, రెండో గేమ్‌ను 83 ఎత్తుల్లో కోల్పోయిన అర్జున్ మూడో గేమ్‌ను 33వ ఎత్తు వద్ద డ్రా చేసుకున్నాడు. అయితే, ఆనంద్ తర్వాత ప్రపంచ ర్యాపిడ్, బ్లిట్జ్ చాంపియన్‌షిప్‌లో పతకాలు నెగ్గిన రెండో భారతీయుడిగా ఘనత సాధించి చరిత్ర సృష్టించాడు.

అర్జున్ దూకుడు: గత ఏడాది వరల్డ్ చాంపియన్‌షిప్‌లో ఓటమి పాలై, ప్రతిష్ఠాత్మక క్యాండిడేట్స్ చెస్ పోటీలకు అర్హత సాధించడంలో విఫలమైన అర్జున్.. ఆ పరాజయాలను సవాళ్లగా స్వీకరించి బరిలోకి దిగాడు. బ్లిట్జ్‌లోని మొత్తం 19 రౌండ్లలో 15 పాయింట్లతో పట్టికలో అర్జున్ అగ్రస్థానంలో నిలిచాడు. తొమ్మిదో రౌండ్‌లో ప్రపంచ చాంపియన్ మాగ్నస్ కార్ల్‌సన్, పదో రౌండ్‌లో నోడిర్బెక్‌పై నెగ్గిన అర్జున్..కరువానాకు ముచ్చెమటలు పట్టించాడు. ఫైనల్‌లో నిరాశ పర్చినా దేశానికి రెండు కాంస్య పతకాలు సాధించిన అర్జున్ శభాష్ అనిపించాడు. ఓపెన్ విజేత కార్ల్‌సన్‌కు రూ. 74 లక్షలు, రన్నరప్ నోడిర్బెక్‌కు రూ. 53 లక్షలు, మూడోస్థానంలో నిలిచి అర్జున్‌కు రూ. 19 లక్షలు ప్రైజ్‌మనీగా దక్కాయి.



కార్ల్‌సన్, బిబిసారకు టైటిళ్లు

ఓపెన్ బ్లిట్జ్.. హోరాహోరీ

ఓపెన్ విభాగం ఫైనల్ యుద్ధాన్ని తలపించింది. తొలి గేమ్‌లో ప్రపంచ చాంపియన్ మాగ్నస్ కార్ల్‌సన్‌పై నోడిర్బెక్ విజయం సాధించి, శుభారంభం చేశాడు. రెండో గేమ్‌లో కార్ల్‌సన్ లెక్క సరి చేశాడు. ఉత్కంఠభరితంగా జరిగిన మూడో గేమ్‌ను డ్రా చేసుకోవడంతో ఇద్దరు ఫైనలిస్టులు 1.5-1.5తో ఆఖరి రౌండ్‌కు ముందు సమంగా నిలిచారు. నిర్ణయాత్మక ఆఖరి గేమ్‌లో కార్ల్‌సన్ 62వ ఎత్తులో విసిరిన పంజాకు నోడిర్బెక్ మట్టికరిచాడు. ఈ విజయంతో కార్ల్‌సన్ 2.5-1.5తో నోడిర్బెక్‌పై ఫైనల్‌లో నెగ్గి, ట్రోఫీ కైవసం చేసుకున్నాడు. మహిళల విభాగం ఫైనల్‌లో కజకిస్థాన్ గ్రాండ్‌మాస్టర్ అసుబయేవా బిబిసార 2.5-1.5తో ఉక్రెయిన్ గ్రాండ్‌మాస్టర్ ముజిచుక్ అన్నాపై నెగ్గి ట్రోఫీను ముద్దాడింది. ఫైనల్‌లో ఇరువురు జీఎంలు హోరాహోరీగా తలపడి తొలి మూడు గేమ్‌లను డ్రా చేసుకోగా, విజేతను నిర్ణయించే ఆఖరి గేమ్‌లో బిబిసార గెలిచి ముజిచుక్‌కు షాకిచ్చింది.

టాప్-5లోకి..

క్లాసికల్ విభాగంలో ఈ ఏడాది ఆరంభంలోనే టాప్-5లో చోటు సంపాదించిన అర్జున్ తాజా ప్రదర్శనతో ర్యాపిడ్, బ్లిట్జ్ విభాగంలోనూ కెరీర్ ఉత్తమ ర్యాంక్‌ను అందుకున్నాడు. ర్యాపిడ్‌లో ఏకంగా 11 స్థానాలు ఎగబాకి మూడో ర్యాంక్‌ను సొంతం చేసుకున్న అర్జున్, బ్లిట్జ్‌లో ఎనిమిది స్థానాలను మెరుగుపర్చుకొని ఐదో ర్యాంక్‌కు చేరుకున్నాడు. క్లాసికల్‌లో ఐదో స్థానంలో కొనసాగుతున్నాడు. ఇక, మాగ్నస్ కార్ల్‌సన్ మూడు ఫార్మాట్లలోనూ అగ్రస్థానాన్ని పదిలం చేసుకున్నాడు.



అమ్మాయిలు 5/5



- ఐదో టీ20లోనూ లంక ఓటమి
- హర్మన్ అర్ధ శతకం

క్లీన్‌స్వీప్ చేసిన భారత్

తిరువనంతపురం: హర్మన్‌ప్రీత్ కౌర్ (43 బంతుల్లో 9 ఫోర్లు, సిక్స్‌తో 68) అర్ధ శతకంతోపాటు బౌలర్లు సమష్టిగా రాణించడంతో.. శ్రీలంకతో ఐదు టీ20ల సిరీస్‌ను భారత మహిళల జట్టు 5-0తో క్లీన్‌స్వీప్ చేసింది. మంగళవారం జరిగిన ఐదో, ఆఖరి టీ20లో భారత్ 15 పరుగుల తేడాతో లంకపై గెలిచింది. తొలుత భారత్ 20 ఓవర్లలో 175/7 స్కోరు చేసింది. అరుంధతి (11 బంతుల్లో 27 నాటౌట్), అమన్‌జోత్ కౌర్ (21) దూకుడుగా ఆడారు. కవిష, రష్మిక, చమరి తలో రెండు వికెట్లు దక్కించుకొన్నారు. ఛేదనలో లంక ఓవర్లన్నీ ఆడి 160/7 స్కోరు మాత్రమే చేసింది. హాసిని పెరీరా (65), ఇమేషా దులానీ (50) హాఫ్ సెంచరీలు వృథా అయ్యాయి. అమన్‌జోత్, శ్రీచరణి, దీప్తి శర్మ, అరుంధతి తలో వికెట్ దక్కించుకొన్నారు. ఓపెనర్ చమరి ఆటపట్టు (2)ను అరుంధతి రెండో ఓవర్‌లోనే అవుట్ చేసింది. కానీ, మరో ఓపెనర్ హాసిని, దులానీ రెండో వికెట్‌కు 79 పరుగుల భాగస్వామ్యంతో లంకను గెలుపు బాటలో నిలిపారు. అయితే, 12వ ఓవర్‌లో దూకుడుగా ఆడుతున్న ఇమేషాను అమన్‌జోత్ పెవిలియన్ చేర్చడంతో.. భారత్ మ్యాచ్‌లోకి వచ్చింది. హాసినిని శ్రీచరణి వెనక్కి పంపడంతో లంక ఆశలు ఆవిరయ్యాయి. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా హర్మన్, 'ప్లేయర్ ఆఫ్ ద సిరీస్'గా షఫాలీ నిలిచారు.

తడబడి.. నిలబడి..: టాపార్డర్ విఫలమైనా.. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ అర్ధ శతకంతోపాటు డెత్ ఓవర్లలో అరుంధతి మెరుపులు మెరిపించడంతో భారత్ గ్రాండ్‌గా ముగించింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత్‌కు ఆరంభంలోనే గట్టిదెబ్బ తగిలింది. ఓపెనర్లు షెఫాలీ వర్మ (5), స్మృతి స్థానంలో అరంగేట్రం చేసిన కమలిని (12), హర్లీన్ డియోల్ (13) స్వల్ప స్కోర్లకే వెనుదిరిగారు. రిచా, దీప్తి శర్మ (7)ను ఆటపట్టు అవుట్ చేయడంతో భారత్ 77/5తో పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈ దశలో క్రీజులోకి వచ్చిన అమన్‌జోత్ సహకారంతో హర్మన్ స్కోరు బోర్డును నడిపించింది. వీరిద్దరూ ఆరో వికెట్‌కు 38 బంతుల్లో 61 పరుగులు జోడించారు. ఆరంభంలో ఆచితూచి ఆడిన హర్మన్.. ఆ తర్వాత బ్యాట్‌కు పని చెప్పింది. 15వ ఓవర్‌లో చమరి బౌలింగ్‌లో రెండు బౌండ్రీలు బాదిన హర్మన్.. ఫిఫ్టీ పూర్తి చేసుకొంది. ఆ తర్వాతి ఓవర్‌లో 6,4తో బ్యాట్ ఝుళిపించడంతో.. స్కోరు బోర్డు పరుగులు పెట్టింది. అయితే, అమన్‌జోత్‌ను రష్మిక.. హర్మన్‌ను కవిష అవుట్ చేశారు. కానీ, డెత్ ఓవర్లలో విరుచుకుపడిన స్నేహ్ రాణా (8 నాటౌట్), అరుంధతి.. ఎనిమిదో వికెట్‌కు కేవలం 14 బంతుల్లోనే 33 పరుగులు జోడించారు. ఆఖరి ఓవర్‌లో అరుంధతి మూడు ఫోర్లు, సిక్స్‌తో 20 పరుగులు రాబట్టడంతో.. టీమ్ స్కోరు 175 మార్క్‌ను అందుకొంది.

సంక్షిప్త స్కోర్లు

భారత్: 20 ఓవర్లలో 175/7 (హర్మన్‌ప్రీత్ 68, అరుంధతి 27 నాటౌట్; కవిష 2/11, ఆటపట్టు 2/21); **శ్రీలంక:** 20 ఓవర్లలో 160/7 (హాసిని 65, దులానీ 50; అరుంధతి 1/16, అమన్‌జోత్ 1/17, దీప్తి 1/28, చరణి 1/31).

భారత్‌తో సిరీస్.. వేలానికి బ్రాడ్‌మన్ క్యాప్



సిడ్నీ: ఆస్ట్రేలియా క్రికెట్ దిగ్గజం సర్ డొనాల్డ్ బ్రాడ్‌మన్ భారత్‌తో సిరీస్‌లో ధరించిన అరుదైన బ్యాగీ గ్రీన్ క్యాప్‌ను వేలం వేయనున్నారు. 1947-48లో స్వదేశం వేదికగా భారత్‌తో జరిగిన టెస్టు సిరీస్‌లో బ్రాడ్‌మన్ ఆ క్యాప్ ధరించాడు. స్వతంత్ర్య దేశంగా భారత జట్టు తొలి అంతర్జాతీయ పర్యటనలో భాగంగా అప్పుడు ఆస్ట్రేలియాలో ఆడింది. ఆ సిరీస్‌లో టీమిండియా ఆల్‌రౌండర్ శ్రీరంగ వాసుదేవ్ సోహానీకి బ్రాడ్‌మన్ ఆ క్యాప్‌ను బహూకరించారు. ఈ అరుదైన క్యాప్‌ను వచ్చేనెలలో వేలానికి ఉంచుతున్నట్టు నిర్వాహకులు వెల్లడించారు. ఆసీస్ 4-0తో భారత్‌పై గెలిచిన నాటి సిరీస్‌లో బ్రాడ్‌మన్ ఆరు ఇన్నింగ్స్‌ల్లో కలిపి 178.75 సగటుతో 715 పరుగులు చేశారు.

ఐపీఎల్‌కు 'బంగ్లా' సెగ!

ఆ దేశ ఆటగాళ్లను లీగ్‌లో ఆడిస్తే పిచ్‌లు తవ్వేస్తాం

- హిందూ సంఘాల హెచ్చరిక
- కేకేఆర్‌ను బాయ్ కాట్ చేయాలంటూ ప్రచారం

న్యూఢిల్లీ: బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న హింసకు వ్యతిరేకంగా వినిపిస్తున్న నిరసన సెగ ఐపీఎల్‌కు తాకింది. మెగా లీగ్‌లో బంగ్లా ఆటగాడు ముస్తాఫిజుర్‌ను ఆడిస్తే మ్యాచ్‌లను అడ్డుకొంటామని ఉజ్జయినిలోని హిందూ సంఘాలు హెచ్చరించాయి. బంగ్లా ఆటగాళ్లపై నిషేధం విధించాలని డిమాండ్ చేశాయి. దేశ ప్రజల మనోభావాలను బీసీసీఐ గౌరవించాలని రుణ ముక్తేశ్వర్ మహాదేవ్ ఆలయ ప్రధాన పూజారి మహావీర్ నాథ్ కోరారు. లేనిపక్షంలో ప్రదర్శనలతోపాటు పిచ్‌లను తవ్వేస్తామని హెచ్చరించారు. మినీ వేలంలో బంగ్లా పేసర్ ముస్తాఫిజుర్‌ను కోల్‌కతా నైట్ రైడర్స్ రూ. 9.20 కోట్లకు కొనుగోలు చేసింది. నైట్‌రైడర్స్ తీరు హిందువులను అవమానించే విధంగా ఉందని విమర్శలు వెల్లువెత్తాయి. ఈ క్రమంలో కేకేఆర్‌ను బాయ్‌కాట్ చేయాలనే ప్రచారం కూడా ఉధృతమైంది.

బాగా బరువు తగ్గిన అయ్యర్



రీఎంట్రీ ఆలస్యం

న్యూఢిల్లీ: గాయపడిన టీమిండియా బ్యాటర్ శ్రేయాస్ అయ్యర్ రీఎంట్రీ మరింత ఆలస్యమయ్యే అవకాశాలున్నాయి. న్యూజిలాండ్‌తో మూడు వన్డేల సిరీస్‌కు మరో పదిరోజుల సమయం మాత్రమే ఉంది. ఈ నేపథ్యంలో అతడు మంగళవారం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ (సీవోఈ)ని వీడాల్సి ఉంది. అయితే, బాగా బరువు తగ్గడంతో అయ్యర్ రీఎంట్రీ వాయిదా పడనుందని సమాచారం. మరో వారం సీవోఈలోనే చికిత్స తీసుకొని ఆ తర్వాత అతడు మైదానంలోకి దిగుతాడని తెలుస్తోంది.

స్నేహిత్ ట్రిపుల్ ధమాకా

టీటీలో మూడు పతకాలు



హైదరాబాద్: తెలుగు కుర్రాడు స్నేహిత్ ఇంటర్ ఇనిస్టిట్యూషనల్ టేబుల్ టెన్నిస్ చాంపియన్‌షిప్‌లో మూడు పతకాలతో అదరగొట్టాడు. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో మంగళవారం జరిగిన ఈ టోర్నీ డబుల్స్‌లో స్వర్ణం, సింగిల్స్‌లో రజతం, టీమ్ ఈవెంట్‌లో కాంస్యంతో కలిపి ట్రిపుల్ సాధించాడు.



వైకుంఠ ఏకాదశి సందర్భంగా మంగళవారం తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న భారత క్రికెటర్ తిలక్ వర్మ. చిత్రంలో బీసీసీఐ అపెక్స్ కౌన్సిల్ సభ్యుడు చాముండేశ్వర్‌నాథ్

బిజినెస్



దీర్ఘకాలిక వృద్ధికి మరిన్ని సంస్కరణలు

ఆర్థికవేత్తల సమావేశంలో మోదీ

న్యూఢిల్లీ: దేశంలో దీర్ఘకాలిక వృద్ధికి ఊతం ఇచ్చేందుకు విభిన్న రంగాల్లో కచ్చితమైన లక్ష్యంతో మరిన్ని సంస్కరణలు చేపట్టక తప్పదని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. 2047 నాటికి వికసిత్ భారత్ అందరి లక్ష్యం కావాలని సూచించారు. ఫిబ్రవరి ఒకటవ తేదీన ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ 2026-27 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో ఆర్థికవేత్తలతో ప్రధాని సమావేశమై వారి అభిప్రాయాలు, సలహాలు స్వీకరించారు. "ఆత్మనిర్భరత, వ్యవస్థాత్మక పరివర్తన : వికసిత్ భారత్ అజెండా" పేరిట నిర్వహించిన ఈ సమావేశంలో మాట్లాడుతూ ప్రపంచ శ్రేణి సామర్థ్యాల నిర్మాణం, ప్రపంచ అనుసంధానత సాధన అవసరమని నొక్కి చెప్పారు. 2047 నాటికి వికసిత్ భారత్ సాధన అనే లక్ష్యమే బడ్జెట్‌కు మార్గసూచి అని ఆయన చెప్పారు. ప్రపంచ కార్మిక శక్తికి, అంతర్జాతీయ మార్కెట్లకు దేశం కీలక హబ్‌గా నిలవాలని సూచించారు. తయారీ, సేవల రంగాల్లో ఉత్పాదకతను, పోటీ సామర్థ్యాన్ని పెంచేందుకు ఆర్థికవేత్తలు పలు సూచనలు చేశారు. ఈ ఏడాది విభిన్న రంగాల్లో కనివిని ఎరుగని రీతిలో సంస్కరణలు జరిగాయని, రాబోయే సంవత్సరంలో వాటిని మరింత కన్సాలిడేట్ చేసినట్టయితే ప్రపంచంలో వేగంగా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా భారత్ తన స్థానాన్ని పదిలంగా నిలబెట్టుకోగలుగుతుందని వారు సూచించారు.

2030 నాటికి మూడో స్థానానికి...

భారత ఆర్థిక వ్యవస్థ 4.18 లక్షల కోట్ల డాలర్ల పరిమాణంతో జపాన్‌ను పక్కకు నెట్టి ప్రపంచంలో నాలుగో ఆర్థిక వ్యవస్థగా మారిందని 2025లో చేపట్టిన సంస్కరణలపై విడుదల చేసిన నివేదికలో తెలిపింది. 2030 నాటికి 7.30 లక్షల కోట్ల డాలర్లతో జర్మనీని కూడా పక్కకు నెట్టి మూడో స్థానానికి చేరనున్నట్టు తెలియచేసింది.

స్టాక్ మార్కెట్ సంపదలో రూ.30 లక్షల కోట్ల వృద్ధి

2025లో సెన్సెక్స్ 8 శాతం అప్

ముంబై: ఈ సంవత్సరంలో స్టాక్ మార్కెట్ వర్గాల సంపద రూ.30.20 లక్షల కోట్ల మేర పెరిగింది. మంగళవారం ట్రేడింగ్ ముగిసేసరికి బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల మొత్తం మార్కెట్ విలువ రూ.471.72 లక్షల కోట్లుగా (5.24 లక్షల కోట్ల డాలర్లు) నమోదైంది. విదేశీ సంస్థాగత పెట్టుబడుల నిరవధిక ఉపసంహరణ, అమెరికా వాణిజ్య సుంకాల పోటు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, చాలా కంపెనీల షేర్లు అధిక ధరల వద్ద ట్రేడవుతుండటం, రూపాయి క్షీణత, కార్పొరేట్ల ఆదాయ వృద్ధిలో స్తబ్ధత వంటి పలు సవాళ్ల నేపథ్యంలో సైతం ఈక్విటీ సూచీలు వృద్ధి పథంలోనే పయనించాయి. 2024 రాబడులతో పోలిస్తే తక్కువే అయినప్పటికీ, ఈ ఏడాదిలో సెన్సెక్స్ 6,556.53 పాయింట్లు (8.39%) బలపడింది. నిఫ్టీ కూడా 2,000 పాయింట్లకు (9%) పైగా పెరిగింది. మార్కెట్లో దేశీయ మదుపరుల పెట్టుబడులు గణనీయంగా పెరగడం, దేశ ఆర్థిక స్థిరత్వం, బలమైన జీడీపీ వృద్ధి వంటి అంశాలు ఇందుకు దోహదపడ్డాయని మార్కెట్ విశ్లేషకులు పేర్కొన్నారు.

మరిన్ని విషయాలు..

- ఈ ఏప్రిల్‌లో బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల మొత్తం మార్కెట్ విలువ తొలిసారిగా రూ.400 లక్షల కోట్ల మైలురాయికి చేరింది.
- ఈ సంవత్సరం విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు (ఎఫ్ఐఐ) మన మార్కెట్ నుంచి ఏకంగా రూ.1.6 లక్షల కోట్ల (1800 కోట్ల డాలర్లు) పెట్టుబడులను ఉపసంహరించుకున్నారు.
- 2025 ఐపీఓ (తొలి పబ్లిక్ ఆఫరింగ్) నామ సంవత్సరంగా మారింది. 103 పెద్ద కంపెనీలు, 270 ఎస్ఎంఈలు (మొత్తం 373 ఐపీఓలు) కలిసి ప్రైమరీ మార్కెట్ నుంచి మొత్తం రూ.1.95 లక్షల కోట్లు సమీకరించాయి. అందులో ప్రధాన కంపెనీలు సమీకరించిన నిధుల (రూ.1.76 లక్షల కోట్లు) వాటాయే 94 శాతంగా ఉంది.

మార్కెట్ విలువపరంగా టాప్-5 కంపెనీలు

కంపెనీ	(రూ.కోట్లు)
రిలయన్స్ ఇండస్ట్రీస్	20,91,173
హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్	15,25,457
భారతీ ఎయిర్‌టెల్	11,86,978
టీసీఎస్	11,77,199
ఐసీఐసీఐ బ్యాంక్	9,60,478

సంవత్సరాల వారీగా మార్కెట్ సంపద వృద్ధి


ఏడాది	రూ. లక్షల కోట్లు
2025	30.20
2024	77.66
2023	81.90



స్వల నష్టాల్లో ముగింపు

అంతర్జాతీయ మార్కెట్ల బలహీన సంకేతాలు, విదేశీ పెట్టుబడుల ఉపసంహరణ, ఏడాది చివరిలో స్తబ్ధత కారణంగా ఈక్విటీ సూచీలు మంగళవారం స్వల్ప నష్టాల్లో ముగిశాయి. సెన్సెక్స్ మరో 20.46 పాయింట్లు కోల్పోయి 84,675.08 వద్ద, నిఫ్టీ 3.25 పాయింట్ల నష్టంతో 25,938.085 వద్ద ముగిశాయి. సెన్సెక్స్ గడిచిన ఐదు రోజుల్లో 892.4 పాయింట్లు నష్టపోయింది.

manepally Jewellers Pvt. Ltd. trusted legacy since 1890
MANEPALLY DIGITAL GOLD APP Ph: 99120 10888



బంగారం ధరలు (10 గ్రాములకు రూ.లలో)

	24 క్యారెట్లు	22 క్యారెట్లు	కేజీ వెండి
హైదరాబాద్	1,36,200	1,24,850	2,58,000
విజయవాడ	1,39,000	1,29,000	2,45,000
విశాఖపట్నం	1,39,230	1,27,650	2,58,000
రాజమండ్రి	1,36,200	1,24,850	2,33,000
ప్రొద్దుటూరు	1,38,900	1,27,790	2,40,000
ముంబై	1,34,600	1,23,290	2,32,330

ఈ ఏడాది ఆర్జనలో అంబానీయే టాప్


మరో రూ.1.39 లక్షల కోట్లు పెరిగిన సంపద

ఈ ఏడాది అత్యధికంగా సంపద పోగేసిన భారత కుబేరుల్లో రిలయన్స్ ఇండస్ట్రీస్ అధిపతి ముకేశ్ అంబానీ అగ్రస్థానంలో నిలిచారు. బ్లూంబర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ రియల్ టైం డేటా ప్రకారం.. 2025లో ఇప్పటివరకు (మంగళవారం నాటికి) అంబానీ వ్యక్తిగత సంపద 1,540 కోట్ల డాలర్ల (సుమారు రూ.1.39 లక్షల కోట్లు) మేర పెరిగింది. ఈ ఏడాదిలో రిలయన్స్ షేరు ధర దాదాపు 30% మేర పుంజుకోవడం ఇందుకు దోహదపడింది. ప్రస్తుతం దేశంలో ఆయనే నం.1 ధనికుడు కాగా.. ప్రపంచ శ్రీమంతుల జాబితాలో 18వ స్థానంలో ఉన్నారు.

నాడార్ సంపదలో అత్యధిక క్షీణత

హెచ్‌సీఎల్ టెక్ వ్యవస్థాపకులు శివ్ నాడార్ ఈ ఏడాది అత్యధికంగా సంపద కోల్పోయిన కుబేరుడిగా మిగిలారు. హెచ్‌సీఎల్ టెక్ షేరు ధర 15% మేర క్షీణించడంతో నాడార్ సంపద 543 కోట్ల డాలర్ల (సుమారు రూ.49వేల కోట్లు) మేర తరిగిపోయింది.

ఫారం గేటు అమ్మకం ధరలు (నెక్ 100 గుడ్లు)



31వ తేదీ			
హైదరాబాద్	630	విజయవాడ	660
వరంగల్	632	గోదావరి	620
చిత్తూరు	703	విశాఖపట్నం	660
		డజను గుడ్లు రూ.	90

ఫామ్‌గేట్ ధర — వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్



హైదరాబాద్	147	విజయవాడ	140
వరంగల్	147	గుంటూరు	145
కరీంనగర్	147	ఒంగోలు	145
మహబూబ్‌నగర్	147	చిత్తూరు	146
కర్నూలు	147	నెల్లూరు	151
విశాఖపట్నం	131	అనంతపురం	151
గోదావరి	140		

టాక్సీ సెగ్మెంట్‌లోకి హ్యుండయ్

మార్కెట్లోకి 'ప్రైమ్ హెచ్‌బీ, ప్రైమ్ సెడాన్



న్యూఢిల్లీ: ఆటోమొబైల్ దిగ్గజం హ్యుండయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ టాక్సీల విభాగంలోకి అడుగుపెట్టింది. టాక్సీ, ఫ్లీట్ ఆపరేటర్ల అవసరాలను లక్ష్యంగా చేసుకుని ప్రత్యేకంగా రూపొందించిన ప్రైమ్ హెచ్‌బీ (హ్యాచ్‌బ్యాక్), ప్రైమ్ ఎస్‌డీ (సెడాన్) మోడళ్లను విడుదల చేసింది. ప్రైమ్ హెచ్‌బీ ప్రారంభ ధర రూ. 5.99 లక్షలు, ప్రైమ్ ఎస్‌డీ ప్రారంభ ధర రూ. 6.89 లక్షలుగా నిర్ణయించింది. ఈ రెండు మోడళ్లు 1.2 లీటర్ కప్పా 4-సిలిండర్ పెట్రోల్-సీఎన్‌జీ ఇంజన్‌తో వస్తుండగా.. తక్కువ నిర్వహణ ఖర్చులు, మెరుగైన మైలేజ్‌తో టాక్సీ ఆపరేటర్లకు లాభదాయకతను పెంచుతాయని కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ బాధ్యతలు చేపట్టనున్న తరుణ్ గార్గ్ తెలిపారు. ప్రైమ్ ఎస్‌డీ కిలో సీఎన్‌జీకి 28.40 కిలోమీటర్లు, ప్రైమ్ హెచ్‌బీ 27.32 కిలోమీటర్ల మైలేజ్‌ను అందిస్తాయని కంపెనీ తెలిపింది. రెండు కార్లలోనూ 6 ఎయిర్ బ్యాగులు, రియర్ ఏసీ వెంట్స్, పవర్ విండోలు, రియర్ పార్కింగ్ సెన్సర్లు, సెంట్రల్ లాకింగ్, స్పీడ్ లిమిటింగ్ ఫంక్షన్ వంటి ఆధునాతన ఫీచర్లతో పాటు కమర్షియల్ మొబిలిటీకి అవసరమైన ఇతర ఫీచర్లు ఉన్నాయి. అట్లాస్ వైట్, టైఫూన్ సిల్వర్, ఆబిస్ బ్లాక్ అనే మూడు రంగుల్లో ఈ మోడళ్లు అందుబాటులో ఉంటాయి.

కృత్రిమ మేధ సమేత రిలయన్స్

- పది రెట్ల ఉత్పాదకత లక్ష్యం
- ఏఐ మ్యానిఫెస్టో ముసాయిదాను ఆవిష్కరించిన ముకేశ్ అంబానీ

న్యూఢిల్లీ: మార్కెట్ దిగ్గజం రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఆర్ఐఎల్) చైర్మన్ ముకేశ్ అంబానీ తన కంపెనీని పూర్తిగా కృత్రిమ మేధ (ఏఐ) సాంకేతిక ఆధారిత కంపెనీగా మార్చాలనుకుంటున్నారు. ఇందుకోసం రిలయన్స్ ఏఐ మ్యానిఫెస్టో ముసాయిదాను మంగళవారం ఆవిష్కరించారు. ఏఐ ద్వారా కంపెనీలోని 6 లక్షలకు పైగా ఉద్యోగుల ఉత్పాదకతను పది రెట్లు పెంచడంతోపాటు దేశ ఆర్థిక వ్యవస్థ, సమాజంపై పదింతల ప్రభావాన్ని చూపడమే ఈ ప్రణాళిక లక్ష్యం. కృత్రిమ మేధను మానవ చరిత్రలో అత్యంత పరిణామపూర్వక సాంకేతిక అభివృద్ధిగా అంబానీ అభివర్ణించారు. "కొండంత ఏఐ సామర్థ్యంలో ప్రపంచం ఇప్పటివరకు చూసింది దాని కొనను మాత్రమే. కానీ, అప్పుడే దాన్ని చూసి ఆశ్చర్యపోతోంది. ఇతర సాంకేతికతలతో కలిసి మానవాళి ఎదుర్కొంటున్న సంక్లిష్ట సమస్యలకు పరిష్కారం చూపగలిగే సామర్థ్యం ఏఐకి ఉంది" అని ఆయన కంపెనీ ఉద్యోగులను ఉద్దేశించి అన్నారు. దేశంలో డిజిటల్ విప్లవానికి సారథ్యం వహించిన తీరుగానే భారత ఏఐ పరివర్తనానికీ రిలయన్స్ నాయకత్వం వహించాలనుకుంటున్నదని అన్నారు. ప్రతి భారతీయుడికీ అందుబాటు ధరలో ఏఐ సేవలను అందించడమే తమ లక్ష్యమన్నారు. ఏఐ ప్రణాళిక ముసాయిదాకు తుది రూపునిచ్చేందుకు రిలయన్స్ తన ఉద్యోగుల అభిప్రాయాన్ని కోరింది.

నవ్య

కుటుంబ కదంబం

బుధవారం • 31 డిసెంబరు 2025

ఫ్యాషన్



ముందు, వెనక లేదా పక్కన ఒక చిన్న స్లిట్‌ను కలిగి ఉండే డ్రస్... 'స్లిట్ డ్రస్'. అందానికి అందంతో పాటు, సౌకర్యానికి సౌకర్యాన్ని అందించడం కోసమే ఈ ఏర్పాటు. అయితే స్లిట్ ఎంత పొడవుండాలి? ఎంత ఎత్తులో ఉండాలి? అన్నది వారి వారి ఇష్టానిష్టాల మీద ఆధారపడి ఉంటుంది. రెడ్ కార్పెట్‌కూ, రోజువారీ వస్త్రధారణకూ, అధికారిక, అనధికారిక వేడుకలకూ ఈ స్లిట్ డ్రస్‌ను ఎంచుకోవచ్చు. న్యూ ఇయర్ సంబరాల్లో ఈ డ్రస్‌తో అదరగొట్టాలనుకుంటే ఇవిగో ఈ చిట్కాలు పాటించాలి.

న్యూ ఇయర్ నయా డ్రస్



నూతన సంవత్సర వేడుకల్లో మెరుపుతీగలా వెలిగిపోవాలని కోరుకోని వాళ్లుండరు. అలాంటి వాళ్లు ఇలాంటి స్లిట్ డ్రస్‌లో సరికొత్త స్టైల్‌తో మెరుపులు చిందించవచ్చు.

- డ్రస్ ఒంటికి హత్తుకుని ఉండి తీరాలి. వదులుగా లేదా మరీ బిగుతుగా ఉండకూడదు
- నడిచేటప్పుడు ముడతలు ఏర్పడకుండా చూసుకోవాలి. అలాగే పారదర్శకంగా లేకుండా చూసుకోవాలి
- ఈ డ్రస్‌కు హైహీల్స్, బూట్స్ బాగుంటాయి
- పార్టీల కోసం ఎరుపు, నలుపు, తెలుపు రంగుల స్లిట్ డ్రస్‌లను ఎంచుకోవాలి
- నాజూకైన కాళ్లు కలిగినవాళ్లు స్లిట్‌ను తమకు తగ్గట్టుగా పెంచుకోవచ్చు
- స్లిట్ పరిమితంగా ఉండి, నడక ఇబ్బందికరంగా ఉండకూడదు అనుకుంటే డ్రస్ వెనక వైపు చిన్న స్లిట్ ఏర్పాటు చేసుకోవాలి
- రేయాన్ మెటీరియల్‌తో తయారైన స్లిట్ డ్రస్‌లు సౌకర్యవంతంగా ఉంటాయి
- లో కట్ స్లిట్ డ్రస్ కోసం ప్లంజ్ బ్రాసరీ ఎంచుకోవాలి. బ్యాక్‌లెస్ లేదా స్ట్రాప్‌లను కలిగి ఉండే డ్రస్ ఎంచుకుంటే, అథెసివ్ లేదా స్ట్రాప్‌లెస్ బ్రాసరీలు ఎంచుకోవాలి
- స్లిట్ డ్రస్ వేసుకున్నవాళ్లు కూర్చున్నప్పుడు ఇబ్బంది పడకుండా ఉండాలంటే, డ్రస్ లోపల ధరించడం కోసం హై వెయిస్టెడ్ షేపింగ్ షార్ట్స్ ఎంచుకోవాలి. దీంతో శరీరం చక్కని ఆకృతిని సంతరించుకోవడంతో పాటు, కూర్చున్నప్పుడు ఎబ్బెట్టుగా లేకుండా సౌకర్యవంతంగా ఉంటుంది.







పర్యావరణహితం

పాత సంవత్సరానికి వీడ్కోలు పలికి కొత్త సంవత్సరానికి స్వాగతం పలికే తరుణమిది. మన జీవితాల్లో, పర్యావరణాల్లో సానుకూల మార్పులను ప్రతిబింబించడానికి అనువైన సమయం కూడా ఇదే! అందుకోసం ఇంటి విషయాల్లో పర్యావరణహితమైన ప్రత్యామ్నాయాలను ఎంచుకోవాలి. అలాంటి కొన్ని చిట్కాలు మీకోసం...

అలంకరణలు: సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులకు బదులుగా రీయూజబుల్ లేదా రీసైకిల్‌కు వీలున్న అలంకరణ వస్తువులను ఉపయోగించాలి. అందుకోసం ఫ్యాబ్రిక్‌తో తయారైన బ్యానర్లు వాడుకోవచ్చు. సహజసిద్ధ పదార్థాలైన కలప, వెదురుతో తయారైన వస్తువులను వాడుకోవచ్చు. ఎండిన పూరేకులు, బయోడిగ్రేడబుల్ మెరుపులు లాంటి వాటిని రంగోలీల అలంకరణ కోసం వాడుకోవచ్చు



అన్నపానీయాలు: కార్బన్ ఫుట్‌ప్రింట్‌ను తగ్గించడం కోసం మన వంతుగా సేంద్రియ పదార్థాలనే వాడుకోవచ్చు. స్థానికంగా పండిన పండ్లు, కూరగాయలను ఎంచుకోవచ్చు. వేడుకలో వండి, వడ్డించే పదార్థాల ప్రత్యేకతలు, విశిష్టతల వివరించి అతిథులను ఆశ్చర్యపరచవచ్చు. ఆహార వృథాను అరికట్టడం కోసం విందుకు హాజరయ్యే వాళ్లందరూ స్వీయపాకాలను వెంట తీసుకొచ్చి పంచుకుని తినొచ్చు

లైటింగ్: విద్యుత్ ఆదా చేసే ఎల్ఇడి లైట్లు వాడుకోవాలి. వీలైతే సౌరశక్తితో నడిచే లాంతర్లు, పారాఫిన్‌కు బదులుగా సోయా, తేనెటీగ మైనంతో తయారైన కొవ్వొత్తులు వాడుకోవచ్చు.

పాటలు: అతిథులకు ఇష్టమైన పాటల జాబితాను రూపొందించి వినిపించవచ్చు. వైర్ కలిగి ఉండే స్పీకర్లకు బదులుగా బ్లూటూత్ స్పీకర్లను ఉపయోగించి విద్యుత్తు వినియోగాన్ని తగ్గించుకోవచ్చు. అదే సమయంలో స్పీకర్లు రీచార్జ్ బ్యాటరీలను కలిగి ఉండేలా చూసుకోవాలి

బహుమతులు: కొత్త సంవత్సరం బహుమతుల కోసం చిన్న చిన్న మొక్కలు, ఇంట్లో తయారుచేసిన కొవ్వొత్తులు, స్ట్రాలు, వస్త్రంతో తయారైన టోట్ బ్యాగ్స్ ఎంచుకోవచ్చు. ఈ బహుమతులు పర్యావరణ పరిరక్షణకు దోహదపడడంతో పాటు, ఆ ప్రత్యేకమైన రాత్రిని ఎప్పటికీ శాశ్వత జ్ఞాపకంగా మారుస్తాయి

రవాణా: కార్లు, మోటార్‌సైకిళ్లు, క్యాబ్‌లకు బదులుగా సైకిళ్లు, ఎలక్ట్రిక్ వాహనాల్లో వచ్చేలా అతిథులను ప్రోత్సహించాలి

వ్యర్థాల నిర్వహణ: రీసైక్లింగ్, కంపోస్టింగ్, చెత్తల కోసం వేర్వేరు చెత్తబుట్టలను కేటాయించి, వ్యర్థాల నిర్వహణ సజావుగా సాగేలా అతిథులకు అవగాహన కల్పించాలి

ప్రత్యామ్నాయాలు: ప్లాస్టిక్ ప్లేట్లు, కప్పులు, గ్లాసులకు బదులుగా రీయూజబుల్ గ్లాస్, వెదురు, స్టెయిన్‌లెస్ స్టీన్ వస్తువులను ఉపయోగించుకోవాలి.

చివరి వరకూ ఇక్కడే

లైఫ్



ఎంజీఆర్ నామకరణం చేశారు... 'వాసుకి' అని. తమిళ చిత్రంతో పరిశ్రమలోకి అడుగుపెట్టారు. 'పాకీజా'గా తెలుగు తెరకు పరిచయమయ్యారు. హాస్యం పండించినవి... నటనతో మెప్పించినవి... వైవిధ్యమైన పాత్రలు... నూట యాభైకి పైగా చిత్రాలు. ప్రేక్షకుల హృదయాల్లో స్థానం సంపాదించుకున్న పాకీజా ఇప్పుడు కష్టాలతో కాపురం చేస్తున్నారు. నా అన్నవారు లేక... కోనసీమ జిల్లా రావులపాలెంలోని వృద్ధాశ్రమంలో ఒంటరి జీవితాన్ని గడుపుతున్న ఆమె 'నవ్య'తో తన ప్రయాణం గురించి ఇలా చెప్పుకొచ్చారు.

"జీవితం ఎప్పుడు ఏ మలుపు తీసుకొంటుందో చెప్పలేం. ఒకప్పుడు వరుస సినిమాలతో బిజీగా ఉన్న నేను... నేడు ఇలాంటి క్లిష్ట పరిస్థితిల్లో ఉంటానని అస్సలు ఊహించలేదు. నా అసలు పేరు... వాసుకి క్రిష్ణన్. తమిళనాడులోని మదురైకి 90 కిలోమీటర్ల దూరంలో ఉన్న కారైకుడి మా స్వస్థలం. అమ్మ భాగ్యలక్ష్మి. నాన్న క్రిష్ణన్. నాకు ఒక చెల్లి. పేరు... తమిళ అరసి. పలు కారణావల్ల నా చదువు పదో తరగతితోనే ఆగిపోయింది. ఎంజీఆర్‌తో కలిసి మా నాన్న రాజకీయాల్లో తిరిగేవారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎంజీఆర్ మా ఊరు వచ్చిన సమయంలో నాకు 'వాసుకి' అని నామకరణం చేశారట. నేను కూడా నాన్న బాటలోనే నడిచాను. మాజీ సీఎం జయలలిత ఎన్నికల ప్రచారంలో చురుగ్గా పాల్గొనేదాన్ని. ఎంజీఆర్, జయలలిత... ఇద్దరూ నాకు ఇష్టమైన వ్యక్తులు. అందుకు గుర్తుగా నా రెండు చేతుల మీద వారి పేర్లు పచ్చబొట్టు వేయించుకున్నాను. జీవితం ఆనందంగా సాగిపోయేది. అయితే జయలలిత చనిపోయాక నాకు కష్టాలు మొదలయ్యాయి.

> సీఆర్సీ ఓల్డేజ్ హోమ్‌లో వసతులన్నీ బాగున్నాయి. ఇక్కడ నా బాగోగులు చూసుకొంటున్న కార్యదర్శి వెంకటరెడ్డికి కృతజ్ఞతలు. నా తుది శ్వాస వరకూ ఇక్కడే ఉంటాను. ఆధార్‌ను కూడా ఈ అడ్రెస్‌కే మార్చుకొంటున్నాను.

తెలుగులోకి అలా...

తెరపై కనిపించాలనే కోరిక నాకు చిన్నప్పటి నుంచీ బలంగా ఉండేది. అటువైపు ప్రయత్నిస్తానంటే ఇంట్లోవాళ్లు ఒప్పుకోలేదు. నేను పట్టువదల్లేదు. ఎలాగో ఇంట్లోవాళ్లను ఒప్పించి, చెన్నై వెళ్లి సినిమా ప్రయత్నాలు మొదలుపెట్టాను. నాన్నకు ఎంజీఆర్‌తో పరిచయంవల్ల మార్గం సుగమం అయింది. 1987లో హీరో ప్రభు చిత్రంతో తొలిసారి తెరపై నన్ను నేను చూసుకున్నాను.



అక్కడి నుంచి వరుస అవకాశాలు వచ్చాయి. 1991లో విడుదలైన 'అసెంబ్లీ రౌడీ'లో పాకీజాగా తెలుగు ప్రేక్షకులకు పరిచయమయ్యాను. ఇది తమిళ చిత్రం 'వేలై కిడైచుడుచ్చు'కు రీమేక్. అందులో నా పాత్ర చూసిన మోహన్‌బాబు గారు... తెలుగులో కూడా నన్నే చేయమన్నారు. అలా 'పాకీజా'గా ఇక్కడి ప్రేక్షకులకు దగ్గరయ్యాను.

పెళ్లి తరువాత...

ఇప్పటికి తమిళంలో వంద, తెలుగులో యాభైకి పైగా సినిమాల్లో నటించాను. వరుస ప్రాజెక్టులు, అందుకు తగిన డబ్బు... జీవితం సాఫీగా సాగిపోతోంది. సివిల్ ఇంజనీర్ రాజ్‌కుమార్‌తో ప్రేమలో పడ్డాను. ఇద్దరం ఇష్టపడి పెళ్లి చేసుకున్నాం. కానీ కొంత కాలానికే ఆ సంతోషం ఆవిరైపోయింది. తను మద్యానికి బానిసయ్యాడు. తాగుడు కోసం నా దగ్గరున్న డబ్బు, బంగారం... మొత్తం కరిగించేశాడు. మరోవైపు అమ్మకు క్యాన్సర్ రావడంతో... వైద్యానికి నా శక్తికి మించి డబ్బు ఖర్చు పెట్టాల్సివచ్చింది. అదే సమయంలో నాన్న మరణించడంతో, కుటుంబ భారం నాపై పడింది. కొన్నాళ్లకు వ్యసనాల నుంచి బయటపడలేక నా భర్త కూడా మరణించాడు. ఆర్థిక ఇబ్బందులతో రోడ్డున పడ్డాను.

ఏ దిక్కూ లేక...

అరవై ఏళ్ల వయసులో ఆదుకొనేవారు లేక అవస్థలు పడ్డాను. నాదనుకున్న తమిళ పరిశ్రమ నన్ను అసలు పట్టించుకోలేదు. అక్కడ ఇక్కడా తిరిగి చివరకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని రావులపాలెం వచ్చాను. ఇక్కడి సీఆర్సీ ఓల్డేజ్ హోమ్‌లో ఆశ్రయం పొందాను. నా పరిస్థితి గురించి 'ఆంధ్రజ్యోతి'లో ఒక కథనం ప్రచురితమైంది. అది చూసి ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గారు స్పందించారు. రెండు లక్షల తక్షణ సాయం అందించారు. చిరంజీవి గారు, నాగబాబు గారు ఆర్థికంగా నాకు అండగా నిలిచారు. దాంతో నాకు కొంత భరోసా, ఆసరా లభించాయి. మోహన్‌బాబు గారి కుటుంబం నా కళ్లకు ఆపరేషన్ చేయించింది. రవితేజ కూడా సాయం చేశారు. ఇక్కడికి వచ్చాక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు నన్ను సత్కరించారు. అన్ని విధాలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు."

• **ఇరగవరపు రవిశంకర వేణుగోపాల్,** రావులపాలెం

అందం పదిలం

రోజూ చేసే కొన్ని పొరపాట్ల వల్ల అందం ప్రభావితమవుతూ ఉంటుంది. అలాకాకుండా ఎప్పుడూ అందంగా కనిపించాలంటే ఏ జాగ్రత్తలు పాటించాలో తెలుసుకుందాం..!

- రాత్రి పడుకునేముందు మేకప్‌ను పూర్తిగా తొలగించాలి. చెంపలు, ముక్కు, నుదురు, కనురెప్పలను క్లెన్సర్‌లో ముంచిన దూదితో శుభ్రంగా తుడవాలి. తరువాత నైట్ క్రీమ్ రాసుకుంటే చర్మం తేమతో నిండి చక్కగా మెరుస్తుంది. దీన్ని పరిమితంగా తగినంత మాత్రమే రాసుకోవాలి. ఎక్కువైతే ముఖంపై మొటిమలు, గుల్లలు వచ్చే అవకాశం ఉంటుంది.
- మంచి నీటిలో ముంచిన దూది ఉండతో పెదవులను సున్నితంగా తుడుస్తూ లిప్‌స్టిక్‌ను తొలగించాలి. ఆపైన వెన్న లేదా పేరిన నెయ్యితో సున్నితంగా మర్దన చేస్తే రక్తప్రసరణ జరిగి పెదవులు మృదువుగా మారడంతోపాటు మంచి ఛాయతో మెరుస్తుంటాయి.



- కాటుక, ఐషాడో, మస్కారా లాంటివాటిని ఎక్కువసేపు ఉంచుకోకూడదు. వీటిని అలాగే ఉంచుకుని నిద్రిస్తే కళ్లు అలసినట్లు కనిపిస్తాయి. కంటి చుట్టూ నల్లని వలయాలు కూడా ఏర్పడతాయి. మేకప్ ఉత్పత్తుల్లో ఉండే రసాయనాల వల్ల కళ్లు ఎరుపెక్కడం, కళ్లనుంచి నీళ్లు కారడం, దురద, మంట లాంటి సమస్యలు రావచ్చు. కాబట్టి నిద్రకు ఉపక్రమించేముందు వీటిని తప్పని సరిగా తొలగించాలి.
- నిద్రించేముందు హెయిర్ స్టయిల్‌ను కూడా తీసివేయాలి. చిక్కులు లేకుండా శిరోజాలను లావుపాటి పళ్లున్న దువ్వెనతో దువ్వుకొని వదులుగా ఉండేలా బ్యాండ్ పెట్టుకోవాలి. దీనివల్ల తలకు పట్టిన చెమట ఆరుతుంది. చుండ్రు రాకుండా ఉంటుంది.

పోరాటమే నా భాష

టెన్నిస్ రాకెట్ పట్టినా.. మైక్రోఫోన్ ముందు కూర్చున్నా ఆమె శైలే వేరు. గెలుపోటములను సమానంగా స్వీకరించి వ్యక్తిగత జీవితంలోని తుపానులను సైతం చిరునవ్వుతో ఎదుర్కొని నిలబడిన ధీశాలి ఆమె. క్రీడాకారిణిగా ఉన్నత శిఖరాలను అధిరోహించిన టెన్నిస్ స్టార్ సానియా మీర్జా.. జీవితపు రెండో ఇన్నింగ్స్‌లో 'పాడ్‌కాస్టర్' అవతారమెత్తారు. ఈ సందర్భంగా సానియా పలు విషయాలను పంచుకున్నారు.



సానియా మీర్జా కొత్త పాడ్‌కాస్ట్ 'సర్వింగ్ ఇట్ అప్ విత్ సానియా' ఇప్పుడు డిజిటల్ ప్రపంచంలో సెన్సేషన్. సెలబ్రిటీల గురించి మనం పైపైన చూసే విషయాల కంటే వారిలోని అసలైన మనుషులను ఆవిష్కరించే ప్రయత్నమిది. "క్రీడలే నా ప్రపంచం, కానీ నా అంతరంగం కేవలం మైదానానికే పరిమితం కాదు. ఎన్నో ఏళ్లుగా నా సన్నిహితులతో, స్నేహితులతో సోఫా మీద కూర్చుని మనసు విప్పి మాట్లాడుకునే ఆత్మీయ సంభాషణలను కెమెరా ముందుకు తీసుకురావాలనే ఆలోచనే ఈ షో. ఇది ముందే రాసుకున్న స్క్రిప్ట్ కాదు. రెండు హృదయాల మధ్య జరిగే సహజమైన ప్రయాణం" అని తన కొత్త ప్రాజెక్ట్ వెనకున్న ఉద్దేశాన్ని వివరించారు సానియా.

సవాళ్లే సోపానాలు

గడచిన కాలంలో సానియా వ్యక్తిగత జీవితంపై ఎన్నో చర్చలు నడిచాయి. కానీ, ఏనాడూ ఆమె తడబడలేదు. మౌనంగానే తన హుందాతనాన్ని చాటుకున్నారు. "నిజాయితీగా ఉండటం నా బలం. జీవితంలో ఎదురుదెబ్బలు తగిలినప్పుడు కుంగిపోవడం సహజం, కానీ వాటిని తట్టుకుని నిలబడటమే అసలైన విజయం. నాకు ఆ శక్తి క్రీడల నుంచి, నా తల్లిదండ్రుల నుంచి వచ్చింది. ప్రతి రోజు మన ప్రణాళిక ప్రకారం సాగదు. కొన్నిసార్లు సవాళ్లు ఎదురవుతాయి. కానీ ఆ మరుసటి రోజు మళ్లీ అదే ఉత్సాహంతో, కొత్త ఆశలతో నిలబడటమే నేను నేర్చుకున్న పాఠం" అంటూ సానియా చెప్పే మాటలు మహిళల్లో స్ఫూర్తి నింపుతున్నాయి.

స్టార్‌గా.. తల్లిగా..

దుబాయ్ నుంచి ఇండియా వరకు విస్తరించిన టెన్నిస్ అకాడమీలు, బ్రాండ్ ఎండార్స్‌మెంట్లు, కామెంట్రీ బాధ్యతలు.. వీటిమధ్య ఏడేళ్ల కుమారుడు ఇజాన్ పెంపకం.. ఇవన్నీ ఎలా సమన్వయం చేయగలుగుతున్నారన్న ప్రశ్నకు.. "ఇది చాలా స్పష్టమైన ప్రాధాన్యతలతో కూడుకున్న విషయం. నా కుమారుడు ఇజాన్‌కు నేను ఒక బలమైన ఆశ్రయంలా ఉండాలని కోరుకుంటాను. కొన్ని రోజులు పని ఒత్తిడి వల్ల వాడిని చూడలేకపోతాను. కానీ, ఆ కష్టమంతా వాడి భవిష్యత్తు కోసమేనని తెలుసు. నేను ప్రయాణాల్లో ఉన్నప్పుడు నా కుటుంబం.. మా నాన్న, అమ్మ లేదంటే చెల్లెలు ఇజాన్ వెంట ఉండేలా చూసుకుంటాను. నా గమ్యం ఏంటో నాకు తెలుసు. అక్కడికి చేరుకోవడానికి ఎన్ని అడ్డంకులు వచ్చినా వెనుకాడను" అని సానియా తన భవిష్యత్ ప్రణాళికలు బయటపెట్టారు.



చిన్నచిన్న అడుగులతోనే లక్ష్యం

ముప్పైలలో ఉన్న మహిళలకు ఫిట్‌నెస్ ఒక పెద్ద టాస్క్. ముఖ్యంగా ప్రసవం తర్వాత పెరిగిన బరువుపై సానియా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "ప్రసవం తర్వాత మహిళల శరీరం ఎన్నో మార్పులకు లోనవుతుంది. వెంటనే సన్నబడాలని మీ మీద మీరు ఒత్తిడి పెట్టుకోవద్దు. మీ శరీరానికి సమయం ఇవ్వండి. మొదట ఒక పది నిమిషాల నడకతో ప్రారంభించండి. రోజూ ఏదో ఒక శారీరక కదలిక ఉండేలా చూసుకోండి. జిమ్ అయినా, ఆటలైనా, కనీసం వేగంగా నడవడమైనా సరే.. ఈ చిన్నచిన్న అడుగులే మిమ్మల్ని లక్ష్యానికి చేరువ చేస్తాయి" అని సానియా తన ఫిట్‌నెస్ రహస్యాన్ని బయటపెట్టారు.


బ్రోకలీని ఎలా తినాలి?



పాస్తా, సలాడ్ లాంటి వాటిలో బ్రోకలీని చేరిస్తే వాటి రుచి రెట్టింపవుతుంది. అంతే కాదు బ్రోకలీలో ఉండే విటమిన్లు, పీచుపదార్థాలు, యాంటీ ఆక్సిడెంట్లు కలిసి రోగనిరోధక శక్తిని పెంచి శరీరానికి పోషణను అందిస్తాయి. ఈ బ్రోకలీని ఆహారంలో ఎలా చేర్చాలో తెలుసుకుందాం...


- బ్రోకలీని ఆవిరిమీద ఉడికించి ఆహారంలో చేరిస్తే దానిలో సి, కె విటమిన్లు పూర్తిగా నిలిచి ఉంటాయి. క్యాన్సర్ నిరోధానికి ఉపకరించే సల్ఫోరాఫేన్ సమ్మేళనం, క్లోరోఫిల్ సమ్మేళనం, ఐరన్, కాల్షియం, ప్రొటీన్లు, ఫోలేట్ లాంటి పోషకాలు ఆవిరి కాకుండా ఉంటాయి. బ్రోకలీని కేవలం మూడు నుంచి అయిదు నిమిషాలు మాత్రమే ఆవిరిమీద ఉడికించడం మంచిది. లేత ఆకుపచ్చ రంగులోకి మారి కొద్దిగా మెత్తబడగానే స్టవ్ మీద నుంచి దించాలి. అదే మైక్రోవేవ్‌లో అయితే రెండు నిమిషాలకు మించి ఉంచకూడదు.
- బ్రోకలీ ముక్కలను నీటిలో ఉడికించడం లేదా నూనెలో వేయించడం వల్ల పీచు పదార్థాలు మాయం కానప్పటికీ మిగిలిన పోషకాలు గణనీయంగా తగ్గుతాయి.
- వండడానికి అరగంట ముందే బ్రోకలీని గుత్తులుగా తరిగి పెట్టుకోవాలి. ఇలా చేయడం వల్ల సల్ఫోరాఫేన్ సమ్మేళనం వృద్ధి పొందుతుంది. గుత్తులను మరీ చిన్నగా తరగకూడదు. వీలైతే చేత్తో తుంచడం మంచిది.
- ఆలివ్ ఆయిల్‌ను జతచేసి బ్రోకలీని ఆహార పదార్థాల్లో కలిపితే శరీరం త్వరగా పోషకాలను శోషించుకుంటుంది.
- బ్రోకలీని పగటిపూట ఆహారంలో చేర్చుకుంటే త్వరగా జీర్ణమవుతుంది. తక్షణ శక్తి లభిస్తుంది.

ముత్యాల ముగ్గు





ఎం.హారతి,
మంగళంబాడు, తిరుపతి జిల్లా



16 చుక్కలు
2 వరుసలు
2 వరకు సరిచుక్క

మీరు ముగ్గులు బాగా వేస్తారా? అయితే చక్కటి చుక్కల ముగ్గులను కాగితంపై గీసి, రంగులు వేసి మాకు పంపండి! ఎన్ని చుక్కలు, ఎన్ని వరుసలు లాంటి వివరాలను కూడా రాయండి. మీ పేరు, మీ పూర్తి అడ్రస్, పాస్‌పోర్టు సైజు ఫోటో పంపడం తప్పనిసరి. అందమైన ముగ్గులను 'నవ్య'లో ప్రచురిస్తాం.

మా చిరునామా...
నవ్య, ముత్యాలముగ్గు, ఆంధ్రజ్యోతి కార్యాలయం,
రోడ్ నం. 70, హుడా హైట్స్, జూబ్లీహిల్స్, హైదరాబాద్-33
ఈ-మెయిల్ : features@andhrajyothy.com

ఒకరోజు ముందుగానే పెన్షన్లు

» నేడు సచివాలయ సిబ్బంది ద్వారా ఇంటింటికి పంపిణీ

అమరావతి, డిసెంబరు 30(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ప్రతి నెలా ఒకటో తేదీన ఇచ్చే సామాజిక పింఛను ఈ నెలలో ఒక రోజు ముందుగానే అందించనుంది. జనవరి 1 కాకుండా డిసెంబరు 31 (బుధవారం)న పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంది. కొత్త సంవత్సరం ప్రారంభం నేపథ్యంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌ల పంపిణీ కోసం ముందుగానే రూ.2743 కోట్లు విడుదల చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 63.12 లక్షల పెన్షన్లను సచివాలయ సిబ్బంది ద్వారా ఇంటివద్దనే లబ్ధిదారులకు అందజేయనున్నారు. బుధవారం పింఛను అందనివారికి జనవరి 2న వారివారి ఇళ్ల వద్దనే సచివాలయ సిబ్బంది పంపిణీ చేస్తారని అధికారులు తెలిపారు.

నేడు, రేపు 'ప్రజల సేవలో ప్రభుత్వం'

» పండుగలా నిర్వహిద్దాం: టీడీపీ నేతలకు పల్లా పిలుపు



అమరావతి, డిసెంబరు 30(ఆంధ్రజ్యోతి): టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు టీడీపీ శ్రేణులన్నీ 'ప్రజల సేవలో ప్రభుత్వం' కార్యక్రమాన్ని డిసెంబరు 31, జనవరి 1న పండుగలా నిర్వహించాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు కోరారు. టీడీపీ నాయకులతో మంగళవారం ఆయన టెలికాన్ఫరెన్సు నిర్వహించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తోందని, సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని.. వీటన్నింటినీ ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత టీడీపీ నాయకులు, కార్యకర్తలపై ఉందని పల్లా అన్నారు. ప్రతి నాయకుడు, కార్యకర్త రెండు రోజులపాటు ప్రజల్లోనే ఉంటూ ప్రభుత్వం సాధించిన విజయాలను, చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని, ఒక పండుగలా ప్రజల సేవలో ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. చంద్రబాబు చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక జగన్ రెడ్డి ముఠా సోషల్ మీడియాలో విష ప్రచారం చేస్తోందని, దీన్ని సమర్థవంతంగా తిప్పికొట్టాలని పల్లా పిలుపునిచ్చారు.

ప్రతిదాన్నీ రాద్ధాంతం చేయడం వైసీపీకి అలవాటే

» విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి



అమరావతి, డిసెంబరు 30(ఆంధ్రజ్యోతి): ప్రతి చిన్న విషయాన్నీ రాజకీయం చేసి లబ్ధి పొందాలనుకోవడం వైసీపీ నాయకులకు అలవాటుగా మారిందని విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ విమర్శించారు. దుర్గగుడిలో 15 నిమిషాల పాటు విద్యుత్తు అంతరాయం కలిగితే దాన్నీ రాజకీయం చేయడం సిగ్గుచేటని పేర్కొన్నారు. విద్యుత్తు అంతరాయం విషయం తన దృష్టికి రాగానే యుద్ధప్రాతిపదికన విద్యుత్తు సరఫరా పునరుద్ధరించామని, అధికారుల నడుమ సమన్వయలోపం వల్లే విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడిందని తెలిపారు.

సముద్రపు నీటి ముంపునకు శాశ్వత పరిష్కారం!

» గోదారి జిల్లాల్లో పంటలు కాపాడేందుకు చర్యలు: నిమ్మల



గోదావరి జిల్లాల్లో సముద్రపు నీటి ముంపు సమస్యను శాశ్వతంగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. సముద్రపు నీటి ముంపు వల్ల పంటలు తీవ్రంగా నష్టపోతున్నాయని, వాటిని అంచనా వేసేందుకు రూ.13.4 కోట్లతో లైడార్ సర్వే చేపడుతున్నామని మంగళవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. శంకరగుప్తం డ్రైన్ సమస్యను రైతులు, రైతు నాయకులు తన దృష్టికి తెచ్చారని, ఇరిగేషన్ నిపుణులతో ప్రత్యక్షంగా సమస్యను పరిశీలించానని, సముద్రపు నీటి సమస్యను పరిష్కరించేందుకు రూ.20.72 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. ఈ సమస్యను ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకువెళ్లిన వెంటనే ఆయన స్పందించారని తెలిపారు.

ఆర్యవైశ్యులకు అండగా ప్రభుత్వం: దూండీ రాకేశ్

అమరావతి, డిసెంబరు 30(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ఏ చిన్న సంఘటన జరిగినా రాజకీయ కుట్రలు చేయడమే వైసీపీ పనిగా పెట్టుకుందని ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్మన్ దూండీ రాకేశ్ అన్నారు. పొదిలిలో ఆర్యవైశ్య యువకుడిపై దాడి విషయాన్ని వైసీపీ రాజకీయం చేయడం దారుణమన్నారు. ఘటన జరిగిన వెంటనే కూటమి ప్రభుత్వం అత్యంత బాధ్యతాయుతంగా స్పందించిందన్నారు.

ప్రజా ఉద్యమాల అణచివేత కుట్రలను తిప్పికొట్టాలి: సీపీఐ

అమరావతి, డిసెంబరు 30(ఆంధ్రజ్యోతి): ప్రజా ఉద్యమాలను అణచివేసేందుకు పాలకులు చేస్తున్న కుట్రలను ప్రజాస్వామికవాదులంతా ఐక్యంగా తిప్పికొట్టాలని సీపీఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ పిలుపునిచ్చారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాలనే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని విమర్శించారు. ఈ అంశాలపై జనవరి 19, 20, 21 తేదీల్లో తెలంగాణలోని ఖమ్మంలో నిర్వహించనున్న సీపీఐ జాతీయ సమితి సమావేశాల్లో చర్చిస్తామని ఆయన తెలిపారు.

మే 4 నుంచి తెలంగాణ ఎప్‌సెట్

» 13, 14 తేదీల్లో ఐసెట్, 18న లాసెట్

» 8 ప్రవేశ పరీక్షల తేదీలను ప్రకటించిన ఉన్నత విద్యామండలి

హైదరాబాద్, డిసెంబరు 30(ఆంధ్రజ్యోతి): వచ్చే విద్యా సంవత్సరంలో యూజీ, పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు ఉద్దేశించిన ఎనిమిది ప్రవేశ పరీక్షల షెడ్యూల్‌ను తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య బాలకిష్టారెడ్డి.. కార్యదర్శి శ్రీరాం వెంకటేష్‌తో కలిసి విడుదల చేశారు. ఎప్‌సెట్ (అగ్రి)వచ్చే ఏడాది మే 4, 5 తేదీల్లో, ఎప్‌సెట్ (ఇంజనీరింగ్) పరీక్ష మే 9, 10, 11 తేదీల్లో ఉంటాయి. ఎడ్‌సెట్ మే12న.. ఐసెట్‌ను మే 13, 14 తేదీల్లో నిర్వహిస్తారు. బీఈ, బీటెక్, బీఫార్మసీ యూజీ కోర్సుల్లో నేరుగా ద్వితీయ సంవత్సరంలో ప్రవేశాలకు సంబంధించిన ఈసెట్ మే15న.. లాసెట్ మే 18న, పీజీఈసెట్ మే 28 నుంచి 31 వరకు జరగనుంది.. పీఈసెట్ మే 31 నుంచి జూన్ 3 వరకు నిర్వహిస్తామని చైర్మన్ బాలకిష్టారెడ్డి తెలిపారు.






మంచు దుప్పటిలో కొండలు... వాటి చుట్టూ పరుచుకున్న మేఘమాలికలు... రెండు కొండల నడుమ పాలసముద్రం మీదుగా ఉదయిస్తున్న సూర్యుడు... ఈ ప్రకృతి సోయగాలను ఆస్వాదిస్తూ ఆనందడోలికల్లో తేలియాడుతున్న సందర్శకులు... ఇదీ ప్రస్తుత సీజన్‌లో వంజంగి ప్రాంతంలో నెలకొన్న వాతావరణం. పాడేరు సమీపంలోనే ఈ ప్రాంతం ఉంది.

మేఘాల... కొండలు

కొత్త కొత్తగా..



(మొదటి పేజీ తరువాయి)

పోలవరం, మార్కాపురం జిల్లాలను ఏర్పాటు చేశారు. వీటితో రాష్ట్రంలో మొత్తం జిల్లాల సంఖ్య 28 కానుంది. కొత్త జిల్లాల పరిధిలో నేటి నుంచి పాలనా వ్యవహారాలు ప్రారంభించాలని ప్రభుత్వం ఆదేశించింది. కొత్త కలెక్టర్లను, జేసీలను నియమించే వరకు ఉమ్మడి జిల్లాల అధికారులే ఇన్‌చార్జులుగా కొనసాగుతారని తెలిసింది. జనవరి 1 నుంచి ఓటర్ల సర్వే జరుగనుంది. కాబట్టి జిల్లాల సరిహద్దుల్లో ఎలాంటి మార్పులూ చేయడానికి వీల్లేదు. దీంతో బుధవారం నుంచే కొత్త జిల్లాలు, డివిజన్లలో పాలన మొదలుపెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది.

28 జిల్లాలు, 81 డివిజన్లు..

జిల్లాలు, డివిజన్ల భౌగోళిక పునర్వ్యవస్థీకరణతో రాష్ట్రంలో అనేక మార్పులు చోటుచేసుకున్నాయి. మొత్తం జిల్లాలు 28కి, రెవెన్యూ డివిజన్లు 81కి చేరాయి. కొత్తగా ఆదోని-2 మండలం ఏర్పాటుతో మొత్తం మండలాల సంఖ్య 680కి చేరింది. నిన్నటి వరకు రాయచోటి కేంద్రంగా ఉన్న అన్నమయ్య జిల్లాను పూర్తిస్థాయిలో ప్రభుత్వం పునర్వ్యవస్థీకరించింది. రాయచోటి స్థానంలో మదనపల్లెను జిల్లా ప్రధాన కేంద్రంగా ఏర్పాటు చేస్తూ గెజిట్ జారీ చేసింది. అలాగే రాజంపేట నియోజకవర్గాన్ని కడప జిల్లాలో, రైల్వేకోడూరును తిరుపతి జిల్లాకు మార్చారు.

తిరుపతి, నెల్లూరు, బాపట్ల, ప్రకాశం, కడప, కోనసీమ, తూర్పుగోదావరి, అల్లూరి జిల్లా, శ్రీసత్యసాయి జిల్లాల్లోనూ ప్రభుత్వం మార్పులు చేసింది. గతంలో అన్నమయ్య జిల్లాలో ఉన్న రాజంపేట అసెంబ్లీ స్థానాన్ని కడపలో చేర్చారు. రైల్వేకోడూరును తిరుపతి జిల్లాకు మార్చారు.

ఐదు రెవెన్యూ డివిజన్లు..

కొత్తగా అద్దంకి (ప్రకాశం జిల్లా), మడకశిర (శ్రీసత్యసాయి జిల్లా), బనగానపల్లె (నంద్యాల జిల్లా), పీలేరు (అన్నమయ్య), అడ్డరోడ్ జంక్షన్ (అనకాపల్లి జిల్లా) రెవెన్యూ డివిజన్లను ఏర్పాటు చేశారు. దీంతో మొత్తం డివిజన్ల సంఖ్య 81కి చేరింది.

రెండుగా ఆదోని మండలం..

కర్నూలుజిల్లాలో 46 గ్రామాలతో అతిపెద్ద మండలంగాఉన్న ఆదోనిని రెండుగా విభజించారు. ఆదోని-1మండలంలో 24 పంచాయతీలు ఉంటాయి. మండల కేంద్రంగా ఆదోనే ఉంటుంది. ఆదోని-2 మండలంలో 22పంచాయతీలున్నాయి. దీనికీ ఆదోనే మండలకేంద్రం. గతంలో ఈ మండలాన్ని పెద్దహరివాణంగా ఏర్పాటుచేయాలనుకున్నారు. ప్రజాస్పందన వ్యతిరేకంగా ఉండడంతో ఆదోని మండల కేంద్రంగా రెండో మండలం ఏర్పాటుచేశారు.

జిల్లాల్లో మార్పుచేర్పులు ఇవీ..

- అన్నమయ్య జిల్లా పునర్వ్యవస్థీకరణతో రాజంపేట డివిజన్ కడప జిల్లాలోకి వచ్చింది. కడప జిల్లాలో ఇప్పుడు 5 రెవెన్యూ డివిజన్లు, 40 మండలాలున్నాయి. బద్వేలు డివిజన్‌లో 9, కడప డివిజన్ 9, జమ్మలమడుగు డివిజన్ 10, పులివెందుల 8, రాజంపేటలో 4 మండలాలున్నాయి.
- చిత్తూరు జిల్లా పలమనేరు డివిజన్‌లో ఉన్న బంగారుపాళ్యం మండలాన్ని చిత్తూరు డివిజన్‌లోకి మార్చారు.
- నంద్యాల జిల్లాలో కొత్తగా బనగానపల్లె డివిజన్ ఏర్పాటు చేశారు. ఇందులో సంజమల, కొలిమిగుండ్ల, బనగానపల్లె, అవుకు, కోయిలకుంట్ల మండలాలున్నాయి. ఇవి ఇంతకుముందు డోన్ డివిజన్‌లో ఉండేవి. ఇప్పుడు డోన్ డివిజన్‌లో డోన్, బేతంచెర్ల, ప్యాపిలి మండలాలే మిగిలాయి. కేవలం మూడు మండలాలతో ఉన్న ఏకైక రెవెన్యూ డివిజన్ కూడా ఇదే.
- శ్రీసత్యసాయి జిల్లాలో ఇంతకు ముందు పెనుకొండలో ఉన్న మండలాలను విభజించి కొత్తగా మడకశిర డివిజన్‌ను ఏర్పాటు చేశారు. ఇందులో ఐదు మండలాలు.. మడకశిర, గుడిబండ, రొళ్ల, అమరాపురం, అగలి ఉన్నాయి.
- పునర్వ్యవస్థీకరణ తర్వాత తిరుపతి జిల్లాలో 3 డివిజన్లు, 36 మండలాలున్నాయి. ఇంతకు ముందు అన్నమయ్య జిల్లా రాజంపేట డివిజన్‌లో ఉన్న రైల్వేకోడూరు, పెంగలూరు, చిట్వేలు, పుల్లంపేట, ఓబుళవారిపల్లె మండలాలను తిరుపతి జిల్లాలోకి తీసుకొచ్చారు. ఈ మండలాలు తిరుపతి రెవెన్యూ డివిజన్‌లో ఉన్నాయి. వీటి విలీనంతో తిరుపతి డివిజన్ 14 మండలాలకు చేరింది. గూడూరు డివిజన్‌లో ఉన్న వాకాడు, చిట్టమూరు మండలాలను సూళ్లూరుపేట డివిజన్‌లో కలిపారు.
- నెల్లూరు జిల్లాలో పునర్విభజన తర్వాత 4 రెవెన్యూ డివిజన్లు (కావలి, ఆత్మకూరు, నెల్లూరు, గూడూరు), 36 మండలాలున్నాయి. ఇంతకు ముందు తిరుపతి జిల్లాలో ఉన్న గూడూరు, చిల్లకూరు, కోట మండలాలను తిరిగి నెల్లూరులోకి తెచ్చారు. కందుకూరు డివిజన్‌లో ఉన్న కొండాపురం, వరికుంటపాడు మండలాలను కావలి డివిజన్‌లోకి మార్చారు.
- ప్రకాశం జిల్లాలో పునర్విభజన తర్వాత కందుకూరు, ఒంగోలు, అద్దంకి డివిజన్లు 28 మండలాలున్నాయి. ఇందులో అద్దంకి డివిజన్‌ను బాపట్ల జిల్లా నుంచి తీసుకొచ్చారు.
- బాపట్ల జిల్లాలో ఇప్పుడు బాపట్ల, చీరాల, రేపల్లె డివిజన్లు, 20 మండలాలున్నాయి.
- పశ్చిమగోదావరి జిల్లాలో పెనుగొండ మండలానికి వాసవీ పెనుగొండగా పేరు మార్చారు.
- మండపేట, రాయవరం, కపిలేశ్వరపురం మండలాలను కోనసీమజిల్లా నుంచి తీసుకొచ్చి తూర్పుగోదావరి జిల్లాలో, రాజమహేంద్రి డివిజన్‌లో కలిపారు. దీంతో తూర్పుగోదావరి జిల్లాలో ఇప్పుడు రెండు డివిజన్లు, 22 మండలాలు ఉన్నాయి.
- కాకినాడ డివిజన్‌లో ఉన్న సామర్లకోట మండలాన్ని పెద్దాపురం డివిజన్‌లో కలిపారు.
- అనకాపల్లి జిల్లాలో కొత్తగా అడ్డరోడ్డు జంక్షన్‌ను రెవెన్యూ డివిజన్‌గా ఖరారు చేశారు. ఇందులో ఎలమంచిలి, రాంబిల్లి, అచ్యుతాపురం, నక్కపల్లి, పాయకరావుపేట, కోటవురట్ల, ఎస్.రాయవరం మండలాలున్నాయి. డివిజన్ కేంద్రంగా అడ్డరోడ్డు జంక్షన్ ఉంటుంది. దీంతో ఈ జిల్లాలో ఇప్పుడు 3 డివిజన్లు, 24 మండలాలున్నాయి.

గ్రూప్-2 నోటిఫికేషన్‌పై

పిటిషన్ల కొట్టివేత

» ఎంపిక ప్రక్రియ కొనసాగింపునకు వెసులుబాటు

అమరావతి, డిసెంబరు 30(ఆంధ్రజ్యోతి): గ్రూప్-2 నోటిఫికేషన్‌లో మహిళలు, దివ్యాంగులు, ఎక్స్ సర్వీస్‌మెన్, క్రీడాకారులకు ప్రత్యేక రిజర్వేషన్ పాయింట్లు కేటాయించడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన వ్యాజ్యాలను హైకోర్టు కొట్టివేసింది. ఈ మేరకు మంగళవారం హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్. విజయ్ తీర్పు ఇచ్చారు. ఈ ఉత్తర్వులతో ఎంపిక ప్రక్రియ కొనసాగింపునకు వెసులుబాటు లభించింది. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా రోస్టర్ ఆఫ్ రిజర్వేషన్‌ను ఫిక్స్ చేసి గ్రూప్-2 పోస్టుల(897)కు తాజాగా నోటిఫికేషన్ ఇచ్చేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ విశాఖకు చెందిన ఎం. పార్థసారథి, కడపకు చెందిన కనుపర్తి పెంచెలయ్యలు హైకోర్టులో వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. గ్రూప్-2 ఎగ్జిక్యూటివ్, నాన్ ఎగ్జిక్యూటివ్ పోస్టుల భర్తీలో మహిళలు, దివ్యాంగులు, ఎక్స్ సర్వీస్‌మెన్, క్రీడాకారులకు ప్రత్యేకంగా రోస్టర్ స్లాట్స్(రిజర్వేషన్ పాయింట్లు) కేటాయిస్తూ 2023, డిసెంబరు 7న ఏపీపీఎస్సీ ఇచ్చిన నోటిఫికేషన్‌ను చట్టవిరుద్ధమైనదిగా ప్రకటించాలని కోరారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్ కోసం ఎంపికైన అభ్యర్థుల తరపు న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ.. "కోర్టును ఆశ్రయించిన పిటిషనర్లు సర్టిఫికెట్ల పరిశీలనకు ఎంపికైన అభ్యర్థులు కారు. పరీక్ష సరిగ్గా నిర్వహించలేదనేది వారు చెప్పడం లేదు. ఎంపిక ప్రక్రియలో విఫలమైన తర్వాత కోర్టును ఆశ్రయించారు. ఇలా చేయడానికి వీల్లేదు. రోస్టర్ పాయింట్ల విషయంలో ఏదైనా అభ్యంతరం ఉంటే సర్టిఫికెట్ల పరిశీలనకు ఎంపికైన 2,538 మంది తేల్చుకోవాలి తప్ప ఎంపిక కాని అభ్యర్థులు సవాల్ చేయాడానికి వీల్లేదు" అని వాదించారు.

2వ తేదీన సిట్ ఆఫీస్‌కు వెళ్లలేను

» ఏసీబీ కోర్టులో మిథున్‌రెడ్డి పిటిషన్

విజయవాడ, డిసెంబరు 30(ఆంధ్రజ్యోతి): ప్రతి శుక్రవారం సిట్ కార్యాలయంలో సంతకం చేయాల్సి ఉన్న నేపథ్యంలో రెండో తేదీన సంతకానికి వెళ్లలేనని, దానికి అనుమతించాలని విజయవాడ ఏసీబీ కోర్టులో ఎంపీ పీవీ మిథున్‌రెడ్డి మంగళవారం పిటిషన్ వేశారు. మద్యం కుంభకోణంలో మిథున్‌రెడ్డికి బెయిల్‌ను మంజూరు చేసే సమయంలో కోర్టు షరతులు విధించింది. దీని ప్రకారం ప్రతి శుక్రవారం ఆయన సిట్ కార్యాలయానికి వెళ్లి సంతకం చేయాలి. వచ్చే శుక్రవారం వెళ్లలేనని పిటిషన్‌లో మిథున్‌రెడ్డి తెలిపారు. విచారణ బుధవారానికి వాయిదా పడింది.

అయినను వారికే చెల్లింపులు!

(మొదటి పేజీ తరువాయి)

సుమారు రూ.50 కోట్ల వరకు బిల్లులు విడతలవారీగా చెల్లించింది. తాజాగా వారం రోజుల క్రితం రూ.3.50 కోట్ల విలువైన బిల్లులు రాజారెడ్డి సంస్థకు చెల్లించారు. రహదారుల నిర్మాణానికి సంబంధించిన ఈ పనులు సరిగా చేయలేదన్న ఆరోపణలు రావడంతో ప్రస్తుతం వాటిపై విజిలెన్స్ విచారణ జరుగుతోంది. ఈ విషయంపై టీడీపీ నాయకులు ఆర్థికశాఖ అధికారులకు ఫిర్యాదు చేసినా.. పట్టించుకోకుండా రాజారెడ్డికి బిల్లు చెల్లించేశారు. నాలుగు నెలల క్రితం కూడా ఈయనకు రూ.30 కోట్లు చెల్లించారు. అధికారులకు ఆరు శాతం వరకు కమీషన్లు ముట్టచెప్పి, దర్జాగా బిల్లులు మంజూరు చేయించుకుంటున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.

జగన్ సన్నిహితుడికి 686 కోట్ల పనులు

పులివెందుల నియోజకవర్గానికి చెందిన కసనూరు గ్రామానికి చెందిన కాంట్రాక్టరు జి.శివారెడ్డికి మూడు నెలల వ్యవధిలో రూ.686 కోట్ల విలువైన పనులు కేటాయించారు. శివారెడ్డికి కూడా జగన్‌కు అత్యంత సన్నిహితుడిగా పేరుంది. కాకినాడ, అంబేడ్కర్ కోనసీమ, తూర్పు గోదావరి, ఏలూరు జిల్లాల్లో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ విభాగం వారు ఏపీ అర్బన్ వాటర్ సప్లయ్ అండ్ సెప్టేజ్ మేనేజ్‌మెంట్ ఇంప్రూవ్‌మెంట్ ప్రాజెక్టు (ఏపీయూడబ్ల్యూఎస్ఎస్ఎంఐపీ) కింద సుమారు రూ.386 కోట్ల విలువైన పనులకు టెండరు పిలిచారు. ఈ పనులను శివారెడ్డికి కేటాయించారు. ఈ పనులతోపాటు కాకినాడలో అమృత్ నిధులతో చేపట్టిన మరో రూ.300 కోట్ల విలువైన పనులు కూడా శివారెడ్డి దక్కించుకున్నారు. ఈ పనులు శివారెడ్డికి దక్కేలా చేయడంలో మున్సిపల్ శాఖలో కీలక వ్యక్తులు సహకరించారని సమాచారం. శివారెడ్డి స్వగ్రామమైన కసనూరు టీడీపీ నేత బీటెక్ రవి స్వగ్రామం కూడా కావడం గమనార్హం. తమ ప్రత్యర్థులు రూ. వందల కోట్ల విలువైన పనులు దక్కించుకుంటూ, పెండింగ్ బిల్లులను కూడా సునాయాసంగా తెచ్చుకుంటుండటంపై పులివెందుల టీడీపీ నాయకులు భగ్గుమంటున్నారు.

2014-19 బిల్లులకే దిక్కులేదు..

వైసీపీ అధికారంలో ఉన్న ఐదేళ్లూ టీడీపీ వారికి సంబంధించిన బిల్లుల చెల్లింపులు.. కాంట్రాక్టుల మంజూరుపై పూర్తి నిషేధం విధించారు. 2014-19 మధ్య టీడీపీ కార్యకర్తలు, మద్దతుదారులు చేసిన ఉపాధి హామీ పనులు, చెట్టు -నీరు పనులకు సంబంధించిన బిల్లులు భారీగా బకాయిలు ఉండిపోగా, 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ వాటిని చెల్లించకుండా ముప్పుతిప్పలు పెట్టింది. కోర్టులకు వెళ్లిన వారికి సైతం డబ్బులు చెల్లించేందుకు రెండేళ్లు నాన్చింది. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 2019-24లో వైసీపీ కార్యకర్తలు, మద్దతుదారులు చేసిన ఉపాధి పనుల బిల్లుల చెల్లింపులో ఉదారత చాటుకుంది. మరోవైపు, 2014-19లో టీడీపీ వారికి సంబంధించిన బకాయిలు ఇప్పటికీ సుమారు రూ.500 కోట్లు వరకు ఉన్నాయి. అందులో ఆర్థికశాఖ వద్ద టోకెన్ నంబరుతో విడుదలకు సిద్ధంగా ఉన్న మొత్తం రూ.211 కోట్లు.

రూ.7 కోట్లు చెల్లించేందుకు 6 నెలలుగా తిప్పుతున్నారు..

కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత పులివెందుల నియోజకవర్గంలో టీడీపీకి చెందినవారు సుమారు రూ.ఏడు కోట్ల పనులు పూర్తి చేశారు. ఈ బిల్లుల కోసం ఆరు నెలలుగా తిరుగుతున్నా, వారిని పట్టించుకునే వారే కరువయ్యారు. బీటెక్ రవి స్వయంగా అధికారుల వెంటపడుతున్నా ఏవో సాకులతో పెండింగ్ పెడుతున్నారు. మరోవైపు వైసీపీ వారికి మాత్రం ఆగమేఘాలపై బిల్లులు చెల్లించేస్తుండటం గమనార్హం.



సంగారెడ్డి జిల్లా ముచ్చింతల్‌లోని సమతామూర్తి స్ఫూర్తి కేంద్రంలో రాగస్వర సుప్రభాతం అగర్‌బత్తిని ఆవిష్కరిస్తున్న చినజీయర్‌స్వామి, అంబికా సంస్థ చైర్మన్ అంబికా కృష్ణ, సంస్థ ప్రతినిధులు

అంబికా నుంచి 'రాగస్వర సుప్రభాతం'

» బాక్స్ తెరవగానే 'సుప్రభాతం'

» సమతామూర్తి స్ఫూర్తి కేంద్రంలో ఆవిష్కరణ

» అంబికా సంస్థ మరింతగా ప్రజాదరణ పొందాలి: చినజీయర్‌స్వామి

» నా జన్మ ధన్యమైంది: సంస్థ చైర్మన్ అంబికా కృష్ణ

శంషాబాద్ రూరల్, డిసెంబరు 30(ఆంధ్రజ్యోతి): అంబికా అగర్‌బత్తి సంస్థ.. రాగస్వర సుప్రభాతం పేరిట మరో వినూత్న ఉత్పత్తిని ఆవిష్కరించింది. ఈ అగర్‌బత్తి బాక్స్ తెరిచినప్పుడు సువాసనలు వెదజల్లడమే కాదు.. శ్రీ వేంకటేశ్వర సుప్రభాతంతో కూడిన సంగీతం వినిపించనుంది. వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా రాగస్వర సుప్రభాతం అగర్‌బత్తీలను త్రిదండి చినజీయర్‌స్వామి ఆవిష్కరించారు. రంగారెడ్డి జిల్లా ముచ్చింతల్‌లోని సమతామూర్తి స్ఫూర్తి కేంద్రంలో మంగళవారం జరిగిన కార్యక్రమానికి అంబికా సంస్థ చైర్మన్ అంబికా కృష్ణ, సంస్థ ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా చినజీయర్ స్వామి మాట్లాడుతూ అంబికా అగర్‌బత్తి సంస్థ తీసుకొచ్చిన రాగస్వర సుప్రభాతం అగర్‌బత్తీలు మంచి ఆదరణ పొందాలని ఆకాంక్షించారు. ఏకాదశి రోజున శ్రీ రామచంద్రప్రభు స్వామి సన్నిధిలో ఈ ఉత్పత్తిని ఆవిష్కరించడం సంతోషంగా ఉందన్నారు. అగర్‌బత్తి ప్యాకెట్ తెరవగానే సుప్రభాతం వినిపించడం.. ఎంతగానో ఆకట్టుకుంటోందన్నారు. అంబికా సంస్థ, వారి ఉత్పత్తులకు 108 దివ్య దేశాల ఆశీస్సులు ఉంటాయని పేర్కొన్నారు. దేవుడి సన్నిధిలో అంబికా సేవలు మరింతగా పెరగాలని కోరుకుంటున్నామన్నారు. సంస్థ యాజమాని కృష్ణ ఆరోగ్యం బాగుండాలని దీవించారు. అంబికా అగర్‌బత్తి సంస్థ చైర్మన్ అంబికా కృష్ణ మాట్లాడుతూ ఏకాదశి రోజున చిన జీయర్‌స్వామి చేతుల మీదుగా రాగస్వర సుప్రభాతం అగర్‌బత్తిని ఆవిష్కరింపజేయడంతో తన జన్మ ధన్యమైందన్నారు. సమాజ సేవలో చినజీయర్‌స్వామికి ఎవరూ సాటిలేరని చెప్పారు. స్వామిజీ లేకుంటే 108 దివ్యదేశాలు ఇక్కడ ఉండేవి కావన్నారు. రాగస్వర సుప్రభాతం అగర్‌బత్తీ దేశవ్యాప్తంగా పేరు, ప్రఖ్యాతులు సాధిస్తుందని ఆశిస్తున్నామన్నారు.

4న భోగాపురంలో తొలి విమానం!

» ఫ్లైట్‌కు ముహూర్తం ఖరారు

విజయనగరం, డిసెంబరు 30(ఆంధ్రజ్యోతి): భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి తొలి విమానం ఎగరడానికి ముహూర్తం ఖరారైంది. మరికొద్ది నెలల్లో విమానాశ్రయం పనులు పూర్తికానున్నాయి. 2026 మే నెల నుంచే విమాన రాకపోకలు సాగించేలా ఇక్కడ పనులు జరుగుతున్నాయి. అందులో భాగంగా జనవరిలో టెస్టింగ్ ఫ్లైట్ ఎగరనున్నట్టు నిర్మాణ సంస్థ జీఎంఆర్ తాజాగా ప్రకటించింది. ముహూర్తం కూడా ఫిక్స్ చేసింది. జనవరి 4న తొలి టెస్టింగ్ విమానం ఎయిర్‌పోర్టులో దిగనుంది. ఆ రోజు ఉదయం 11 గంటల తర్వాత విమానం ఎగరనున్నట్టు తెలుస్తోంది. టెస్టింగ్ రైడ్‌లో ఇప్పటికే చిన్న చిన్న విమానాలు ప్రయోగించినట్టు వార్తలు వచ్చాయి. అయితే, వాటిని ఎయిర్‌పోర్టు నిర్మాణ సంస్థ జీఎంఆర్ ధ్రువీకరించలేదు. కానీ, ఈసారి టెస్టింగ్ ఫ్లైట్ జనవరి 4న ఉంటుందని ప్రకటించడం విశేషం. విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు టెస్ట్ రైడింగ్‌ను ప్రారంభించనున్నారు.

బాదుడు కాదు... బాగుకే!

'రోడ్డు భద్రత సెస్'పై జగన్ పత్రిక వక్రీకరణలు.. ప్రజలపై పన్నుల మోత అంటూ గగ్గోలు

» లైఫ్‌ట్యాక్స్‌పై ఒక్కసారి మాత్రమే 10% సెస్

» జీఎస్టీ సంస్కరణలతో భారీగా తగ్గిన భారం

» ప్రమాదాల నివారణ చర్యలకు పదిశాతం సెస్

» ఆదా పదివేలు అయితే.. సెస్సు రూ.1200

» సెస్సు ద్వారా వచ్చే నిధులు ప్రత్యేక ఖాతాలో

» బ్లాక్ స్పాట్స్ బాగు, స్పీడ్ గన్స్, బ్రీత్ అనలైజర్ల కొనుగోలుకు వినియోగం

» రవాణా శాఖ ప్రతిపాదనకు క్యాబినెట్ ఆమోదం

(అమరావతి-ఆంధ్రజ్యోతి)

రాష్ట్రంలో ఏటా జరిగే రోడ్డు ప్రమాదాల్లో వేలాది మంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఇందుకు కారణాలు అనేకం! రోడ్లు బాగాలేకపోవడం, అతివేగం, మద్యం సేవించి వాహనాలను నడపడం!! బ్లాక్ స్పాట్లను మరమ్మత్తు చేయడం, అతివేగం నియంత్రణకు స్పీడ్ గన్స్ ఏర్పాటు ద్వారా నిఘా పెట్టడం, తాగి నడిపేవారిని గుర్తించేందుకు బ్రీత్ ఎనలైజర్ల కొనుగోలు వంటి చర్యల ద్వారా రహదారులపై రక్తపాతాన్ని తగ్గించాలని ప్రభుత్వం నిర్ణయించుకుంది. దీనికి అవసరమైన నిధుల కోసం రవాణేతర (వైట్ నంబర్ ప్లేట్) వాహనాల లైఫ్ ట్యాక్స్‌పై 10 శాతం 'రోడ్డు భద్రత సెస్' సేకరణకు తాజాగా నిర్ణయించింది. అయితే దీనిపై జగన్ మీడియా ప్రజలను గందరగోళం చేసేందుకు ఒక 'రోత' కథనాన్ని వండింది. వాహనాలపై 'భారీగా 10 శాతం' సెస్ విధించబోతున్నారంటూ గగ్గోలు పెట్టింది. వాస్తవానికి రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాల తగ్గింపే లక్ష్యంగా బ్లాక్ స్పాట్స్ మరమ్మతు, స్పీడ్ గన్స్, బ్రీత్ ఎనలైజర్స్ కొనుగోలు, సీసీ కెమెరాల ఏర్పాటు, ఇతరత్రా అవగాహన కార్యక్రమాల కోసం నిధుల సమీకరణకు రవాణా శాఖ ప్రభుత్వానికి ఓ ప్రతిపాదన చేసింది. రవాణేతర వాహనాల లైఫ్ ట్యాక్స్‌పై 10 శాతం సెస్ సేకరించి.. ఆ సొమ్మును రోడ్డు ప్రమాదాల కట్టడికి కేటాయిస్తే ప్రజల ప్రాణాలు కాపాడేందుకు దోహదపడుతుందని వివరించింది. దీనిపై సోమవారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో చర్చించిన కూటమి ప్రభుత్వం ఆమోదం తెలిపింది.

సంస్కరణలతో భారీగా తగ్గిన జీఎస్టీ

కేంద్ర ప్రభుత్వం ఇటీవలే వాహనాలపై జీఎస్టీని 28 నుంచి 18 శాతానికి తగ్గించినందున వాహనాల ధరలు భారీగా తగ్గాయి. ఉదాహరణకు ఒక ద్విచక్ర వాహనం రూ.లక్ష చెల్లించి కొనుగోలు చేస్తే.. గతంలో జీఎస్టీ రూపంలో రూ.28 వేలు చెల్లించాల్సి వచ్చేది. ఇప్పుడు జీఎస్టీ సంస్కరణల ఫలితంగా రూ.18 వేలు మాత్రమే చెల్లించాల్సి ఉంది. దీంతో కొనుగోలుదారుకు రూ.10 వేలు ఆదా అవుతుంది. రూ.10 లక్షల కారు కొనుగోలు చేస్తే చెల్లించాల్సిన రూ.2.80 లక్షల నుంచి రూ.1.80 లక్షలకు తగ్గింది. వెరసి... అన్ని రకాల వాహనాల ధరలు భారీగా తగ్గడం నిజం. జీఎస్టీ సంస్కరణల్లో భాగంగా వాహన కొనుగోలుపై తగ్గిన పన్ను ద్వారా లభించిన ఊరటకు, ఇప్పుడు ప్రభుత్వం విధించాలనుకుంటున్న సెస్ సొమ్ముకు ఏ మాత్రం సంబంధం కూడా లేదు. జీఎస్టీ తగ్గడం వల్ల లక్ష రూపాయల బైకు కొనే వారికి రూ.10 వేలు తగ్గితే.. తాజా సెస్ ద్వారా పడే భారం కేవలం రూ.1,200.. అదే విధంగా రూ.10 లక్షల కారు కొనుగోలు చేసే వారికి జీఎస్టీ సంస్కరణల ద్వారా రూ.లక్ష ఆదా అవుతోంది. ఇప్పుడు ప్రభుత్వం వేయాలనుకుంటున్న సెస్ ద్వారా సదరు వాహనదారుడిపై పడే భారం రూ.14 వేలు మాత్రమే. అది కూడా ఒక్కసారి మాత్రమే ఈ సెస్ వసూలు చేస్తారు. అయితే వాస్తవానికి పూర్తిగా విరుద్ధంగా జీఎస్టీ ద్వారా లభించిన ప్రతిఫలం మొత్తం చంద్రబాబు ప్రభుత్వం లాక్కొంటోంది అంటూ రోత పత్రిక వక్రీకరణలు చేసింది.

ప్రభుత్వ ఉద్దేశం ఇదీ..

ఇలా సెస్ రూపంలో రాష్ట్రంలో రవాణేతర వాహనాల నుంచి వచ్చే రూ.270 కోట్లను ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న 'ఆంధ్రప్రదేశ్ లాజిస్టిక్ ఇన్‌ఫ్రా కార్పొరేషన్ (ఏపీ లింక్)' లోకి జమ చేస్తారు. జగన్ హయాంలోలాగా... 'సెస్సు' సొమ్ములు పక్కదారిపట్టే అవకాశమే లేదు. ఈ నిధులతో రోడ్లు భవనాల శాఖ ద్వారా బ్లాక్ స్పాట్లను మరమ్మత్తు చేస్తారు. అతివేగం వల్ల ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో స్పీడ్ గన్‌లు ఏర్పాటు చేసి వాహనాలపై నిఘా పెడతారు. మద్యం సేవించి వాహనం నడిపి ప్రమాదాలకు కారణమయ్యే డ్రైవర్లను చెక్ చేయడానికి బ్రీత్ ఎనలైజర్లు కొనుగోలు చేస్తారు.






చెంచులతో కలిసి భోజనం చేస్తున్న శ్రీశైలం ఆలయ ఈవో, చైర్మన్, తదితరులు

పులకించిన చెంచులు..!

- శ్రీశైలంలో గిరిజనులకు మల్లన్న స్పర్శదర్శన భాగ్యం
- ఇకపై ప్రతినెలా ఒకరోజు ఉచిత స్పర్శదర్శనం

శ్రీశైలం, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): శ్రీశైల క్షేత్ర పరిరక్షణలో ప్రాణాలను సైతం లెక్కచేయని చరిత్ర కలిగిన చెంచులకు మల్లన్న ఆలయంలో ప్రాధాన్యత లభించింది. విప్లవాత్మక మార్పునకు నాంది పలుకుతూ.. వారికి మల్లన్నను తృప్తిగా స్పర్శించి దర్శనం చేసుకునే అవకాశాన్ని శ్రీశైలం ఆలయం కల్పించింది. కూటమి ప్రభుత్వ హయాంలో ఏర్పడిన ట్రస్ట్‌బోర్డు చెంచులకు దర్శనాల్లో ప్రాధాన్యమివ్వాలని ఇటీవల పాలకమండలి సమావేశంలో నిర్ణయం తీసుకుంది. ఆ మేరకు ముక్కోటి ఏకాదశి సందర్భంగా చెంచులకు ప్రత్యేక దర్శనాలను ప్రారంభించినట్లు ఆలయ చైర్మన్ పోతుగుంట రమేశ్ నాయుడు తెలిపారు. మంగళవారం తప్పెట, డప్పు చప్పుళ్లతో సాంప్రదాయ నృత్యం చేసుకుంటూ ఆదివాసీలు శ్రీశైలానికి తరలిరాగా.. ఆలయ పాలకమండలి చైర్మన్ పోతుగుంట రమేశ్ నాయుడు, ఈవో శ్రీనివాసరావు, ధర్మకర్తల మండలి సభ్యురాలు జి.గంగమ్మ, వేదపండితులు వారికి ఘన స్వాగతం పలికారు. అర్చకులు, అధికారులు వెంటరాగా... చెంచులు ఆలయ ప్రదక్షిణ చేశారు. స్వామివారి గర్భాలయంలోకి వెళ్లి స్పర్శ దర్శనం చేసుకున్నారు. అనంతరం చెంచులతో కలసి ఆలయ అధికారులు, పాలకమండలి సభ్యులు, అర్చకులు కలసి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఇకపై ప్రతి నెలా ఒక రోజు స్థానిక గిరిపుత్రులకు ఉచితంగా స్పర్శదర్శన అవకాశాన్ని కల్పిస్తామని ఆలయ చైర్మన్ రమేశ్ నాయుడు చెప్పారు.

విద్యార్థుల్లో నైతిక విలువలు పెంచాలి: సీఎం



అమరావతి, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. నోబుల్ టీచర్స్ అసోసియేషన్(ఎన్‌టీఏ), బహుజన టీచర్స్ అసోసియేషన్(బీటీఏ) రూపొందించిన నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్లను మంగళవారం సచివాలయంలో ఆయన ఆవిష్కరించారు. ఎన్‌టీఏ ప్రతినిధులు కోండూరు శ్రీనివాసరాజు, బొనిగల హైమారావు, బీటీఏ ప్రతినిధులు భూపతి రామారావు, చిట్టేటి రమేష్ పాల్గొన్నారు.

ధాన్యం సేకరణకు మరో 1,200 కోట్ల రుణం

అమరావతి, డిసెంబరు 30(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో 2025-26 ఖరీఫ్ వరి ధాన్య సేకరణకు జాతీయ సహకార అభివృద్ధి సంస్థ నుంచి రూ.1,200కోట్ల రుణం పొందటానికి మార్క్‌ఫెడ్‌కు ప్రభుత్వం గ్యారెంటీ ఇచ్చింది. ఇప్పటికే మంజూరు చేసిన రూ.12,477కోట్ల వర్కింగ్ క్యాపిటల్ రుణానికి ఇది అదనం. ఈ మొత్తాన్ని మార్క్‌ఫెడ్ ద్వారా పౌరసరఫరాల సంస్థకు బదిలీ చేస్తారు. ఈ మేరకు మంగళవారం ఉత్తర్వులు ఇచ్చింది.

లీజుకు మత్స్యశాఖ చెరువులు

రాష్ట్రంలోని అర్హత కలిగిన మత్స్యకార సంఘాలకు మత్స్యశాఖ చెరువులను మూడేళ్ల పాటు లీజుకు ఇవ్వడానికి ప్రభుత్వం ఆమోదం తెలిపింది. 2025 జూలై నుంచి 2028జూన్ వరకు ఇచ్చి, ఏటా 10% లీజు పెంచే పద్ధతిలో చెరువులు కేటాయించాలని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. కాగా, ఏపీ మత్స్య విశ్వవిద్యాలయంలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలు చెల్లించేందుకు ప్రభుత్వం రూ.2.11కోట్లు మంజూరు చేసింది. కాగా, రాష్ట్ర వ్యవసాయశాఖలో 62 ఏళ్ల వయసు రీత్యా 2026లో 30మంది గెజిటెడ్ అధికారులు ఉద్యోగ విరమణ చేయనున్నారు. అదనపు డైరెక్టర్ వి.శ్రీధర్‌తో పాటు 8మంది జేడీలు, ఐదుగురు డిప్యూటీ డైరెక్టర్లు, 16 మంది అసిస్టెంట్ డైరెక్టర్లు ఉద్యోగ విరమణ చేయనున్నారు.

పాఠశాలల విలీనం తగదు: ఎస్టీయూ

అమరావతి, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందనే కారణంతో పాఠశాలలను ఇతర పాఠశాలల్లో విలీనం చేయాలనే ఆలోచనను ఉపసంహరించుకోవాలని రాష్ట్రోపాధ్యాయ సంఘం(ఎస్టీయూ) ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఐదుగురు కంటే తక్కువ విద్యార్థులున్న ప్రాథమిక పాఠశాలలు, 30 కంటే తక్కువ ఉన్న ప్రాథమికోన్నత పాఠశాలలు, 50 కంటే తక్కువ మంది ఉన్న ఉన్నత పాఠశాలలను ఇతర పాఠశాలల్లో విలీనం చేయాలని ప్రతిపాదనలు కోరుతున్నారని తెలిపింది. రాష్ట్రంలో ఒక్క పాఠశాలను కూడా మూసివేయబోమని హామీ ఇచ్చి ఇప్పుడు అందుకు విరుద్ధంగా విలీనం ప్రతిపాదన చేయడం సరికాదని సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మల్లు రఘునాథరెడ్డి, ఎల్.సాయి శ్రీనివాస్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

1,000 కోట్ల జీఎస్టీ ఎగవేతపై దర్యాప్తు చేయించాలి

అమరావతి, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): విశాఖపట్నానికి చెందిన ఒక స్టీల్ వ్యాపార సంస్థ దాదాపు రూ.1000 కోట్ల మేర పన్ను (జీఎస్టీ) ఎగవేతపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక సంస్థతో దర్యాప్తు చేయించి, పన్ను ఎగవేతదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కేఆర్ సూర్యనారాయణ, జి.ఎం.రమేష్‌కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. పన్ను ఎగవేతదారులతో కుమ్మక్కైన అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని వారు మంగళవారం డిమాండ్ చేశారు.

సిగరెట్ నిప్పుతోనే బోగీల్లో మంటలు?

- ఎలమంచిలి రైలు ప్రమాదంలో అధికారుల అనుమానం

విశాఖపట్నం, డిసెంబరు 30(ఆంధ్రజ్యోతి): అనకాపల్లి జిల్లా ఎలమంచిలిలో టాటానగర్-ఎర్నాకుళం రైలు బోగీలు అగ్నికి ఆహుతి కావడానికి సిగరెట్ స్మోకర్లే కారణమని రైల్వే వర్గాలు అనుమానిస్తున్నాయి. బ్రేక్ బైండింగ్ వల్ల అంతపెద్దగా మంటలు వచ్చే అవకాశం లేదని చెబుతున్నాయి. ఆదివారం అర్ధరాత్రి ఈ రైలులో బీ-1, ఎం-1 ఏసీ కోచ్‌లలో మంటలు వ్యాపించి పూర్తిగా కాలిపోయిన సంగతి తెలిసిందే. ప్రయాణికుల్లో కొందరిని సోమవారం 'ఆంధ్రజ్యోతి' పలకరించి, ప్రమాదం గురించి ఆరా తీసినపుడు పాట్నాకు చెందిన లాల్ భయ్యా టాయిలెట్స్ సమీపానున్న బెడ్ రోల్స్ నుంచి మంటలు వచ్చినట్లు చెప్పారు. తాను టాయిలెట్ నుంచి బయటకు వస్తున్నప్పుడు మంటలు గమనించానని అనకాపల్లికి చెందిన మరో ప్రయాణికుడు నాగేంద్ర తెలిపారు. వీరి మాటల ప్రకారం బీ-1 కోచ్‌లో టాయిలెట్ దగ్గరున్న బెడ్ రోల్స్‌లో నుంచి మంటలు వచ్చాయని అర్థమవుతోంది. మరికొందరి నుంచి రైల్వే వర్గాలు కూడా సమాచారం సేకరించాయి. అన్నింటిని క్రోడీకరించాక మంటలకు సిగరెట్లు కారణం అయ్యి ఉండొచ్చని భావిస్తున్నారు. కొన్నిసార్లు డోర్ల దగ్గర సిగరెట్లు కాలుస్తున్నప్పుడు గాలికి నిప్పురవ్వలు ఎగిరి బెడ్ రోల్స్‌పై పడే అవకాశం కూడా ఉందని అంటున్నారు. ప్రయాణికులకు ఇచ్చే దిండుల్లో ఉండే ఫోమ్ నిప్పునకు వెంటనే అంటుకుంటుందని, ఆ విధంగా బీ-1 కోచ్‌లో మంటలు వ్యాపించి ఉంటాయని అనుమానిస్తున్నారు.

'జీరామ్‌జీ'తో

ఊరట కలిగేనా?!

- ఉపాధి పథకం స్థానంలో వచ్చే కొత్త పథకంపైనే సిబ్బంది ఆశలు
- నిర్వహణ వ్యయం 9 శాతానికి పెంచే యోచన
- హామీ ఇచ్చిన కేంద్రమంత్రి చౌహాన్
- ఏపీలో గ్రామీణాభివృద్ధిశాఖ సంస్కరణలకు మార్గం సుగమం
- కొత్త చట్టం విధి విధానాలు, మార్గదర్శకాల కోసం నిరీక్షణ

(అమరావతి-ఆంధ్రజ్యోతి)

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో కేంద్ర ప్రభుత్వం తెచ్చిన జీ రామ్ జీ (గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అజీవిక మిషన్ గ్రామీణ్)తో రాష్ట్రాలకు వ్యయభారమైనా.. ఆ పథకంలో సిబ్బందికి కొంత ఊరట కలిగించే అంశాలు ఉన్నాయా అంటే అవుననే అంటున్నారు అధికారులు!. ఇటీవల కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌ను గ్రామ ఉపాధి అసిస్టెంట్లు కలిసిన నేపథ్యంలో ఉపాధి పథకం నిర్వహణకు ఇప్పటి వరకు ఇస్తున్న నిర్వహణ వ్యయం 6 శాతం నుంచి 9 శాతానికి పెంచుతున్నట్లు ప్రకటించమే ఇందుకు పెద్ద నిదర్శనం. దీంతో జీతాలు మరింత మెరుగుపడుతాయని, ఉద్యోగుల మోముల్లో సంతోషం నింపగలమని అధికారులు కూడా అంచనా వేస్తున్నారు. మిగతా రాష్ట్రాల్లో ఈ పథకం కేవలం ప్రభుత్వ ఉద్యోగులే చేపడుతుండగా, ఏపీ, తెలంగాణ ల్లో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది చేతుల మీదుగా నడుస్తోంది. దీంతో ఉపాధి పథకం స్థానంలో జీ రామ్ జీ వస్తుందని పార్లమెంట్‌లో చట్టం చేసినప్పుడు మన రాష్ట్రంలో పనిచేసే సిబ్బంది ఎక్కువగా ఆదుర్దా పడ్డారు. కొత్త పథకంలో తమ ఉద్యోగతకు భద్రత ఉంటుందా? లేదా? అనే ఉత్కంఠకు గురయ్యారు. అయితే నిర్వహణ వ్యయంపై కేంద్ర మంత్రి ఇచ్చిన భరోసాతో ఊరట చెందుతున్నారు.

9 శాతానికి పెంచితే శుభపరిణామమే...

ఉపాధి హామీ పథకం ద్వారా రాష్ట్రాలు ఖర్చు చేసే వ్యయానికి 6 శాతం అదనంగా కేంద్ర ప్రభుత్వం నిర్వహణ వ్యయం చెల్లిస్తోంది. తాజాగా మరో 3 శాతం అదనంగా చెల్లించాలని నిర్ణయించడం శుభపరిణామమే. గతంలో టీసీఎస్ ద్వారా సాఫ్ట్‌వేర్ అభివృద్ధి చేసేందుకూ ఈ నిధులు ఖర్చు చేసేవారు. అయితే వైసీపీ హయాంలో అధికారుల నిర్లక్ష్యం కారణంగా నిర్వహణ వ్యయం పూర్తి స్థాయిలో అందుకోలేని పరిస్థితి ఏర్పడింది. దీంతో గత ప్రభుత్వం ఉపాధి సిబ్బందికి జీతాలు పెంచలేదు. పైగా వారి సంక్షేమాన్ని పట్టించుకున్న దాఖలాల్లేవు. కూటమి సర్కార్ వచ్చిన తర్వాత ఆ పరిస్థితి మారింది. జీతాల పెంపుదలతో పాటు ఉపాధి సిబ్బంది కేడర్‌లో వ్యత్యాసాలు సవరించి, ఆ ఉద్యోగులకు గౌరవప్రదమైన పేర్లు పెట్టాలని నిర్ణయించారు. ఆ మేరకు కమిషనరేట్ అధికారులు ఆర్నెల్ల పాటు కసరత్తు చేసి ఉపాధి సిబ్బందికి కొత్త సంవత్సరంలో తీపి కబురు చెప్పాలని భావించారు. అయితే, ఇంతలో ఉపాధి పథకం స్థానంలో జీ రామ్ జీ కొత్త పథకం ప్రకటన వారి ఆశలపై కొంత నీళ్లు చల్లింది. కొత్త చట్టం విధి విధానాలు, కార్యాచరణ మార్గదర్శకాలు వచ్చేదాకా గ్రామీణాభివృద్ధిశాఖ అడుగు ముందుకేయలేని పరిస్థితి ఏర్పడింది.

జీతాల పెంపుదల కోసం ఏళ్ల తరబడి నిరీక్షణ

గత టీడీపీ హయాంలో అప్పటి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి నారా లోకేశ్ .. అప్పట్లో అమలైన పీఆర్సీకి అనుగుణంగా ఉపాధి సిబ్బందికి భారీగా వేతనాలు పెంచారు. ఆ తర్వాత ఏడేళ్లుగా వేతనాలు పెరగలేదు. సెర్ప్ ఉద్యోగులకు సైతం వారి వేతనాలను రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో పాటు పెరిగాయి. అయితే ఉపాధి సిబ్బంది తమకు కూడా వేతనాలు పెంచాలన్న డిమాండ్ అలాగే మిగిలిపోయింది. ఉపాధి సిబ్బంది స్కీం ఉద్యోగులైనందున వారికొచ్చిన నిర్వహణ వ్యయం నుంచే వ్యయం చేయాల్సి ఉంటుందని అధికారులు పేర్కొంటున్నారు. కేంద్రమిచ్చిన అరకొర నిర్వహణ వ్యయంతో ఏడేళ్లపాటు ఉపాధి సిబ్బంది ఈసురోమంటున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధి, వాటర్‌షెడ్ పథకంలో ఫిక్స్‌డ్ టెన్యూర్ ఎంప్లాయీస్‌గా(ఎఫ్‌టీఈ)గా ఉన్న వారు సుమారు 5054 మంది ఉన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లుగా మరో 12 వేలు.. వెరసి 20 వేల లోపు సిబ్బంది ఈ పథకంలో పనిచేస్తున్నారు. ఇందులో సుమారు 4670 మంది సిబ్బంది ఉపాధి పథకంలో కీలకంగా మండల స్థాయి, ఆ పై స్థాయిల్లో పనిచేస్తున్నారు. ఫీల్డ్ అసిస్టెంట్ల స్థానంలో ప్రభుత్వం మారినప్పుడల్లా కొత్త వాళ్లు వస్తున్నారు. సుమారు 3500 మంది సిబ్బంది ఎప్పటి నుంచో పనిచేస్తున్నవారు ఉన్నారు. మొత్తంగా 20 వేల మంది సిబ్బంది, వారిని నమ్ముకున్న కుటుంబాలు కలిపి సుమారు లక్ష మంది ఉపాధి పథకంలో నిర్వహణ వ్యయంపై ఆధారపడి జీవిస్తున్నారు.

జీ రామ్ జీపై 5న ప్రత్యేక గ్రామ సభలు

- కొత్త పథకంపై ప్రజల్లో అవగాహనకు కేంద్రం ఆదేశాలు
- అదే రోజున పారిశుధ్యంపై ప్రత్యేక డ్రైవ్ కూడా..

అమరావతి, డిసెంబరు 30(ఆంధ్రజ్యోతి): మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీ నరేగా) స్థానంలో కొత్త పథకం జీ రామ్ జీని తీసుకొచ్చిన నేపథ్యంలో దానిపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు కేంద్రంచర్యలు తీసుకుంటోంది. దేశవ్యాప్తంగా పంచాయతీల్లో ప్రత్యేకంగా గ్రామ సభలు ఏర్పాటు చేయాలని కేంద్ర గ్రామీణాభివృద్ధిశాఖ అన్ని రాష్ట్రాల సీఎస్‌లకు లేఖలు రాసింది. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీల్లో ఆ రోజు గ్రామ సభలు నిర్వహించాలని పంచాయతీరాజ్ కమిషనరేట్ ఆదేశాలిచ్చింది. కొత్త పథకం వికసిత్ భారత్- గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవిక మిషన్ (గ్రామీణ్)పై గ్రామ సభల్లో ప్రజలకు సంపూర్ణ అవగాహన కల్పించాలని ఆ ఆదేశాల్లో కోరారు. కాగా, 5వ తేదీన గ్రామ సభల్లో పారిశుధ్యంపై ప్రత్యేక డ్రైవ్ కూడా నిర్వహించాలని, చెత్త రహిత గ్రామ పంచాయతీలుగా తీర్మానాలు చేయాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ఆదేశించింది.

జలవనరుల శాఖ ఖాళీ!

- కొత్త ఏడాదిలో 77 మంది ఇంజనీర్లకు వీడ్కోలు!
- ఉద్యోగ నియామకాలు జరగక విలవిల

అమరావతి, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): కొత్త సంవత్సరంలో జల వనరుల శాఖ ఖాళీ అవుతోంది. ఈ ఏడాది ప్రారంభం జనవరి నుంచి డిసెంబరు దాకా 77 మంది ఇంజనీరింగ్ అధికారులు పదవీ విరమణ చేయనున్నట్లు ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ మంగళవారం ఉత్తర్వు జారీచేశారు. గడచిన కొన్నేళ్లుగా ఈ శాఖలో లస్కర్ మొదలుకొని డిప్యూటీ ఇంజనీర్, జూనియర్ ఇంజనీర్‌ల నియామకాలూ చేపట్టలేదు. దీంతో ప్రాజెక్టుల యాజమాన్య నిర్వహణకు ఇంజనీర్ల కొరత తీవ్ర స్థాయిలో ఉంది. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఈఈ) నుంచి ఇంజనీర్-ఇన్-చీఫ్ (ఈఎన్‌సీ) వరకు అదనపు బాధ్యతలతో అధికారులు 2-3 బాధ్యతలను ఏకకాలంలో ఏళ్లతరబడి నిర్వహిస్తున్నారు. ఇరిగేషన్ శాఖలో పూర్తి అదనపు బాధ్యతలు పేరిట అడ్‌హాక్ ప్రమోషన్లే తప్ప రెగ్యులర్ ప్రమోషన్లు లేకుండా పోయాయి. అత్యంత కీలకమైన శ్రీశైలం, నాగార్జునసాగర్, నిర్మాణంలో ఉన్న పోలవరం ప్రాజెక్టు, ఎత్తిపోతల పథకాల నిర్మాణ పర్యవేక్షణంతా పూర్తి అదనపు బాధ్యతలు చూస్తున్న ఇంజనీర్లే చేయాల్సి వస్తోంది. విజయవాడ ఇరిగేషన్ కార్యాలయంలో ఈఎన్‌సీగా ఉన్న అధికారి పోలవరం పాజెక్టు ఈఎన్‌సీగా నిర్మాణ పనులు చూడాల్సి వస్తోంది.

గిరిజన శాఖలో టీచర్ పోస్టుల అప్‌గ్రేడేషన్

అమరావతి, డిసెంబరు 30(ఆంధ్రజ్యోతి): గిరిజన సంక్షేమశాఖ ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న భాషాపండితులు, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లను పాఠశాల విద్యాశాఖలో మాదిరిగానే స్కూల్ అసిస్టెంట్లుగా అప్‌గ్రేడ్ చేస్తూ గిరిజన సంక్షేమశాఖ ఉత్తర్వులు జారీచేసింది. తెలుగు భాషా పండితులు 227, హిందీ భాషా పండితులు 91, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ 99 మందితో కలిపి మొత్తం 417 పోస్టులను స్కూల్ అసిస్టెంట్లుగా అప్‌గ్రేడ్ చేసింది.

ప్రైవేటు స్కూళ్లలో వ్యాయామ విద్య

ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులకు వ్యాయమ విద్య తప్పనిసరిగా అమలుచేయాలని స్పష్టంచేస్తూ పాఠశాల విద్యాశాఖ ఉత్తర్వులు జారీచేసింది. ఒకటి నుంచి పదో తరగతి వరకు ప్రతిరోజూ గంట సమయాన్ని వ్యాయామ విద్య, సంబంధిత కార్యక్రమాలకు కేటాయించాలని ఆదేశించింది. దీనిని రెగ్యులర్ టైమ్‌టేబుల్‌లో చేర్చాలని పేర్కొంది. రోజుకు పది నిమిషాలు ధ్యానానికి, వారంలో ఒక పీరియడ్‌ను హెల్త్ ఎడ్యుకేషన్‌కు కేటాయించాలని స్పష్టం చేసింది. పదో తరగతి విద్యార్థులకు ఎలాంటి మినహాయింపు లేదని, 1-10 తరగతులకు తరగతి గదుల్లోనే యోగా, ధ్యానం నిర్వహించాలని సూచించింది.

నవ్యాంధ్రలో

నవోదయం

(మొదటి పేజీ తరువాయి)

సాధించింది. ఎన్నో ఆశలతో 2026లోకి అడుగు పెడుతోంది. రాష్ట్ర విభజన వల్ల జరిగిన నష్టం కన్నా గత వైసీపీ ఐదేళ్ల విధ్వంస పాలన వల్ల జరిగిన నష్టం ఎన్నో రెట్లు అధికమని సీఎం చంద్రబాబు అధికారంలోకి వచ్చిన నాటి నుంచి చెబుతున్నారు. దాదాపు ఏడాదిన్నర క్రితం ఏర్పడిన కూటమి ప్రభుత్వం గత వైసీపీ విధ్వంస పాలన నుంచి తేరుకోవడానికి, నాటి కష్టనష్టాలను అధిగమించేందుకు ఎక్కువ సమయమే పట్టింది. నాడు అడ్డగోలుగా చేసిన అప్పులు రాష్ట్రానికి భారంగా మారాయి. ఆర్థిక కష్టాలు ఉన్నా ఎన్నికల హామీల్లో భాగంగా సంక్షేమం, అభివృద్ధి అమలు చేయాల్సిన పరిస్థితి. 2025లో కష్టాల నుంచి కాస్త తేరుకుని ఈ ఏడాదిని దిగ్విజయంగా పూర్తి చేసింది. 2025లో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలు, కీలక ఘట్టాలపై 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనం...

ఐదుసార్లు ప్రధాని రాక

ప్రధాని మోదీ 2025 జనవరిలో విశాఖ సందర్శించారు. రూ.2 లక్షల కోట్లకుపైగా మౌలిక వసతుల ప్రాజెక్టులను ప్రారంభించారు. సౌత్ కోస్ట్ రైల్వే ప్రధాన కార్యాలయానికి శంకుస్థాపన చేశారు. కృష్ణపట్నం ఇండస్ట్రియల్ హబ్, చెన్నై-బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్ కింద ఈ గ్రీన్‌ఫీల్డ్ స్మార్ట్ సిటీకి పునాది వేశారు. ఎన్టీపీసీ నేతృత్వంలో పూడిమడక గ్రీన్ హైడ్రోజన్ హబ్‌కు శంకుస్థాపన చేశారు. నక్కపల్లి బల్క్ డ్రగ్ పార్కుకు శంకుస్థాప చేశారు. మేలో అమరావతి వచ్చి రూ.58 వేల కోట్లతో రాజధాని నిర్మాణ పనులను పునఃప్రారంభించారు. జూన్‌లో విశాఖలో జరిగిన అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొన్నారు. అక్టోబరులో కర్నూలులో జీఎస్టీ సదస్సుకు హాజరై పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. నవంబరులో పుట్టపర్తి సందర్శించి సత్యసాయి శతజయంతి ఉత్సవాల్లో పాల్గొన్నారు.



పెట్టుబడుల వెల్లువ

వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, అమర్‌రాజా, లులూ వంటి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులను రాష్ట్రం నుంచి వెళ్లగొట్టింది. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరించేందుకూ సమాయత్తమైంది. కూటమి అధికారంలోకి వచ్చాక స్టీల్ ప్లాంట్ పునరుద్ధరణకు రూ.12 వేల కోట్ల నిధులను సాధించింది. వైసీపీ హయాంలో కోల్పోయిన రాష్ట్రం బ్రాండ్ ఇమేజ్‌ను పునరుద్ధరించే దిశగా ముమ్మర ప్రయత్నాలు జరుగుతున్నాయి. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ 2025 తొలినాళ్లలో దావోస్ వరల్డ్ ఎకనామిక్ ఫోరం వార్షిక సదస్సుకు హాజరయ్యారు. పెట్టుబడిదారులతో వరుస సమావేశాలు నిర్వహించి రాష్ట్రంలోకి ఆహ్వానించారు. 2025 నవంబరులో విశాఖలో సీఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్ నిర్వహించడం ద్వారా పెట్టుబడిదారుల్లో రాష్ట్రంపై నమ్మకాన్ని పెంచారు. ఈ సదస్సులో రూ.13 లక్షల కోట్ల పెట్టుబడులకు సంబంధించిన ఎంవోయూలు కుదుర్చుకున్నారు. వీటి ద్వారా 7.5 లక్షల ఉద్యోగాల కల్పనకు అవకాశం ఉంది. ఈ సదస్సులోనే ప్రభుత్వం వినూత్న పారిశ్రామిక ప్రోత్సాహక విధానాన్ని ప్రకటించింది. దేశంలో ఎక్కడా లేని విధంగా పారిశ్రామిక ప్రోత్సాహకాలను అందించేందుకు ఎస్క్రో ఖాతాలను ఏర్పాటు చేస్తామని ప్రకటించింది. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు అనుకూలమంటూ ప్రాజెక్టుల ఏర్పాటుకు శరవేగంగా అనుమతులు ఇవ్వడమే ప్రత్యేకత అని ప్రకటించింది.





రాజధాని, పోలవరం రైట్ రైట్

కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత రాజధాని అమరావతి పనులను గాడిలో పెట్టడంపైనే ప్రధానంగా దృష్టి కేంద్రీకరించింది. గత వైసీపీ ప్రభుత్వం వేసిన చిక్కుముడులను విప్పేందుకు 2024 అర్ధభాగం గడిచిపోగా, 2025లో మరికొంత సమయం పట్టింది. వీటన్నింటినీ అధిగమించి మళ్లీ పట్టాలెక్కించింది. ప్రస్తుతం రాజధాని పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ప్రధాని మోదీ చేతుల మీదుగా 2025 మేలో సుమారు రూ.58 వేల కోట్లతో అమరావతి పనులను ప్రభుత్వం పునఃప్రారంభింప చేసింది. ప్రభుత్వ రంగ బ్యాంకులు, బీమా కంపెనీలను అమరావతికి తీసుకురావడంలో భాగంగా కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ చేతుల మీదుగా నవంబరులో బ్యాంకుల సముదాయానికి శంకుస్థాపన చేయించింది. మరోవైపు రాజధానికి భూములు ఇచ్చిన రైతులకు సంబంధించిన దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రి నారాయణ, స్థానిక ఎమ్మెల్యే తెనాలి శ్రవణ్ కుమార్ నేతృత్వంలో ముగ్గురు సభ్యుల కమిటీని నియమించింది. అమరావతి తొలి దశను మూడేళ్లలో పూర్తి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. మరోవైపు పోలవరం ప్రాజెక్టు పనులు కూడా అవాంతరాలు లేకుండా సాగిపోతున్నాయి. తొలి దశను 2027 మార్చి నాటికి పూర్తి చేయాలన్నది లక్ష్యం. పోలవరం పరిసర ప్రాంతాల్లో 9,900 ఎకరాల్లో లైడార్ సర్వే చేసి పర్యాటక హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు.



విశాఖకు ఐటీ..
సీమకు గ్రీన్ ఎనర్జీ

రాష్ట్ర ఆర్థిక రాజధాని విశాఖకు ఐటీ పరిశ్రమలు వెల్లువెత్తుతున్నాయి. టీసీఎస్ ఇప్పటికే ప్రారంభం కాగా, కాగ్నిజెంట్ నిర్మాణ పనులు ప్రారంభించింది. 2025లో విశాఖకు అతిపెద్ద ప్రాజెక్టు గూగుల్ డేటా సెంటర్ వచ్చింది. సుమారు 15 బిలియన్ డాలర్లు (రూ.1,34,707 కోట్లు) పెట్టుబడితో ఈ డేటా సెంటర్‌ను ఏర్పాటు చేస్తోంది. అన్ని అనుమతులను పూర్తి చేసుకుని 2026లో నిర్మాణ పనులు ప్రారంభించేందుకు మరో మెగా ప్రాజెక్టు సిద్ధంగా ఉంది. అదే.. 1.41 లక్షల కోట్లతో ఏర్పాటు చేయనున్న ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్. రాష్ట్రంలో అభివృద్ధి వికేంద్రీకరణపై ప్రభుత్వం దృష్టి సారించింది. రాయలసీమను గ్రీన్ ఎనర్జీ హబ్‌గా, డ్రోన్ క్యాపిటల్‌గా రూపొందించేందుకు సిద్ధమవుతోంది. రెన్యువబుల్ ఎనర్జీ రంగంలో టాటా పవర్ రెన్యువబుల్ ఎనర్జీ లిమిటెడ్ 7 వేల మెగావాట్ల సోలార్, విండ్, హైబ్రిడ్ రెన్యువబుల్ ఎనర్జీ ప్రాజెక్టులకు ఒప్పందం చేసుకుంది. రూ.49 వేల కోట్లతో ఈ ప్రాజెక్టు ఏర్పాటు కానుంది. కోస్తా ప్రాంతాన్ని ఆక్వా హబ్‌గా, క్వాంటం కంప్యూటింగ్ హబ్‌గా తీర్చిదిద్దనున్నారు.

అభివృద్ధి, సంక్షేమంలోనూ సై..

అభివృద్ధి, సంక్షేమంలోనూ ప్రభుత్వం వెనుకడుగు వేయలేదు. సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేసింది. తల్లికి వందనం, మెగా డీఎస్సీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అన్నదాత సుఖీభవ, మెగా డీఎస్సీతో 15,941 టీచర్ పోస్టుల భర్తీ, 6,200 కానిస్టేబుల్ పోస్టుల నియామక ప్రక్రియను పూర్తి చేయడం వంటి ఎన్నో కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేసింది.

- రూ.1,000 కోట్లతో రోడ్ల మరమ్మతులు, మరో రూ.3,000 కోట్లతో రహదారుల నిర్మాణం
- 175 నియోజకవర్గాల్లో ఎంఎస్‌ఎంఈ పార్కులకు శ్రీకారం-సన్నాహాలు
- పల్లెపండుగ ద్వారా గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు
- రాష్ట్రమంతటా ఒకే రోజు 13,326 గ్రామ సభల నిర్వహణ. దాదాపు 3 వేల పనులకు శ్రీకారం.
- అడవితల్లి బాటతో గిరిజన తండాలకు రోడ్ల నిర్మాణం, శివారు గ్రామాలకు 4జీ నెట్‌వర్క్
- పంచాయతీ రాజ్ వ్యవస్థలో పదోన్నతులు, 15వ ఆర్థిక సంఘం నిధుల విడుదల
- హంద్రీనీవా కాలువల వెడల్పు, రాయలసీమకు సాగునీరు
- గేట్స్ ఫౌండేషన్, టాటా సంజీవనితో డిజి హెల్త్ కేర్, యూనివర్సల్ హెల్త్ పాలసీకి శ్రీకారం
- డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం, సర్వేపల్లి రాధాకృష్ణ కిట్స్, పారదర్శకంగా టీచర్ల బదిలీలు
- విశాఖపట్నం, అమరావతి, తిరుపతి కేంద్రంగా 3 రీజియన్ల అభివృద్ధికి శ్రీకారం
- పూర్వోదయ పథకంలో రాష్ట్రానికి చోటు, విశాఖ రైల్వేజోన్ ప్రధాన కార్యాలయం పనులు ప్రారంభం
- లక్ష కోట్ల నేషనల్ హైవే, రైల్వే ప్రాజెక్టులకు శ్రీకారం
- తల్లికి వందనం కింద 67.27 లక్షల మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.10090 కోట్లు జమ
- స్త్రీశక్తి పేరుతో మహిళలకు 3.25 కోట్ల ఉచిత ప్రయాణాలు.
- అన్నదాత సుఖీభవ పథకం ద్వారా 46 లక్షల మంది రైతులకు వారి ఖాతాల్లో రూ.6310 కోట్లు జమ.
- దీపం-2 పథకం కింద ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లు. ఇప్పటి వరకు 2 కోట్ల సిలిండర్లకు రూ.2648 కోట్లు ఖర్చు.
- సామాజిక భద్రత పెన్షన్లకు రికార్డు స్థాయిలో ఇప్పటి వరకు రూ.50 వేల కోట్లు పంపిణీ.
- మత్స్యకార భరోసా కింద ఏడాదికి రూ.20 వేల చొప్పున 1.25 లక్షల మందికి రూ.250 కోట్లు పంపిణీ.
- ఆటో డ్రైవర్ల సేవలో పథకం ద్వారా రూ.15 వేల చొప్పున 2.90 లక్షల మందికి రూ.436 కోట్లు జమ.
- 8427 మంది పాస్టర్లకు నెలకు రూ.5 వేల చొప్పున గౌరవవేతనం రూ.51 కోట్లు,
- ఇమామ్‌లకు నెలకు రూ.10 వేలు, మౌజన్‌లకు రూ.5 వేల చొప్పున ఏడాదికి రూ.90 కోట్లు అందజేత
- పురోహితులకు నెలకు రూ.15 వేలు, నాయీ బ్రాహ్మణులకు రూ.25 వేలకు వేతనాలు పెంపు.
- జూనియర్ లాయర్లకు రూ.10 వేల గౌరవవేతనం. మహిళలకు కుట్టుమిషన్లు.
- నేతన్నలకు ఉచిత విద్యుత్ కింద మరమగ్గాలకు నెలకు 500 యూనిట్లు, చేనేత మగ్గాలకు 200 యూనిట్లు.
- శిక్షణ పొందే కానిస్టేబుల్స్‌కు స్టయిఫండ్ రూ.4500 నుంచి రూ.12500కు పెంపు.
- అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశాలకు ఈ ఏడాది నుంచే గ్రాట్యుటీ
- పారిశ్రామిక రంగం అభివృద్ధికి 23 కొత్త పాలసీలు.
- 100 రోజుల్లోనే హంద్రీనీవా కాలువ విస్తరణ పనులతో రికార్డు.
- ఈ ఖరీఫ్ సీజన్‌లో రికార్డు స్థాయిలో 34.23 లక్షల టన్నుల ధాన్యం సేకరణ
- కేంద్రంతో సమన్వయం.. 90 కేంద్ర పథకాల పునరుద్ధరణ

Printed and Published by Koganti Venkata Seshagiri Rao,on behalf of Aamoda Publications Pvt.Ltd., Aamoda Press, Door no.1078, Vengalayapalem village, Guntur Rural Mandal,Guntur, Editor: N.Rahul Kumar Phone No: (0863)2512379,2512376 , RNI no.APTEL/2003/9781. Managing Director : Vemuri Radha Krishna. Founder: K.L.N.Prasad.